
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

21-11-80
ఒక రూపాయి



గోద్రెజ్® స్టోర్‌వెల్®

కొద్దిగా ఎక్కువ ధర అంతే, మరి దానికి బదులుగా ఎన్నెన్నో లాభాలు



ఎక్కువ దృఢమైనది. ఎక్కువ భద్రమైనది.
ఎంచుకునేందుకు ఎక్కువ రకాల్లో. ఎక్కువగా మన్నేది.

ఎక్కువ దృఢమైనది:
విశిష్టమైన స్టీలుతో చేయబడినది. తుప్పును నిరోధించేది.
స్టీలు అల్మారాలన్నిట్లోకీ సర్వోత్తమమైన ఫినిష్.

ఎక్కువ భద్రమైనది:
లాకర్ మరియు దర్వాజాలకి విరగని గోద్రెజ్ తాళం.
పైకి కనిపించని బందులు, దర్వాజాని పైనుంచీ కిందనుంచీ మూసివేయడానికి త్రీ-వే ఇంటర్ లాకింగ్ సాధనం.

ఎంచుకునేందుకు ఎక్కువ రకాల్లో:
పైకి క్రిందికీ వీలుగా చేసుకోగలిగే షెల్ఫులు. టయ్-బార్. హేంగర్-రాడ్, లాకర్. నిలువుటద్దం. మీ అవసరాలకి అనుగుణమైన తీరులో, కలయికలో.


ఎక్కువగా మన్నేది:
మూడు తరాలదాకా నిలుస్తుంది; బాగా నిలిచి పనిచేసేందుకోసమే తయారు చేయబడినది.

మోడల్స్: స్టోర్‌వెల్ వార్డ్‌రోబ్ (చిత్రించబడినది), కాంపాక్ట్, మైనర్.
ఇప్పుడు గోద్రెజ్ సేఫ్‌మైరా కూడా దొరుకుతోంది.


సచిత్ర కరపత్రం కోసం రాయండి:
గోద్రెజ్ & బాయిస్ మాన్యు. కం. ప్ర. లి.
మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్, పిరోజ్‌షా నగర్, బొంబాయి 400 079.

ప్రఖ్యాతి చెందిన వస్తువులు నిర్మించేవారు గోద్రెజ్® Godrej®

ULKA/GBS/1/80 TEL


నూతన ప్రపంచం
ఎవరికోసం?
ఏ పత్రిక అయినా
ఒక అద్భుతమైన అనుభూతిని,
అపూర్వమైన ఉత్తేజాన్ని కలిగించి తీరాలని
మీరు భావిస్తుంటే - కేవలం మీవంటి వారికోసమే నూతన
ప్రపంచం తీర్చి దిద్దబడుతోంది. ఒక అయిదు నిమిషాలపాటు ఈ పత్రికను
పరిశీలించితే చాలు, మీ కనుల ఎదుట మంత్రముగ్ధుల్ని చేసే నూతన ప్రపంచమే సాక్షాత్కరిస్తుంది!
పూర్తి ఆఫ్‌సెట్‌లో తొలిసంచిక జనవరి నుండి వెలువడుతుంది.
"నూతన ప్రపంచం" ఏలూరు రోడ్ విజయవాడ-520002

లోకంపోకడ * జోమెన



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938—1972]

శుక్రవారం : 21-11-'80

రవుద్రినామ సం. కార్తీక శు. చతుర్దశి

సంపుటము 74 : సంచిక 10

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 54-60

ఆరు మాసాల చందా రు. 27-30

విడి ప్రతి వెల ఒక రూపాయి

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :

ఫొటో : సుధాకర్

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :

మనలో మాట

ఈ వారం పడ్డ ○ మసిమరకలు ○ వరద బాధితులు కథలతో దీపావళి పోటీలో రూ. 600 లు బహుమతి పొందిన ఐదు కథల ప్రచురణ పూర్తి అయింది.

ఇప్పుడు ఎప్పటి మాదిరిగానే బ్యాలట్ పత్రంతోపాటు పోల్చేటందుకు పాఠకుల కోసం యీ కథలపై వ్యాస రచన పోటీ పెడుతున్నాము.

ఐదు కథలను చదివి క్లుప్తంగా వాటిపై సమీక్షా వ్యాసం ఒకటి ఎనిమిది వందల నుంచి వెయ్యి అక్షరాలు మించకుండా వ్రాసి, బ్యాలట్ పత్రంతో పాటుగా పంపండి. ఈ వ్యాసాలలో ఉత్తమమయిన మూడింటికి బహుమతులు యిస్తాము. ప్రథమ బహుమతి రు. 250 లు ద్వితీయ బహుమతి రు. 150 లు తృతీయ బహుమతి రు. 100 లు. మీ పేరు, పూర్తి చిరునామా బ్యాలట్ పత్రం పైనా, వ్యాసం పైనా స్పష్టంగా వ్రాయాలి. వ్యాసం పంపకపోయినా బ్యాలట్ పత్రం నింపి పంపవచ్చును గాని, వ్యాసం పంపేవారు విధిగా బ్యాలట్ పత్రం నింపి పంపాలి.

బ్యాలట్ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన కథలకి రు.600లు, రు.500లు, రు.400లు చొప్పున ఆ వరుసలో అదనపు బహుమతులను పంపుతాము. తతిమ్మా రెండు కథలకి రు. 250లు చొప్పున కన్సొలేషన్ బహుమతులు యిస్తాము.

పాఠకులు యీ పోటీలోను, బ్యాలట్ లోను విరివిగా పాల్గొనగలరని ఆశిస్తున్నాము.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

బ్యాలట్ పత్రం : ముగింపు తేదీ 6-12-'80

నాకు నచ్చిన దీపావళి కథ

".."

పంపినవారి పూర్తి పేరు : ....

చిరునామా : ....

....

....

వ్యాసం ఉంది / లేదు

ఉత్తరాలు

వెరైటీ !

31.10.80 నాటి సంచిక శ్రీదేవి ముఖ చిత్రంతో చాలా ఆకర్షణీయంగా ఉంది. మీ [మా] పత్రిక ఎప్పుడు వస్తుందా అని ప్రతివారం ఎదురు చూస్తూ ఉంటాము. నూపు పోరు కథ మాకు చాలా బాగా నచ్చింది. ముత్యాల మురళి లో రోజాపాత్రను రచయిత్రిగారు కృష్ణసుమంత్ చెల్లెలుగా మారుస్తుందని మేము వూహించని విషయము. కృష్ణసుమంత్ రోజాతో అర్ధరాత్రులు వచ్చి మాట్లాడవలసిన అవసరం ఏమొచ్చింది! హరితకు అనుమానం వచ్చేలా ప్రయత్నించవలసిన అవసరం లేదు రోజా, కృష్ణసుమంత్ చెల్లెలు అని హరితకు ముందుగానే తెలియజేయవచ్చును కదా. రచయిత్రి కథను కొత్త వెరైటీలో చూపించాలని అట్లా చేసినారనుకుంటున్నాము. రోజాను, కృష్ణసుమంత్ చెల్లెలుగా చేయుడం కథకు బాగుండలేదు.

సత్తి చందూ, రమణ [ఝాన్సీ]

రహస్యమా ?

31 10—80 శ్రీదేవి ముఖ చిత్రంతో ముత్యాల మురళి సీరియల్ మలుపు ఏమీ బాగా ఉండలేదు. రసవత్తరంగా తీసుకు వచ్చిన కథను చివరికి తేల్చిపారేశారు. మొదటి నుండి ప్రేయసీ ప్రియులుగా వారిద్దరిని వర్ణించి, ఎలాగో కొన్ని చోట్ల సమర్థించి అన్నాచెల్లెళ్ల బంధంగా వారిద్దరిని చూపడం ఏమీ బాగుండలేదు. మాకు చాలా నిరుత్సాహం, కోపము కలిగాయి. అన్నాచెల్లెళ్లయితే అంత రహస్యంగా దాచే అవసరం ఏమిటి? భార్యకు కూడా చెప్పలేని రహస్యమా అది?

కందికొండ పుష్పావతి [నూజివీడు]

అసలు సీరియల్ కి ముత్యాలమురళి అని పేరు ఎందుకు పెట్టారో అర్థం కాలేదు.

అడివి నాగలక్ష్మి [అయోధ్యానగరం]

లోకం పోకడ

ఈవారం లోకం పోకడ శీర్షికలోని కార్టూన్స్ చాలా బాగున్నాయి. శాంసన్— డిలైలా కథ రియల్లీ థాట్ ప్రొవోకింగ్.

బి. కృష్ణ [నరసరావుపేట]

సీరియల్స్

కృష్ణసుమంత్ కు రోజా ప్రేయసిగానే చాలా మంది వూహించుకొని ఉంటారని నాఅభిప్రాయం.


ఎంత చెల్లెలయితే మాత్రం అదీగాక హరితకు భయపడి అర్ధరాత్రి పూట చర్చించుకోవాలా? ఇది మాత్రం చాలా ఎబ్బెట్టుగా ఉంది. రోజా వైపు ఆరాధనగా చూడడం, చిలిపిగామాట్లాడడం, రోజాను వదులుకోలేను, హరితనూవదులుకోలేక పోతున్నాను అనుకోవడం అయినా, అంత కథలో కూడా అమ్మా రోజా! అని పిలవలేకపోవటం ఏమిటి దీనికి అర్థం.

కృష్ణసుమంత్ రోజాను హోటల్ కుతీసుకెళ్లి వచ్చేటప్పుడు కారులో, ఇప్పుడు తెలిసిందా, ఎక్కడికి తీసుకెళ్లానో? అని చిలిపిగా అనగా రోజా సిగ్గుగా తల వాల్చుకోవడం, రాత్రికి వద్దాం నీ పని అని అనటం ఎంత చెల్లెలయినా, ఎంత రక్త సంబంధమైనా ఇటువంటి సంభాషణ లొస్తాయా!

కనీసం రోజా తన చెల్లెలని హరితకు చెప్పొచ్చుగా అవిడ మనసు చల్లబడుతుందిగా? ఇంతకూ రచయిత్రి అన్నాచెల్లెళ్ల ప్రేమ మరీ టూ మచ్ గా రాశారు. ఇది నాఅభిప్రాయం మాత్రమే.

డి. విద్యావతి [కర్నూల్ జిల్లా]

మసిమరకలు



'వీడే మా శంకరం. నీతో చెప్పాను కదా ?' అంటూ ఆ యువకుడ్ని పరిచయం చేసాడు అనంతరావు. ఆ అబ్బాయివేపు పరిశీలనగా చూసేను.

చాలా బిడియపడుతూ భయం భయంగా నిల్చుని నావేపు చూస్తున్నాడు. మనిషిలో నాజూకు తనం హెచ్చు. ఒకమోస్తరు బెల్ ఫాంటు, పాలిష్టరు చొక్కా వేసుకున్నాడు. చేతికి వాచీలేదు. ముఖంమీద చిరునవ్వులేదు. దిగులు దిగమింగిన వాడిలా వున్నాడే కానీ, యీ కాలపు కుర్రాళ్లలో వుండే చురుకుదనం మచ్చుకయినా లేదు.

'కూచోండి' అన్నాను. అనంతరావు ఓ కుర్చీలాక్కుని కూర్చుంటూ 'కూర్చోరా బడుద్ధాయ్' అన్నాడు ఆ అబ్బాయితో. ఆ మాటకి చప్పున ఓ కుర్చీలో చతికిలబడ్డాడు ఆ కుర్రాడు. నాకు నవ్వొచ్చింది. ఆ నమ్రతలో నటనలేదు. ఆ వినయంలో అసహజత్వం లేదు.

నేనింతకు ముందు శంకరాన్ని చూడక పోయినా అతని గురించి నాకు బాగానే తెలుసు. మా అనంతరావు వాని గురించి చాలచెప్పాడు. పాపం! అతని తల్లీతండ్రీ చిన్నప్పుడేపోయార్ట చాల బాధలు అనుభవించి ఇంటర్ వరకూ చదివేట్ట. టైపుపరీక్షలు కూడా పాసయేడు షార్టుహేండు ప్రాక్టీసు కూడా వుంది ప్రాథమికంగా శంకరం చదువు గురించీ జీవితంగురించీ అనంతరావు చెప్పి భోగట్టాలివి. అనంతరావు శంకరాన్ని గురిం యీ మాత్రమే చెప్పి, ఆ అబ్బాయికి మా కంపెనీలో ఏదైనా జాబ్ చూపించమ

మసి మరకలు

బ్రతిమలాడితే నేనంతగా పట్టించుకోకపోదు నేమో! కాని—శంకరం మనస్తత్వం గురించి అనంతం చెప్పిన విషయాలు విన్నాక నాకు శంకరం మీద జాలితో కూడిన అభిమానం ఏర్పడింది. అతని గురించి కుతూహలం హెచ్చింది.

ఎప్పుడూ, ఏదో ఆలోచిస్తున్నట్టుగావుండి —ఏదో పోగొట్టుకున్నట్టుగా వుంటాట్ట. ఎవరెంత హేళన చేసినా, అన్యాయం తల పెట్టినా పెదవి విప్పి వాళ్లని ఒక్కమాట కూడా అనడు. ప్రతి విషయానికీ కరిగిపోయి చిన్నపిల్లాడిలా వలవలా ఏడ్చేస్తాట్ట. ఈ వయసులో కూడ ఏ కష్టం కలిగించే చిన్న సన్నివేశం చూసినా విపరీతంగా చలించి పోతాట్ట.

"చలపతీ— నువ్వు వాణ్ని ఒక్కసారి చూస్తేచాలు, వాడెలాంటివాడో నువ్వే పోల్చు కోగలవు. వాడి మనసు వెన్నముద్ద అనుకో. దేవుడు వాడికి తీరని ద్రోహం చేసాడు. వాడి నెలాగయినా నువ్వే ఆదుకోవాలి. ఆ అమాయ కుడికి— కాస్త కఠినమయిన భాషలో చెప్పా లంటే— ఆ వాజమ్మకి ఈ జన్మలో ఉద్యోగం దొరకడం దుర్లభం. నువ్వు పుణ్యం కట్టు కుని వాణ్ని ఒడ్డున పడెయ్యాలి. లాభం లేదు—" అన్నాడు అనంతరావు.

'సరే పంపించు, చూస్తాను' అన్నాను. "పంపించడం కాదు. నేనే వెంటబెట్టు కొస్తాను. లేకపోతే ఆ లైట్లూ హడావిడీ చూసి హైద్రాబాద్ అనుకుని విజయవాడలో దిగేసేరకం" అని నవ్వేడు. ఆ మాటలు శంకరాన్ని చూడాలనే ఆసక్తిని రెచ్చగొట్టాయి.


ఇప్పుడు అనంతరావు స్వయంగా తనతో తీసుకొచ్చిన శంకరాన్ని చూస్తే అనంతరావు మాటల్లో అబద్ధం లేదనిపించింది.

బజర్ నొక్కి, అటెండరు వచ్చేక ముగ్గురికీ కాఫీలు తెమ్మన్నాను.

ఈ అబ్బాయికి ఉద్యోగం వేయించి ఓ ఉపాధి చూపించగలగడం నాకేమంత కష్టం కాదు. అది నా చేతిలోవున్న పనే. కాకపోతే ఓసారి రావూజీగార్కి ఫోను చేస్తే చాలు. అతను నా మాట ఎప్పుడు కాదనరు.

కానయితే ఈ అబ్బాయి— యీ నోట్లో నాలికలేని మనిషి— అనంతం మాటల్లో యీ 'వెర్రిబాగులవాడు' పనేం చెయ్యగలడనేదే నా సందేహం. మా ఆఫీస్‌లో ఉద్దండపిండులున్నా రాయె. సందు దొరికితే చాలు చెలరేగిపోయే రకం. వాళ్లమధ్య యీ అమాయకం పక్షి వేగడం కష్టం.

కాఫీలొచ్చాయి. అనంతం, నేనూ తీసు కున్నాం. "అలా మిడిగుడ్లు వేసుకు చూస్తావేం? కాఫీ తీసుకో" అని అనంతరావు గదిమితే కాని శంకరం కాఫీ అందుకోలేదు.



శంకరాన్నిచూస్తూవుంటే ఉద్యోగంతప్పని సరిగా దొరికి తీరాల్సిన స్థితిలో వున్నాడని అర్థ మైపోతూనే వుంది. అనంతరావు చెప్పినట్టు, చేస్తే యిలాంటి వాడికే ఉపకారంచెయ్యాలి.

"ఏం చదివేవు" అడిగేను శంకరాన్ని చూస్తూ. శంకరం తడబడ్డాడు. ఆ తొట్రు పాటులో కాఫీ కాస్త చొక్కామీద వంపు కున్నాడు. అనంతరావు అతన్ని పెడబివాట్లు పెట్టాడు. శంకరం ముఖం మాడ్చుకుని డీలాగా అయిపోయేడు.

"అలా నీళ్లు నవులుస్తూ కూచోకపోతే ఇంటర్ వెలగబెట్టానని చెప్పకూడదూ?" అనంతరావు విసుక్కున్నాడు. నా మనసు చివుక్కుమంది.

నేనింక మరి ప్రశ్నలువెయ్యలేదు శంకరాన్ని. అడగడానికేమిలేవు. ఊరికే శంకరాన్ని కన్ఫ్యూస్ చెయ్యడం తప్పిస్తే. అదీకాక అనంతరావు తిట్లతో సగం కుంగిపోయేడు. ఆ దీనవదనం చూస్తే నాకు జాలేస్తోంది. తొందరగా అపాయింటు చేసుకుని కొన్నాళ్లు చూద్దాం అనిపించింది.

రావూజీగారికి ఫోన్‌చేసి విషయం చెప్పాను. ఆ తరువాత శంకరంతో అతన్ని ఉద్యోగంలోకి తీసుకుంటున్నట్టుగా చెప్పాను.


నేను ఆశించినట్టుగా శంకరం ముఖం వెయ్యివోల్టుల బల్బులా వెలిగిపోలేదు. చాలా నిర్లిప్తంగా "థాంక్సండి" అన్నాడు.

అనంతరావు మాత్రం పొంగిపోయేడు. నేను చేసిన ఉపకారానికి పదే పదే కృతజ్ఞతలు చెప్పుకున్నాడు.

* * *

శంకరం మా ఆఫీసులో చేరి నెలరోజులు కావస్తోంది. ఈ నెలరోజుల్లోనూ అతని తత్వం ఏవిటో ఊహించలేక పోయేను. అతని అమాయకత్వానికి జాలి, సానుభూతి కలిగేవి. కానీ అప్పుడప్పుడు చెప్పలేని విసుగు, చిరాకు కలిగేవి. ఎవరితోనూ కలవడు. పిలిస్తే కానీ పలకడు. ఏదో ఆలోచిస్తూ వుండిపోతాడు.

పోనీ పని విషయం చూద్దామా అంటే— అదీ అంతంత మాత్రమే. చాల స్లో. ఏ పని చేసినా, ఎలా చేస్తే ఏం కొంపలంటుకు పోతాయో అన్నట్టు చేస్తాడు. అందువల్ల తొందరగా డిస్పేచి కావల్సిన కాగితాలు చాల ఆలస్యం అవుతున్నాయి. అర్జంటు కాగితాలు స్పైవు చెయ్యమంటే అనవసరంగా ఆందోళన



everest/80/SH/431-tl

పడిపోయి సవాలక్ష తప్పులతో తయారు చేస్తాడు.

కోపంతో ఓ మాట అనేస్తే కళతప్పిన ముఖంతో, తప్పు చేసినందుకు సిగ్గుతో భారంగా, డల్‌గా అయిపోతాడు. ఓ రకంగా చెప్పాలంటే శంకరం వ్యవహారం నాకు తల నొప్పిగా పరిణమించిందనే చెప్పాలి. దానికి తోడు ఆఫీసులో తోటివారి మధ్య శంకరం పరిస్థితి చాలా వేళాకోళంగా మారినట్టు నాకు తెలుస్తూనే వుంది.

ఇలాంటి స్థితిలో శంకరం పట్ల ఎంత జాలివున్నా అతన్ని ఉద్యోగంలో కొనసాగ నివ్వడం కష్టమే.

ఇలాగే సాగితే కథే లేదు—

ఈ కథ మా ఆవిడ శంకరాన్ని చూడ టంతో అనుకోని మరో మలుపు తిరిగింది.

ఓ ఆదివారం నాడు కొంచెం పనుండి శంకరాన్ని మా యింటికి రప్పించేను. మా యింట్లో నా స్వంతానికి ఓ రెమింగ్‌టన్ టైపు మిషనుంది. కొన్ని ముఖ్యమయిన కాగితాలు తయారుచేసి, టైపు చెయ్యమని శంకరాన్ని పురమాయించేను.

శంకరం పని పూర్తి చేసేసరికి ఒంటి గంట దాటింది. అనంతరావు శంకరాన్ని తీసు కొచ్చి అప్పగించడం గురించీ, అతని మన స్తత్వం గురించీ మా ఆవిడకు ముందే తెలుసు.

"ఆ అబ్బాయిని కూడా మీతో భోజనానికి వుండిపొమ్మనండి" అంది.

శంకరం సిగ్గుతో విపరీతంగా కుంచించుకు పోయాడు. "అబ్బె, ఎందుకండీ— హోటల్‌కి పోతా" అన్నాడు మొహమాట పడిపోతూ. ఒక పట్టాన అంగీకరించలేదు. చివరికి మా బలవంతంమీద భోజనానికి కూర్చుని, ఏదో తిన్నాననిపించి చెయ్యి కడిగేసు కున్నాడు.

అంతే!

మా ఆవిడ దృష్టిలో శంకరం లాంటి కుర్రాడు లేడని ఖరారయిపోయింది.

ఆ రాత్రి భోజనాలయేక వెన్నెట్లో వాలు కుర్చీలో కూర్చుని రిలాక్స్ అవుతూ వుంటే నా ప్రక్కకిచేరి—

"ఆ కుర్రవాడు మనవాళ్ళబ్బాయే కదూ" అనడిగింది. ఆవిడ అడిగేది ఎవరి గురించో తెలీక కొంచెం తికమక పడ్డాను. ఆ తరు వాత ఆవిడ మాట్లాడేది శంకరం గురించేనని అర్థం చేసుకున్నాక 'అవును' అని తలూపేను.

మసి మరకలు

'చాలా బుద్ధిమంతుడు. ఈ కాలంలో పుట్టవలసినవాడు కాడు. పొట్టి సత్యకాలం మనిషిలా వున్నాడు. మన వసంతకి మాట్లా డితే బాగుణ్ణు" అంది.

గతుక్కుమన్నాడు తను. ఆవిడ బుర్రలో యింత అద్భుతమైన ఆలోచన ఎప్పుడు ఉద్భ వించిందో తెలీక ఆశ్చర్యపోయేను.

"వసంతకా" అన్నాను.

"ఏం, మీ అమ్మాయికి తగడా ?"

"అది కాదే— అమ్మాయి యిష్ట పడొద్దూ ?" అన్నాను. ఇలా అనడంలో నాకు శంకరం గురించి అనంతరావుకున్న అభి ప్రాయంకన్నా ఉన్నతమయిన అభిప్రాయం ఏమీ లేదన్న విషయం నాకే స్ఫురించింది.

"నయం— ఆ అబ్బాయి అభిప్రాయం ముందే తెలిసినట్టు. ఇంక అమ్మాయి అభి ప్రాయమే మిగిలినట్టున్నా! ముందు అబ్బా యిని కదిపి చూడండి. అతను ఒప్పుకుంటే అమ్మాయిదేముంది? ఉద్యోగం యిచ్చేరు కదా! ఆపాటి మాట వినకపోదు."

మా ఆవిడ ప్రవేశపెట్టిన సరికొత్త ఆలో చనతో నా తల కొంచెం పదునెక్కింది. "సరే చూస్తాను" అన్నాను.

* * *

తరువాత శంకరంమీద నాకు ప్రత్యేకంగా శ్రద్ధ పెరిగిందనే చెప్పాలి. అతన్ని జాగ్ర త్తగా గమనించసాగేను. మా ఆవిడ చెప్పి నట్టు మా వసంతకి ఇంతకన్నా మంచి సంబంధం వెతకడం ఈ పరిస్థితులో సాధ్యం కాకపోవచ్చు.

శంకరానికేం తక్కువ? జీవితంలో అనేక మయిన ఆటుపోట్లకి గురవడం చేత కాస్త బెరుగ్గా, భయంగా ఉన్నట్టు కనిపిస్తాడు తప్ప? తనకంటూ ఓ సంసారం ఏర్పడితే అతనే మారుతాడు.

సంబంధం విషయం అనంతరావు ద్వారా మాట్లాడితే ఎలా వుంటుందో! శంకరానికి అతని మాటంటే గొప్ప గురిలా వుంది. కాని బావుండదేమో! ఈ విషయంలో ఏమైనా నేనే ప్రయత్నించాలి.

అనుకున్నదే తడవుగా నా ప్రయత్నాలు సాగించేను. శంకరాన్ని చాలాసార్లు భోజనానికి పిలిచి బలవంతంగా యింట్లో వుంచేసాను. మా ఆవిడేం తక్కువ చెయ్యలేదు. భోజనా



అప్పుడు ఏవో సాకులతో తను తప్పుకుని వసంతని వడ్డనకి పిలిచేది. వసంత వడ్డిస్తూ వుంటే శంకరానికి ఒక్క ముద్ద గొంతు దిగేది కాదు.

ఓ పర్యాయం వసంతతోపాటు శంకరాన్ని కూడా తోడ్చుకుని సినిమాకి వెళ్ళాను. ఇంటర్వెల్‌లో వాళ్ళకి కాస్త మాట్లాడుకునే అవకాశం యిద్దామని బయటకి వెళ్ళి కాస్సేపు జావ్యం చేస్తూ అటూ ఇటూ పచార్లు చేసాను. హాల్లోకి వచ్చేసరికి శంకరం ఎటో ముఖం తిప్పేసుకుని బుద్ధిమంతుడిలా చూస్తూ కనిపించేడు.

ఇంక యిలా కాదనిపించింది. నాలో పట్టుదల మరింత హెచ్చింది. శంకరాన్ని నా వేపు లాక్కోడానికి చివరి అస్త్రం కూడా ప్రయోగించ దలిచాను.

మర్నాడు ఆఫీసులో శంకరాన్ని నాగదిలోకి పిలిపించాను. శంకరం వినయంగా వచ్చి నిల్చున్నాడు.

''శంకరం— వెరీ సారీ— నీకో బాడ్ న్యూస్— రావూజీగారు ఫోనుచేసి చెప్పారు— నీ పోస్టులో మరో కాండిడేట్‌ని వెయ్యమని— నీపని సంతృప్తికరంగా లేదని అతని కెలాగో తెలిసిందిట. ఈ సమస్యని ఎలా ఎదుర్కోవాలా అని సతమత మవుతున్నాను'' అన్నాను.

నేను ఊహించినట్టుగానే శంకరం వజవజ లాడిపోయేడు. ఆకులా వణకి పోయేడు.

''సార్— ఈపాటి ఉపాధి లేకపోతే...'' దుఃఖంతో అతని గొంతు పూడ్చుకుపోయింది. మాట పెగల్లేదు.

''అవునవును—డోంట్ వర్రీ— నీ విషయంలో ఆయనతో గట్టిగా చెప్పదలిచాననుకో— ఇటీస్ పర్సనల్లీ మై కేస్— శంకరం మా కాబోయే అల్లుడని గట్టిగా చెప్తాను. నీ విషయంలో గట్టి పట్టుదలగా వ్యవహరించదల్చుకున్నాను. నువ్వు ధైర్యంగా వుండు— ఒ.కె?'' అన్నాను అతని ముఖంలో భావాల్ని చదవడానికి ప్రయత్నిస్తూ.

నాకు తెలుసు—ఇంత సూటిగా,ధైర్యంగా, నిర్లజ్జగా అనగలిగే శక్తి— నాకు నా కుర్చీ యిచ్చిందని.

ఒక మనిషిని— అందులోకీ నా సబార్డినేట్‌ని— పైపెచ్చు ఓ మెతక మనిషిని — ఎక్కడ దెబ్బతీస్తే లొంగుతాడో— నా దారికొస్తాడో నే నెరుగుదును. శంకరాన్ని అల్లుడుగా చేసుకోవాలనే మా ఆవిడ పట్టుదలా, వసంత భవిష్యత్తు గురించి తండ్రిగా నాకుండే ఆశలూ నాచేత యిలా ప్రవర్తింపచేసాయని నన్ను నేను సమర్థించుకున్నాను.

నా టానిక్ శంకరం మీద బాగా పనిచేసినట్టుంది. నోటమాట రాకుండా అవాక్కయి వుండిపోయేడు.

అప్పటికారంగం ముగించాలి అనిపించి, ''వెళ్ళి నీపని చూసుకో— సాయంత్రం ఓసారి యింటిదగ్గర కనిపించు'' అన్నాను.

*   *   *

ఆ సాయంత్రం శంకరం మా యింటికి రాలేదు. వచ్చితీరుతాడని నమ్మకంగా ఎదురు చూసిన మాకు నిరాశే మిగిలింది.

మర్నాడు ఆఫీసుకెళ్ళేసరికి టేబిలు మీద శంకరం రాజీనామా, ఓ ఉత్తరం నన్ను వెక్కిరిస్తూ కనిపించేయి. విప్పి చదివాను.

''సార్,


ఇలా మీకు పర్సనల్‌గా ఉత్తరం రాస్తున్నందుకు మన్నించండి. కాని మీరు కొన్ని

వింత ఆచారం!

ఇండోనేసియాలో వో వింత ఆచారం యీ నాటికీ ఉన్నదట. వధూ వరులకు యధాశాస్త్రంగా పెళ్లయ్యాక శోభనపుర్రాత్రిని వో గదిలోగాక వో పెద్దగదిలో మధ్య తెరలుకట్టి వో చిన్నగదిలా తయారుచేస్తారట. ఆలోపల వధూవరులు తమ మొదటిరాత్రి గడపాలట. ఆ తెరలగది బయట వధూవరులకు చెందినవారు పడుకుంటారట. తెరతో చేసినగదిలో వధూవరులతోపాటు వో ముసలామె కూడా ఉంటుందట. వరుడు వధువుతో ప్రేమగా సంచరిస్తున్నాడా?లేదా?అని ఆ ముసలామె వరుసగా మూడురాత్రులు చూసి, వో నిర్ణయానికి వచ్చి ఆ నిర్ణయాన్ని వధువుతల్లిదండ్రులకు చెప్తుందట. అప్పుడు వారు సంతృప్తి చెందుతారట.

కృత్రిమ గర్భధారణ!

టెస్ట్‌ట్యూబ్ బేబీ విషయంలో మానవుడు విజయుడయ్యాక అతని ఆశ అంతులేనిదయింది. వీర్యం కృత్రిమ వాతావరణంలోదాచి, ఆ వీర్యంతో సంతానం లేని స్త్రీలకు సంతానం కలుగజేయ వచ్చని కనుగొన్నాడు. అమెరికా వంటి దేశాలలో బ్లడ్ బ్యాంకులవలె స్పెరమ్ బ్యాంకులు పుట్టాయి. ఆరోగ్యమయిన మగవాడు అక్కడికి వెళ్లి తన వీర్యాన్ని అమ్ముకోవచ్చు. ఒకసారి వీర్యదానానికి సుమారు రెండువందల రూపాయలవరకు ఇస్తారట. అలా వచ్చిన వీర్యాన్ని ఆరు భాగాలు చేసి కృత్రిమ వాతావరణంలో భద్రపరచి, ఒక్కో భాగాన్ని 480 రూపాయలకు ఆ బ్యాంకు అమ్ముతుందట. కృత్రిమ పద్ధతిలో గర్భం ధరించాలనుకున్న స్త్రీకి యీ వీర్యాన్నినెలకు రెండుసార్లు చొప్పున ఆరునెలలు



ఆమె జననేంద్రియంలో ప్రవేశపెడ్తారట. అసలు యీ రకం గర్భధారణకు 5760 రూపాయలవు తుందన్నమాట. అమెరికాలో 1979సంవత్సరంలో 15వేల మంది గర్భం ధరించారట.

కుందేలు వెనుకచూపు!

ప్రాణికోటిలో ఒక్క కుందేలు మాత్రమే తల గానీ, శరీరంగాని తిప్పకుండా కేవలం కళ్లుతిప్పి తన వెనుక వస్తున్నవాటిని, వస్తువులను చూడగల దట.

ఉత్తరప్రదేశ్‌లో మెదడువాపు!

ఉత్తరప్రదేశ్‌కు చెందిన గోరక్ పూర్, బస్తి, థియోరియా జిల్లాలలో మెదడువాపు వ్యధివల్ల సుమారు 260మంది చనిపోయారట. గోరక్ పూరు ఆసుపత్రిలో 176మంది చనిపోయారట. ఈ వ్యాధి భయంకరంగా క్షణాలమీద వ్యాపించి ప్రాణాలను బలిదీసుకుంటుందట.

రాజు తలుచుకుంటే...!

అలనాడు జయపూరు మహారాజుగారు లండన్ వెళ్లినప్పుడు తనకూడా తానక్కడున్నాళ్లూ త్రాగడానికి గంగాజలం వో బిందెతో తీసుకు వెళ్లే వారట. ఆ బిందెలో 343 కిలోల నీరు పడు తుందట. ఆ గుండిగకన్నా పెద్ద సైజు బిందె వెండితో చేసినదట. ఇప్పుడుది జైపూరుమహలులో ఉన్నదట.

అమెరికాలో కుక్కల పందాలు!

కోడిపందాలు లాగా యిప్పుడు అమెరికాలో కుక్కపందాలు ఆరంభించారట. ఈ పందాల కోసం కుక్కలకు విడిగా ట్రయినింగ్ ఇస్తున్నారుట కూడా ఇది ఒక అసభ్యకరమైన, భయంకరమైన వినోద మని, జీవులకు సందేహపెట్టి, అని చెప్తూంటే వినోదించడం సబబు కాదని జీవ కారుణ్య సంఘం అంటున్నదట

కోటీశ్వరుల దేశం!

అమెరికాలోఆరులక్షలమంది కోటీశ్వరులున్నారట. మిగతావారిలో కొన్ని లక్షలమంది లక్షాధికారులుట. కొన్నిలక్షల కోట్లమంది బుల్లి లక్షాధికారులా యిహ! ఈ కోటీశ్వరుల సంఖ్య సంవత్సరానికి పది శాతం పెరుగుతోందట.

సూయజ్ ఆదాయం!

సూయజుకాలువ జగత్ ప్రఖ్యాతి చెందినది. ఈ "సూయజు కెనాల్"సంవత్సరాదాయం సుమారు 65 కోటి డాలర్లకు పైన ఉన్నదట. ప్రపంచంలో యింత ఆదాయం మరో ఏ కెనాలుకూ లేదట.

కీర్తిశేషుల దరఖాస్తులు!

కాన్పూరులో మధ్యంతరఎన్నికలసందర్భంలో పాట పాడడానికి, ఓటర్లు వేయడానికి తమకు అర్హత కోసం "సాక్షన్సీ" సర్టిఫికెట్లు కోసం దరఖాస్తు పెట్టుకున్న కొందరు మహనీయులలో కీర్తిశేషులు కూడా ఉన్నారట. ఇంటిపన్ను, నీటిపన్నూ కట్టు తున్నట్లు దాఖలాలతో ఉన్న యీ దరఖాస్తు సొంతదారులెవరో అని చేసిన విచారణలో ప్రస్తుతం ప్రాణాలతో లేని, ఆరేడేళ్ల క్రితమే చనిపోయినవారి పేరులతో కొన్ని వచ్చాయిట.

వ్యక్తిగతమయిన విషయాలు ప్రస్తావించేరు కనుక యిలా వ్రాయక తప్పడంలేదు—

రావుగారుగారు ఆజ్ఞాపించిన మేరకు నా ఉద్యోగం ఊడిపోక తప్పదన్న విషయం నేనర్థం చేసుకున్నాను. ఆ స్థానంలో నేనుండ డానికి పూర్తిగా అనర్హుడినని కూడా అర్థమయింది. నా ఉద్యోగం కాపాడడానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని చెప్పారు. కృతజ్ఞుడ్ని. కాని — దానికి మీరు కోరిన ప్రతిఫలం—ఆ మూల్యం నేనుచెల్లించుకోలేను. మీ అమ్మాయిగారికి నాకంటె స్వతంత్రుడూ, సమర్థుడూ అయిన యువకుడ్ని మరొకర్ని చూడండి—

నేను మొదటినుండీ కష్టాల్లోనే పెరిగాను. దిగుళ్ల కొండలనే మోసాను. వెతల సము ద్రంలోనే మునకలు వేస్తున్నాను. నాకు తెలుసు. నేను పట్టింది పనికిరాని మెతక మనిషిని.

మసి మరకలు

నేనెందుకిలా తయారయ్యానో బహుశ నాకే తెలీదు. తల్లీ, తండ్రీలేని నన్ను చేరదీసి స్వయంగా నామీద లేని అధికారాలు సంపా దించుకుని పెత్తనం సాగించేడు— ఒకాయన. తన క్రూరమైన ప్రవర్తనతో నామీద బల మైన ముద్ర వేసాడు. నేను లౌక్యం తెలీని మనిషిగా, గంగిగోవులా, తన మాటలకీ చేతలకీ తల వూపుతూ వుండే చవటగా తయారవడం అతనికిష్టం. అతను ఆడ పిల్లల తండ్రి. ఆస్తివరుడు. వాళ్ళ పెద్ద పిల్ల మూగతనంతో— అంద వికారంతో— అతనికొక సమస్యగా మిగిలిపోకుండా— ఆ పిల్లని, కాదు, ఆ గుదిబండని నామీద మోపి తను తేలికగా శ్వాసపీల్చుకోవాలని అతని ఆలోచన.

అందుకే అనాథుడినయిన నన్ను చేరదీసి, పెంచి పెద్ద చేసి, చదివించాడతను. అతని అవసరం తీరేక అతనికి ద్రోహం తలపెట్ట లేను. మీ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే అతని ఆశల్ని విలువునా కూల్చినవాడినే అవు తాను. అందుకే రిజైన్ చేస్తున్నాను. మళ్లీ ఆయనే నాకోదారి చూపించకపోడు.

క్షమించండి, ఈ అయోగ్యుడ్ని.

— శంకరం"

ఉత్తరం చదివేక నాలో వణుకు మొదలయింది. లజ్జా భారంతో కుంగిపో సాగేను.

అద్దంలాంటి స్వచ్ఛమయిన శంకరం మంచి మనసుమీద మరకలు ముద్రించి కలు షితం చేసిన ఆ వ్యక్తి ఎవరో నేను ఊహించ గలను. ఈ పాపంలో నాక్కూడా కొంచెం భాగస్వామ్యం వుంది కదూ.



చెమటకాయల యొక్క దురద,
మంట బాధను మరిచి పోండి.
నైసిల్
ఉపయోగించండి.
అతిశీఘ్రంగా
ఉపశమనమునిచ్చే
చెమటకాయల పౌడరు
2 ప్యాక్‌లలో
"బ్లూ" మరియు
"శాండల్ వుడ్"
నైసిల్ తెచ్చుకోండి
చెమటకాయల బాధ
మరిచిపోండి.
టాల్కం పౌడరు కంటే
తక్కువ ధరలో!
Glaxo
Nycil
PRICKLY HEAT POWDER
చెమటకాయల పౌడర్ మాత్రమే
మీకు దురదలు, మంటల
చికాకుల నుండి అతి శీఘ్రంగా
ఉపశమనము నిస్తుంది.
ప్రత్యేకమైన ఔషధయుక్త నైసిల్
చెమటకాయలను ప్రతి దశలోనూ
ఎదుర్కొంటుంది.
1. అధికమైన చెమటను ఆపుతుంది.
2. చెమటను పీలుస్తుంది.
3. దుర్గంధకారులైన సూక్ష్మ జీవులను నాశనము చేస్తుంది.
4. శరీరమునకు ఉపశమనము నిస్తుంది.
GN-79-PR. 71

(గత సంచిక తరువాయి)

టాక్సీ ఒక పెద్ద భవంతి ముందు ఆగింది.

'బాల విహార్'అన్న బోర్డును చదువుతు దీప టాక్సీ దిగి ''ఇదేమిటి, మీ ఇంటికన్నావ్, ఎక్కడికో తెచ్చావ్ !''

''ఖంగారుపడకు, అమ్మానాన్న పోయాక చిన్నపిల్లలకు 'హోమ్' నడుపుతున్నాను. పైన కొన్ని రూమ్స్ ఖాళీగా వుంచాను. ఎప్పుడైనా నేను వస్తే అక్కడ వుంటాను. పద'' అంటూ టాక్సీ వాడికి డబ్బులిచ్చి పంపించాడు.

తెల తెల వారుతోంది ! ఇంకా మసక చీకట్లు ప్రకృతిని వదిలిపోలేదు. చుట్టూ పెరడంతా, పచ్చని లాన్‌తోను, పూలమొక్కల తోను జీవకళ వుట్టిపడుతోంది. ఒకచోట పాతిక, ముప్ఫయి మంది పిల్లలు బారులు తీరి నిలబడి ప్రార్థన చేస్తున్నారు. వారి ముందు, కొంచెం ఎత్తయిన వేదికమీద తెల్లనివస్త్రాలు ధరించిన ఒక వ్యక్తి వారిని జాగ్రత్తగా గమనిస్తున్నాడు. దీప తదేక చిత్తంతో కళ్లార్పకుండా చూస్తూ నిలబడ్డింది.

''దీపా, పైకి వెళ్లి రెస్టు తీసుకుంటావా ?''

అని చంద్రం అనటంతో దీప ఒక్క నిముషం అయిష్టంగా చూసి, 'సరే'అంటూ లోపలకు నడిచింది. లోపల విశాలమైన హాలు, ఆ హాలులో పెద్ద పెద్ద డైనింగ్ టేబుల్స్ 2 వున్నాయి. వాటిమీద తెల్లని శుభ్రమైన దుప్పటి పరిచివుంది. బ్రెక్‌ఫాస్ట్ టైమ్ అవుతోందన్న సూచనగా, ఇద్దరు స్త్రీలు గ్లాసులు, ప్లేట్లు అమరుస్తున్నారు. ఆ హాలుకి కుడివైపున గదులు పిల్లలు పడుకోటానికి ఉపయోగిస్తున్నారన్న గుర్తుగా, దోమతెరలు కట్టిన మంచాలు చెబుతున్నాయి. ఆ హాలుకి ఎడమ వైపున ఉన్న గదులు పిల్లలు చదువుకొనేవి కాబోలు అనుకుంది దీప. ఆ హాలు దాటి మరోగదిలోకి నడిచింది. అక్కడ మెట్లు పైకి దారి చూపిస్తున్నాయి. బహుశ ఇటే కాబోలు అనుకుంటూ పైకి వెళ్లింది. 'చంద్రం హఠాత్తుగా మాయమైయ్యాడు' అనుకుంటూ, అక్కడవున్న కుర్చీలో కూలబడింది అలసటగా ! పైన కూడ పెద్ద పెద్ద గదులు రెండు వాటి నానుకొని పెద్ద వరండా, ఎటాచ్‌డ్ బాత్ రూమ్స్.

సీరియల్

ప్రేమతీర్థం

—కళ్యాణి సోమరాజ్

'మొత్తానికి చంద్రం చాలా ఆప్యాయంగా మాట్లాడుతున్నాడే. ఇంత సిరిసంపదలని వదిలి సీత చేయి పుచ్చుకుని బయటకు నడిచాడంటే, అబ్బ ఎంత గొప్ప ప్రేమో వాళ్ళది!'' అనుకుంది దీప.

''ఏమిటి, నీలో నువ్వే నవ్వేసుకుంటున్నావు!''

''ఏమిలేదు. అరే అదేమిటి కాఫీ నువ్వు పట్టుకొస్తున్నావు! సర్వెంట్స్ ఎవరూ లేరూ!''

''నాకు నేనే సర్వెంట్ని.''

''మరి నాకెందుకు తెచ్చావ్!''

''నువ్వు నా అతిథివని. ఊఁ చప్పున తీసుకో. ఇది బోర్నవిటా నీకు నచ్చుతుందిగా!''

''ఆహాఁ.''

''సరే. హాయిగా రెస్ట్ తీసుకో. తొమ్మిదింటికి కిందకువెళ్ళి అక్కడ ఆదెమ్మ అని వుంటుంది. ఆ అమ్మాయిని అడిగి టిఫెన్ పెట్టించుకుని తిని మళ్ళీ ఆకలేసే వరకు నిద్రపో.''

''బాగానేవుంది. నువ్వేం నా ప్రోగ్రామ్ వేయక్కర్లేదు. ఇంతకీ నీ సంగతేమిటి? చూడబోతే అయ్యగారు మళ్ళీ రాత్రివరకు కన్పించరనుకుంటాను'' దీప కొంచెం ఖంగారుగానే అడిగింది.

''ఔను'' అన్నాడు శాంతంగా చంద్రం.

'ఆఁ'

''సారీ దీపా, ఈ ఒక్కరోజు నన్ను వదిలెయ్యి. రేపటినుంచి నీకు బోరు కొట్టకుండా చూసుకొనే బాధ్యత నాది.''

''ఏమిటంత పని''

''ఏవో చాలా వున్నాయి. బాలవిహార్ వ్యవహారాలు ముఖ్యమైనవి. ముందు జనరల్ బాడీ మీటింగ్ ఒకటి ఏర్పాటుచేయాలి నేనిక్కడ వుండగానే...''

''అదేమిటి, దీనికి నువ్వు ఒక్కడివే కదా ట్రస్టీవి''

''లేదు. ఏడాదినుంచి కొంతమంది పెద్ద వాళ్ళను కూడా కలుపుకోవాల్సి వచ్చింది. మొదట నాకు పెద్ద ఇష్టంలేదనుకో! కాని స్నేహితులు కొంతమంది అలా పదిమంది నడిపితేనే ఇలాటి హోమ్స్ ఎక్కువ కాలం నడుస్తాయి. నీ ఒక్కడివల్ల ఇది నడవటం కష్టం అంటూ సలహా ఇచ్చారు. సరే అని ఒప్పుకొన్నాను. దానిమూలంగా 'హోమ్' ఇంకా బాగుపడుతుందన్న ఆశతో! కాని ఎవరు సమయానికి చందాలు ఇవ్వరు, దీన్ని గురించి పట్టించుకోరు. నాఅంతట నేను నిర్ణయించి ఏమి చేయలేకపోతున్నాను. సరే ఆ గొడవంతా ఎందుకు, నువ్వు హాయిగా రెస్ట్ తీసుకో'' అంటూ చంద్రం హడావిడిగా వెళ్ళిపోయాడు.

'బాబు'ని శారదమ్మదగ్గర వదిలి రావటం వలన దీప హాయిగా, నిశ్చింతగా వుంది. చాలా రోజులకి మళ్ళీ మామూలు దీపలా అయిపోయినట్లుంది.

మధ్యాహ్నంవరకు టైమ్ని ఎలాగో గడిపింది. అక్కడున్న పాత మాగజైన్స్ అన్నీ చదివేసింది. మధ్యలో టిఫిన్కి, భోజనానికి మాత్రం కిందకు వెళ్ళి పిల్లలతో కలిసి తిని పైకి వచ్చింది. ఆదెమ్మ ఉపేక్షగా దగ్గరుండి అన్నీ కనుక్కుంది.



జరిగిన కథ—9 : పెళ్ళి కాకుండానే తల్లి కాబోతున్న కూతురు దీపను పురుడు అయ్యేవరకు తనదగ్గర వుంచుకోమని న్యూయార్క్‌లో ఉంటున్న చెల్లెలు భామసుతి, అక్కయిన శారదమ్మకు ఉత్తరం వ్రాస్తుంది. ఆమె అనుమతితో శారదమ్మ పొలం వ్యవహారాలను చూస్తున్న చంద్రం ఏర్‌పోర్ట్‌కి వెళ్ళి దీపను తీసుకువస్తాడు. దీప వేషధారణను చూసి ఆ పల్లెలోవాళ్ళు ఆశ్చర్యంతో వింతజంతువును చూసినట్లు ప్రవర్తిస్తుంటారు. చంద్రం ప్రతీనెలా దీపను తీసుకెళ్ళి విజయవాడలోని లేడీడాక్టర్‌కు చూపించి తీసుకు వస్తుంటాడు. తనకు పుట్టబోయేబిడ్డను ఏ అనాథాశ్రమంలోనో జేర్పించి, తన తల్లిదండ్రుల వద్దకు వెళ్ళిపోతానని చెప్పిన దీపనుచూసి నివ్వెరపోతాడు చంద్రం. అలా ఆమె వదలివెళ్ళిపోయే పక్షంలో, పుట్టబోయే ఆ బిడ్డను తాను పెంచుకుంటానని చంద్రం శారదమ్మతో చెప్తాడు. దీప బలవంతంమీద, తనకూ సీతకు గల పూర్వ వృత్తాంతాన్ని ఆమెకు చెప్తుంటాడు చంద్రం. చదువు ముగించుకొని ఇంటికి వస్తున్న చంద్రానికి రైల్వేస్టేషన్‌లో సీత పరిచయం అవుతుంది. ఆ తరువాత వాళ్ళ పరిచయం దినదినాభివృద్ధి చెందుతుంది. ఓ నాడు చంద్రం తన తల్లిదండ్రులతో సీత అనే పేదపిల్లను ప్రేమిస్తున్నాననీ, ఆమెనే పెళ్ళి చేసుకొంటాననీ చెప్పగా వారు నిరాకరిస్తారు. ఎవరి తరఫువారూ అంగీకరించకపోవటంతో, యాదగిరి గుట్టమీద తమకు సన్నిహితులైన కొంతమంది స్నేహితుల సమక్షంలో నిరాడంబరంగా పెళ్ళి చేసుకుంటారు చంద్రం సీతలు. కొంతకాలం తరువాత, చంద్రం అమ్మమ్మ చనిపోతూ అతని పేర వ్రాసిన ఆస్తిపాస్తులు ఉన్న పల్లెటూరు వెళ్ళి కాపురం సాగిస్తుంటారు. పురుడు పోసుకోవటానికి పల్లెటూరిలో వున్న తన పుట్టింటికి వెళ్తుంది సీత. నెలలు నిండకముందే నెప్పులు రావడం, ఆ పల్లెటూరి నుండి బందర్ తీసుకువెళ్తుండగా మార్గమధ్యలో ఓ ప్రాణంలేని శిశువుని కని ప్రాణంవిడుస్తుంది. ఈ విషాద కథనం అంతావిన్న దీప, తనకు పుట్టబోయే బిడ్డను చంద్రానికి ఇవ్వటానికి అంగీకరించగా అతను తన కృతజ్ఞతను తెల్పుతాడు. దీపకి అబ్బాయి పుట్టాడు. చంద్రానికి డాక్టర్ ఈ సుభవార్తతో పాటు దీపకి మరి ఇక పిల్లలుపుట్టే అవకాశం లేదనిచెప్పగా అతను కృంగిపోతాడు. అమ్మ వ్రాసిన ఉత్తరం చూసి, వెంటనే వెళ్ళిపోవడానికి నిశ్చయించుకుని చంద్రాన్ని వీడ్కోలు చెప్పమంటుంది దీప.

మధ్యాహ్నం చదువుతున్న మాగ్జైన్ పక్కనే పడేసి ఒళ్ళు విరుచుకొని లేచి నిలబడింది. జుట్టు చేత్తో సరిచేసుకొని కిందకు నడిచింది.

"ఏమైనా కావాలాండి!" హాల్లో ఎదురైన యువతి ప్రశ్నించింది. "అక్కర్లే దన్నట్లు" తల అడ్డంగా వూపింది దీప.

డైనింగ్ హాలంతా ఖాళీగా వుంది. పిల్లలంతా హాలువైపునవున్న గదుల్లో చేరి గోలగోలగా ఎ. బి. సి. డి. లు, ఒంట్లు, పద్యాలు కలగాపులగంగా చదువుకుంటున్నారు. దీప చిరునవ్వుతో అన్నీ గమనిస్తు హాలుదాటి ముందు వరండాలోకి వచ్చింది. అక్కడ నలుగు రైదుగురు ఏడాది రెండేళ్ళలోపు పిల్లలు కూర్చుని బొమ్మలతో ఆడుకుంటున్నారు. వాళ్ళందర్నీచూస్తున్న ఆయా గోడకి జారిగిల పడి నిద్రపోతోంది. వాళ్ళల్లో ఒక పాప పాకుతూ, పాకుతు వరండా చివరికి వచ్చేస్తోంది. దీప గబ గబ వెళ్ళేసరికి, పాప మెట్లమీదకు దొర్లి ఏడుపు ఆరంభించింది. దీప ఎత్తుకొని బుజ్జగించేసరికి ఏడుపు మాని బోసినోరు తెరిచి నవ్వేసింది. పాప ఏడుపు విని ఆయా ఖంగారుగా లేచింది.

"ఏమ్మా, పాప పడిందా !"

"మరి పడిపోదా, నీ దోవన నువ్వు నిద్ర పోతుంటే !" దీప మెత్తగా చివాట్లు పెట్టింది.

"ఏంచేయనమ్మా, రాత్రి తెల్లవార్లు ఎవరోఒకళ్ళు ఏడుస్తూనే వుంటారు! నిద్ర పోనివ్వరు. ఇప్పుడే కాస్త కునుకు పట్టింది" అంది ఆవలిస్తూ.

పాప ముద్దుగా, బొద్దుగా వుండటంచేత దీపకు వదలబుద్ధి కాలేదు.

"పాప పేరేమిటి ?"

"సీత."

పాపని పరిశీలిస్తున్న దీప కళ్ళు ఆశ్చర్యంగా ఆయా వంక చూసాయి.

"ఎవరు పెట్టారు ఆ పేరు" అని అడిగింది.

"ఇంకెవరు, ఆ అయ్యే పెట్టారు."

దీప పాపనెత్తుకుని ప్రక్కనే వున్న కుర్చీ మీద కూర్చుంది. అక్కడ ఆడుకుంటున్న పిల్లలంతా పాపని దీప ఎత్తుకోవడం చూసి, దీప చుట్టూ చేరారు, బొమ్మలు వదిలేసి. దీప నవ్వుతూ అందర్నీ చుట్టూ కూర్చో పెట్టుకొని ఆడించసాగింది. పిల్లలందరి మొహాల్లోను ఆనందం, ఏదో లభించిన తృప్తి దీప చూడగలిగింది.

"వీళ్ళంతా అనాథలేనా !" దీప ఆయాని అడిగింది. "ఈ అమ్మకి పిల్లలంటే చాల ఇష్టంలావుంది. దిక్కులేని వాళ్ళను ఎంత ఆపేక్షగా చేరదీస్తోందో !" అనుకుంటున్న ఆయ ఒక్కసారి ఉలిక్కిపడి "ఔనమ్మ, అబ్బ, అమ్మ ఎవరూ లేనివాళ్ళు, ఎవరికి అక్కర్లేనివాళ్ళు !"

"అందరు దొరికినవాళ్ళేనా !"

"చాల మంది, మన ఇంటిముందర వదిలేసిపోతారమ్మా. కొంతమంది అనాథులు రోడ్డుమీద తిరుగుతుంటే, పోలీసులు పట్టుకొని ఇక్కడ చేర్పిస్తారు."

"ప్స్. పాపం"

"ఏం పాపంలేండి. కళ్ళు మూసుకొని, పొగరెక్కి ఆ తల్లులు కని ఇలాటి వాటిల్లో వదిలేయటం. ఏమ్మా! నాకు తెలియక అడుగుతాను, వెధవపనులు చేసేముందు తెలీదా, చేసాక ఇలా దిక్కులేనివాళ్ళని చేయకపోతే..."

దీప చైతన్యం ఉడిగిన కళ్ళతో అలా వింటూ వుండిపోయింది. ఆ అమ్మాయి సూటిగా తననే అడుగుతున్నట్లనిపించింది.


ఇంతలో చంద్రం రావటం, ఎవరూ గమనించలేదు.

"పిల్లలందరి మధ్య నువ్వు కూర్చుని వుంటే చాలా గమ్మత్తుగా వుంది దీపా !" అంటూ చంద్రం అంటుంటే, కళ్ళెత్తి ఒకసారి నిర్లిప్తంగా చూసి లోపలికి వెళ్ళిపోయింది. హఠాత్తుగా దీప ఎందుకు అలా డల్‌గా అయిందో అర్థం కాలేదు చంద్రానికి.

* * *

దీప, చంద్రం ఎక్కిన టాక్సి జోరుగా నెహ్రూ జూలాజికల్ గార్డెన్స్‌కొచ్చి ఆగింది. చంద్రం దిగి టాక్సి డబ్బు ఇచ్చేసాడు.

"ఇండియాలో టాక్సీలు చాలా రేటు అనుకుంటాను, ఇంతకంటే కారు కొనుక్కో-



గెలవండి తెలుపు యుద్ధం
Bonus
DETERGENT BAR
బోనస్ బార్ సిద్ధం
బోనస్ శక్తిని పరీక్షించి చూడండి.
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్. సాటిలేని వాడుక—
గుర్తింపు గల మరే డిటర్జెంట్ బార్‌తోనైనా సరే దీని
పనితనాన్ని, విలువని పోల్చిచూడండి.
పసుపు, ఆకుపచ్చ రంగుల్లో దొరుకుతుంది
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్
Bonus
DETERGENT BAR
టాటావారి తయారీ

వచ్చు" దీప అన్న మాటలకు చంద్రం వవ్వేస్తూ "అమ్మా, నాన్న పోయాక వున్న రెండు కారులు అమ్మేసాను. ఆ పల్లెటూర్లో కారుంచుకొని ఏం చేయాలని."

"అబ్బ నిన్నుచూస్తే చాలా ఆశ్చర్యంగా వుంటుంది చంద్రా!" అంది హఠాత్తుగా దీప.

"అదేం"

"ఇంత బిజిలైఫ్‌కి అలవాటు పడ్డవాడివి, అక్కడ నీకేం తోస్తుందని. ఏ కల్చరు లేదు"

"సీత వున్నప్పుడు నాకు నిముషంకూడా విసుగు కలిగేది కాదు. సీత లేనప్పుడు ఈ ప్రపంచంలో నేనెక్కడున్నా ఒక్కటే! ... ఆ...ఇటుపద ఇటునుంచి చూడటం మొదలు పెడదాం..." అంటూ దీపని ఎడమచేతివైపు తీసుకెళ్ళాడు.

ఎన్నో ఎకరాల భూమిలో అక్కడొకటి ఇక్కడొకటి ఆక్రమించుకొని వున్నాయి. అలా చాలా దూరం నడవాల్సివచ్చింది.

"అబ్బ ఇంక చాలు బాబు. విసుగ్గావుంది

ప్రేమ తీర్థం

నడవాలంటే. ఇంటికిపోదాం"అంటు మెత్తని లాన్‌లో కూలబడింది.

"పదపద. అక్కడ నాచురల్ శాంక్చురీ వుంది. అది చూసి ఇంటికి వెళ్ళిపోదాం" అంటూ దీపని బలవంతంగా లేపి నుంచో పెట్టాడు.

దీపని పక్కనేవున్న బెంచిమీద కూర్చో పెట్టి తను టిక్కెట్లు తీసుకురావడానికి వెళ్ళాడు. టిక్కెట్లు తీసుకొని వస్తుండగా ఎవరో తనకు ఢీకొట్టడం తలఎత్తి చూసే సరికి, అవతల వ్యక్తి కూడా తన్నే చూస్తూ "హాయ్ చంద్రా...ఎన్నాళ్ళకిరా కన్పించటం" అంటూ ఆనందంగా చంద్రాన్ని పట్టుకొని ఊపేస్తుంటే చంద్రం సున్నితంగా అతన్ని విడిపించుకుంటూ "ఒక్కడివే వచ్చావా!" అని అడిగాడు.

"ఒక్కడినా... లేదు మన గాంగ్ అంతా వచ్చారు. అరిగో ఆ చెట్ల క్రింద వున్నారు కోతుల్లా చూడు."

నిజంగా కోతుల్లాగానే చెట్టు మీద వేళ్ళాడుతూ ఒకళ్ళు, కొమ్మలు పుచ్చుకుని ఊగుతు ఒకళ్ళు, చేతిలో గిటార్లు ప్రయోగింపు కుంటూ మరికొందరు గొడవచేసుకుంటూ వున్నారు. అందులో ఒకళ్ళు చంద్రాన్ని గమనించటం, అందరికి విన్పించేలా అరవటం, అందరు పరిగెత్తుకు రావటం నిముషాల్లో జరిగిపోయింది.


"అరే... వీడు ఈ అడవిలో ఎక్కడ దొరికాడురా" అంటూ ఎవరో చంద్రాన్ని గట్టిగా జబ్బమీద చరిచాడు. అందరు గోల గోలగా చంద్రాన్ని ప్రశ్నలతో ముంచేస్తుంటే వ్యాన్‌వచ్చి ఆగింది.

'అమ్మయ్య' అనుకున్నాడు చంద్రం. ఈ గందరగోళం నుంచి పారిపోవచ్చు కదా అని.

"వ్యాన్ వచ్చింది. వెళ్ళివస్తాం. మళ్ళీ కలుసుకుందాంలే."

(43 వ పేజీ చూడండి)

దీపావళి కథలపోటీలో బహుమతి పొందిన కథ



వరద బాధితులు

''శాస్త్రి ఏమిటోయ్ విశేషాలూ'' విసుగ్గా గోదావరి ఒడ్డుకేసి పోతున్న సర్వేశ్వరశాస్త్రిని పలకరించాడు వెంకన్న పంతులు.

''వేరే ఏమున్నాయ్. అంతా మామూలే'' డిని వదుల్చుకుంటే చాలన్నట్లు సమాధానం చెప్పి ముందుకి పోబోయాడు శాస్త్రి.

''కొడుకు సంపాదనలో పడాలేగానీ, కేమోయ్ అంతా బంగారమే'' అదోరకంగా నవ్వుతూ ఊరివైపు కెళ్ళాడు పంతులు.

శాస్త్రికి ఒళ్ళు మండింది. ''దొంగ ధవలు పేరుకే చుట్టాలు. అవసరానికి కాస్తంత కూడా సాయం చేయరు సరికదా, ఎత్తిపొడుపులకి మాత్రం ఏం కొదవలేదు'' గొణుక్కుంటూ గోదావరి గట్టుమీదికి చేరాడు.

పోత గట్టుమీద కాస్త శుభ్రంగా ఉన్న చోటు వెతుక్కుని గావంచా పరుచుకున్నాడు.

ఇందాకటినుంచీ పెద్దకొడుకు కృష్ణమూర్తి రాసిన ఉత్తరమే పదే పదే గుర్తొస్తోంది. చొక్కా జేబులోంచి ఉత్తరం తీసి మళ్ళీ చదువుకున్నాడు.

''పూజ్యులయిన నాన్నగారికి నమస్కారములు. ఇక్కడ నేను క్షేమం. మీరందరూ క్షేమం అని తలుస్తాను.

నాకిక్కడ హైదరాబాద్‌లోనే ఒక మంచి గవర్నమెంటు కంపెనీలో ఉద్యోగానికి రేపు ఇంటర్వ్యూ ఉంది. ఈ ఉత్తరం మీకు

ఒందేసరికి ఇంటర్వ్యూ అయిపోతుంది. ఈసారైనా తప్పకుండా ఉద్యోగం వస్తుందని నాకు గట్టిగా నమ్మకం ఉంది. ఎందుకంటే ఇందులో రికమండేషను వ్యవహారాలు చాలా తక్కువని విన్నాను. ఆపైన మన అదృష్టం.

నాకు ఎంతో సిగ్గేస్తున్నా, మళ్ళీ మిమ్మల్ని మరో రెండు వందలు అడగక తప్పడంలేదు. ఎంత డబ్బైనా నాకు ఇక్కడ చాలడంలేదు. మళ్లీ మీకు ఇబ్బంది కలిగిస్తున్నందుకు మన్నించవలెను.

మ. ల. స. అమ్మకు నా నమస్కారాలు.
తమ్ముళ్ళకి, చెల్లెళ్ళకి నా దీవెనలు.

ఇట్లు,
మీ కుమారుడు,
కృష్ణమూర్తి.

బాధగా నవ్వుకుని మళ్ళీ ఆలోచనలో పడ్డాడు శాస్త్రి. పెద్దకొడుకు కాబట్టి కుటుంబానికి ఆసరా అవుతాడని ఎంతో ఆశ పడ్డాడు తను. వాడీవూళ్ళో యస్సెల్సీలో మంచి మార్కులు తెచ్చుకున్న రోజునే తనెంతగానో నచ్చజెప్పి చదువు మానిపించేద్దామని చూశాడు. ''అబ్బాయీ, మనకి పౌరోహిత్యం వంశపారంపర్యంగా వస్తున్న వృత్తి. దేవుడి దయవల్ల మనకింతవరకూ అన్నపానాలకి కొదవలేదు దాన్ని నమ్ముకుంటే బతుకు గడవకపోదు. ఎగరలేని ఎత్తులకి ఎగరడానికి ప్రయత్నించద్దు'' అని. కాని పెళ్ళాం, ఊళ్ళోవాళ్ళూ కుర్రవాడు తెలివైనవాడనీ, బుద్ధిమంతుడనీ, వాడి భవిష్యత్తుని పాడుచేయద్దని తనకే నచ్చజెప్పి పీయూసీలో చేర్పించారు.

ఇంక చేసేదిలేక వాడిని రాజమండ్రి

వరదబాధితులు

కాలేజికి పంపించి పీయూసీలో చేర్పించాడు. దానికి పెళ్ళాం మెడలో గొలుసు అయిపోయింది. పీయూసీలో మార్కులు ఇంకా బాగా రావడంతో వాడు ఇంజనీరింగులో చేంతానని పట్టుబట్టాడు. స్కాలర్‌షిప్ కూడా దొరికేందుకు అవకాశం వచ్చింది. ఇక వాడిని నిరుత్సాహ పరచకూడదని ఉన్న ఆయిదెకరాల్లోనూ రెండెకరాలు పూర్తిగా అమ్మేసి ఇంజనీరింగు పూర్తి చేయించాడు.

చదువైతే పూర్తయిందిగాని బండి అక్కడే ఆగిపోయింది. వాడి ఖర్మేమోగానీ ఆ రోజుల్నుంచే ఇంజనీర్లకు సరైన ఉద్యోగాలు దొరకకపోవడం మొదలయింది. డిగ్రీ తీసుకుని నాలుగేళ్ళయినా, ఇంతవరకూ దేశాటనమూ, తిప్పటా మిగిలాయి తప్ప సరైన ఉద్యోగం మాత్రం దొరకలేదు. అక్కడికీ వాడు అభిమానపడుతూనే ఎవరికీ తెలియకుండా ఏదో కార్ఖానాలో చిన్నపని చేస్తూ గడుపుకొస్తున్నాడు. అది సరిగా వాడి తిండికే సరిపోవడంలేదు. మరి ఇంటర్వ్యూలకి, రైళ్ళ ఛార్జీలకీ భరించడానికే తనకి తడిసిమోపెడయిపోయి మరో ఎకరం అమ్మేయాల్సి వచ్చింది.

వాడితో ఇదే ఊళ్ళో చదువుకుని, మార్కులు రాకపోవడం వలన ఉన్న ఊళ్ళోనే ఏవో వృత్తులు చేసుకుంటున్న వాళ్ళవనే చాలా బాగుంది.

రజకుడు వీరన్న కొడుకు శుభ్రంగా లాండ్రీ పెట్టాడు.

బార్బర్ రాముడి కొడుకు మోడరన్ సెలూన్ పెట్టాడు.

మరోడు టైలరింగ్ నేర్చుకుని ప్యాంటుకి పాతిక రూపాయలు చొప్పున సంపాదించ గలుగుతున్నాడు.

పౌరోహిత్యమే చేసుకుంటే ఇంతకంటే బాగా వాడికి గడవకపోయేదా! నాగరికతకీ, పెద్దపెద్ద కోరికలకీ నీడిలాగ బలైపోతున్న వాళ్ళెందరో!

అలాగని వాడికేమైనా దురలవాట్లున్నాయా అంటే అదీ లేదు. వాడికీ తనకంటే ఆత్రంగా ఉంది, ఎంత పెందరాళే జీవితంలో స్థిరపడదామా అని.

పోనీ తన ఆర్థిక పరిస్థితైనా బాగుందా అంటే అదీ లేదు. రెండు మూడేళ్ళ క్రితం వరకూ తనకి పౌరోహిత్యంమీద బాగా డబ్బు, స్వయంపాకాలూ అవీ బాగానే గిట్టుతూండేవి. కర్మం కాలి ఆ మధ్యనోసారి జబ్బు చేయడంతో గొంతు కొన్నాళ్ళు పడిపోయింది. ఆ తరవాత మాట వచ్చినా, మాటలు తడబడడంతోను, గొంతు శ్రావ్యత తగ్గిపోవడం తోనూ, మంత్రాలు చదవడానికి ఎక్కువగా తనని ఎవరూ పిలవడంలేదు. ఈలోగా మరో ఇద్దరు బ్రాహ్మలు పోటీ కొచ్చేసి నోటి దగ్గర కూడు దాదాపుగా తీసేసుకున్నారు.

''సూడ్రా గోదారమ్మతల్లి ఎల్లా పొంగుకొత్తావుందో'' ఎవరో గట్టిగా అనుకుంటూంటే మళ్ళీ ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు శాస్త్రి.

వాళ్ళు చెప్పింది నిజమే. నెల రోజుల క్రిందటి గోదావరికి ఈ రోజున్న గోదారికీ ఎంతో తేడా వుంది!


అప్పుడు నీళ్ళు నిశ్చలంగా నిలాల్లాగా ఉండేవి. ఒకనాటి పల్లెటూళ్ళ స్వచ్ఛతను గుర్తు చేస్తూండేదా నీరు. మధ్య మధ్య లంకలుండేవి. వాటిల్లో ఏవేవో పండేవికూడా. పశువులని అందులోకి తోలితే వాటికి గ్రాసం కూడా బాగా దొరికేది.


కొత్తనీరొచ్చి పాతనీటిని కొట్టేయడం అంటే నిజంగా ఎలాగుంటుందో తేరిపార చూస్తున్నాడాయన.

ఈ వరద గోదావరి నీళ్ళు చూడ్డానికే అసహ్యంగా ఉన్నాయి. మధ్య మధ్యన నురగలు కుళ్ళిపోతున్న నవనాగరికతా కాంత ఒంటిమీద మచ్చలా అన్నట్టున్నాయి.

ఆ ప్రవాహంలో ముళ్ళతీగలు, చచ్చిపోయిన పక్షులు, సగం కాలిన దుంగలు, ఏవేవో కొట్టుకొస్తున్నాయి.

ఇంతకు ముందుండిన లంకలన్నీ మునిగి




దివ్యమైన
తెలుపు
డెట్ యొక్క
తెలుపు
క్రొత్త ఫార్ములా
డెట్
డిటర్జెంట్ ఉతికే పౌడర్
det
Greater Power
Extra Lather
Fresher Perfume
New Formula White Det
det
సాటిలేని వుతుకు శక్తి, అదనపు నురుగు,
తాజా సువాసన మరియు దివ్యమైన తెలుపు!





మినీ మహా వృక్షాలు

ఇంటి ''ముందుగదుల్లో'' కి మర్రిచెట్లను, జువ్వి చెట్లను తెచ్చి పెంచే పద్ధతిని ''బాన్సాయ్'' అంటారు. దీనిలో సిద్ధహస్తురాలైన శ్రీమతి సత్యవతీనరసింహం ఇటీవల విజయవాడ ఆఫీసర్స్ క్లబ్‌లో, ఒంటిచేతిమీద సొంత పిల్లల్లాగ సాకిన ఈ మహా (మినీ) వృక్ష సంపదని ప్రదర్శించారు. ఈ చెట్లలో ఏదీ అడుగున్నర ఎత్తు దాటదు.

పోయాయి. అవి ఉండినచోట మునుపు ఎత్తుగా ఎదిగిన రెల్లు కొసలు మాత్రం కనిపిస్తున్నాయి. దూరాన్నుంచి పాపి కొండలు నున్నగా కనిపిస్తున్నాయి. అవికూడా కొంత మునిగినట్లే ఉన్నాయి ఈ వరదలో.

ఈ వరద తగ్గిపోయాక, మునుపు ఇక్కడున్న లంకలు మాయమై మరో చోట చేరతాయి. బడి పంతుళ్ళ జీతాలు వెళ్ళి కాబూలీవాడి చేతిలో చేరినట్లు.

గోదావరి చాలా పోటుమీద ఉండడంతో వరద నిరోధక చర్యలన్నీ తీసుకుంటున్నారు. ఇసక బస్తాలూ, మిగతా సరంజామా అంతా లారీలమీద అప్పటికే చేరేశారు. డిపార్టుమెంటు వాళ్ళనుకుంటున్నారు — ఈ చుట్టు ప్రక్కల ఉన్న ఊళ్ళలో ఏదో ఒకదానికి గండి పడక తప్పదని. మరోసారి శాస్త్రికి గుండె గుభేలు మంది. తనకు మిగిలిన రెండెకరాల పొలమూ సరిగ్గా పోతగట్టు వెనకనే ఉంది. గోదారి దాన్ని కాస్తా ముంచేస్తే తన భుక్తి ఏం గాను? ఓసారి పొలం మునిగిందంటే మరో రెండేళ్ళవరకు ఏదీ పండదు. అల్లా జరిగితే

వరదబాధితులు

సీతారామాభ్యానమః అని ఇళ్ళిల్లూ తిరగక తప్పదు.

ఏవేవో ఆలోచిస్తూనే గోదావరికేసి చూస్తూనే ఉన్నాడు. గోదార్లో ముగ్గురు కుర్రవాళ్ళు కలపని ఒడ్డుకు చేర్చేందుకు ఈదుతున్నారు. ఎన్నో సుడులున్నా చాకచక్యంగా తప్పించుకుంటూ జాగ్రత్తగా ఈదుతున్నారు. వాళ్ళలో ఇద్దరికి మంచి దుంగలే దొరకడంతో నెమ్మదిగా ఒడ్డుకి చేరుకో గలిగారు. మిగిలిన మూడో కుర్రాణ్ణే చూస్తున్నాడు శాస్త్రి. వాడికి పట్టుమని పదేళ్ళుంటాయో లేదో. వాడికి ఇంతివరకూ ఏదీ దొరికినట్లులేదు. మళ్లీ మళ్ళీ ముందుకీ, వెనక్కీ ఈదుకుంటున్నాడు.

ఎలాగైతేనేం, వాడికీ, ఓ దుంగ దొరికింది. దాన్ని ఆధారంగా ఈదుకుంటూ వస్తున్నాడు వాడు. అయితే వడి తూర్పు వైపుకి ఎక్కువగా ఉండడంతో పడమటి వైపుకున్న ఒడ్డుకి చేరడం కోసం వాడు నానా తంటాలు పడుతున్నాడు.

హఠాత్తుగా వాడొక సుడిలో ఇరుక్కున్నాడు. దానికితోడు చేతిలో దుంగ పట్టు జారిపోయింది వాడికి. గిరగిర తిరుగుతూ ఆ సుడితోపాటు కొట్టుకుపోతున్నాడు.

శాస్త్రి కంగారుగా లేచాడు. ఏం చేయాలో తెలియక ''ఒరేయ్ కుర్రాడు మునిగిపోతున్నాడు, సాయం చేయండ్రా'' అని కేకలు పెట్టాడు.

ఓ ఫర్లాంగు దూరం లోపలి కున్నాడు వాడు. తనకా ఆసలే ఈతిరాదు. దేవుడిమీద భారంవేసి కూర్చున్నాడు.

మరుక్షణం ఆశ్చర్యంగా ఆ కుర్రాడు చాకచక్యంగా సుడిలోనించి తప్పించుకోవడమే కాకుండా ఆ దుంగను కూడా గట్టుకుచేర్చాడు.

ఈలోగా చుట్టుపక్కల పోగడిన జనం కూడా అమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు.

''అదేటి సాత్తుర్లుగారూ, అంత బయపడిపోనారు! ఆడు రోజూ చేసే పనే కదా ఇది. అంత కంగారు దేనికి?'' అన్నాడు అక్కడున్న పడ్డిగూడెం మనిషొకడు.

''బాబుగారూ, మీ మనసలాంటిది. మీలాటోళ్ళు ఊళ్ళో ఉండబట్టే ఈ వూరింత మాత్రమైనా ఉంది. సీకటడిపోతాంది. తవరిక ఇంటి కెళ్ళండి బాబూ'' అని మరోడు చెప్పడంతో శాస్త్రి ఇంటి మొహం పట్టాడు.

నీరసంగా కాళ్ళీడ్చుకుంటూ ఇల్లు చేరుకున్నాడు శాస్త్రి.

చిన్నపిల్లలిద్దరూ జుట్టూ జుట్టూ పట్టుకుని తన్నుకుంటున్నారు. వాళ్ళిద్దర్నీ విడదీసి, చెరో రెండు దెబ్బలేసి, విసుగ్గా నులకమంచంమీద కూలబడ్డాడు.

ఈలోగా శాంతమ్మ కాఫీ పట్టుకొచ్చింది. అది తాగి నడుం వాల్చాడు.

ఆ రోజు శనివారం కాబట్టి ఆ రాత్రికి వాళ్ళింట్లో భోజనం ప్రసక్తి లేదు. అంటే ఓ రోజు కలిసొచ్చిందన్నమాట.

* * *

ఆదివారంనాడు పొద్దున్న మళ్ళీ గోదారి ఒడ్డున నిలబడ్డాడు శాస్త్రి.


అదేం విచిత్రమోగాని ఈరోజు పాపి కొండలు కూడా అసలు కనిపించడంలేదు తనకి. చుట్టూ అంతా జలమయం.


తనకి మిగిలిన రెండెకరాల పొలం, దాని పక్కనున్న రహదారి, బంగళా ఏదీ కనిపించడం లేదు. పక్కనున్న మర్రిచెట్టు కొస ఆకులు మాత్రం కనిపిస్తున్నాయి.

తను నిలబడిన గట్టు కూడా తడితడిగానే ఉంది.

మనుషులంతా ఏమైపోయారో? ఒక్కడూ కనిపించడంలేదు.

వరదనీట్లో ఈసారి పెద్ద పెద్ద చెట్లే కొట్టుకొచ్చేస్తున్నాయి.







Glaxo
FAREX

దూరంగా మనిషెవడో కొట్టుకు పోతున్నాడు. మనిషో, శవమో కూడా తెలియడంలేదు.

చెట్లన్నీ ఓ వైపుకి కొట్టుకెడుతుంటే ఆ మనిషి అవతలి వైపుకి కొట్టుకు పోతున్నాడు.

అరె ఎవరో తెలిసినవాడిలాగున్నాడే!

కళ్ళు నులుముకుని మళ్ళీ చూశాడు.

ఎవరో ఏమిటి! కిష్టుడే!

"బాబూ కృష్ణా!" గట్టిగా అరుద్దామన్నా ఎందుకో నోరు పెగిలడం లేదు.

కొడుకు నిస్సహాయంగా తనకేసి చూస్తూ నాన్నా! అని అరుస్తూ అలాగ కొట్టుకు పోతూనే ఉన్నాడు.

నీళ్ళు మింగేసేడేమో చేతులు కూడా ఎత్తేస్తున్నాడు.

తనకేం చేయాలో తోచలేదు. కేకలేస్తూ చేతికేది దొరికితే దాన్ని విసిరేస్తున్నాడు.

ఏం ఉన్నాయి అక్కడ రాళ్ళూ, మట్టి గడ్డలు తప్పించి?

ఏం చేయలేక అవాక్కయి చూస్తూనే ఉన్నాడు.

భోరున ఏడుస్తూనే ఉన్నాడు.

సాయానికి ఎవడూ రావడంలేదు.

కిష్టుడి జుట్టొక్కటే కనిపిస్తోందిప్పుడు.

అదేదో నల్లటి కర్రలాగుందే. దాన్నైనా వాడు పట్టుకోగలిగితే బాగుండును. అంతా వెంకటేశ్వరస్వామి దయ.

అమ్మయ్య. నిజంగా పట్టుకున్నాడు దాన్ని. గట్టుకొచ్చేస్తాడిక.

ఇంతలో 'అమ్మా' అని మూలిగి హఠాత్తుగా పట్టునదిలేసాడు కిష్టుడు.

మళ్ళీ భోరున ఏడిచేశాడు శాస్త్రి.

"నాయనా! నువ్వు పట్టుకున్నది పామురా. అదెందుకు పనికొస్తుంది. ఓ కాటు వేసి మరీ పారిపోతుంది. నేనే లోపలికొస్తాను పద. నేను చస్తే చచ్చాను. నన్నైనా పట్టుకుని ఒడ్డుకు చేరుకో" అంటూ దూకేశాడు నీళ్ళలోకి.

* * *

మెలకువొచ్చేసరికి కాలు బెణికి మంచానికి ఓ మూల ఉన్నాడు.

"ఏమండీ అన్ని కేకలు పెట్టారు! పీడకలగానీ వచ్చిందా ఏమిటి?" అంటూ శాంతమ్మ మంచం దగ్గరికొచ్చింది.

"అవునే చాలా వెధవ కలొచ్చింది. అందులో తెల్లవారుజాముకల. మన పొలం మునిగి పోయినట్లు, కిష్టుడు గోదాట్లో కొట్టుకుపోతున్నట్లుగానూ, మీరెవరూ కనిపించనట్లూ" అని వర్ణించుకొచ్చాడు ఆ కలని.

"అన్నట్లు ఓ చీపురుపుల్ల ఇలా పారేయ్ దుస్వప్న నివారణకి." అని మంత్రం చదువుకుని ఓ చీపురుపుల్లని విరిచి పారేశాడు.

బయటికొచ్చి పళ్ళు తోముకుంటూంటే ఊళ్ళోవాళ్ళ ద్వారా తెలిసింది. గండి ఇటు వైపు కాకుండా రాత్రి అర్ధరివి (అవతలి ఒడ్డుని) కొట్టేసిందని.

ఆ రోజు పేపర్లో కూడా చదివాడు రాజమండ్రికి దగ్గరగా గండి పడిందనీ, వరద బాధితుల సహాయార్థం ప్రభుత్వం కార్యక్రమాలను చేపట్టిందనీను.

దీపావళి కథ!

"మన రోజులింకా బాగున్నాయే. మన పొలానికి ఏం కాలేదు అదృష్టవశాత్తూ" అంటూ సంతృప్తిపడ్డాడు.

* * *

మరో రెండు రోజుల తరవాత కొడుకు దగ్గర్నుంచి ఇంకో ఉత్తరం వచ్చింది వాళ్ళకి. వణుకుతున్న చేతుల్తో శాస్త్రి ఆ ఉత్తరాన్ని ఆత్రంగా చదువుకున్నాడు. ఆ ఉత్తరం కూడా యధాప్రకారం మామూలుగానే ఉంది. అందులోకూడా సెలవు కాలేదనీ, ఏదో మోసం జరిగిందనీ సారాంశం.

ఏం చేయాలో తెలియక తల పట్టుకున్నాడు.

"నే చెప్పలేదుటండీ కిష్టుడికి ఏలినాటి శని రోజులు. ఇంకా రెండు మూడేళ్ళు బాధ పడక తప్పదు. మరేం చేస్తాం, వచ్చినట్టు భరించాల్సిందే" నిట్టూరుస్తూ అంది శాంతమ్మ కూడా ఉత్తరం చదువుకుని.

ఎవరో తలుపు తట్టారు.

శాంతమ్మ లేచి తలుపు తీసింది.

ఎదురుగుండా కొడుకు!

'అమ్మా బాగున్నారా!' అంటూ లోపలికొచ్చేశాడు.

"అదేంరా! ఉత్తరం రాయకుండానే వచ్చేశావు" అంటున్న తండ్రితో, "అర్జెంటుగా ఎక్స్‌ప్రెస్ బస్సులో రావాల్సి వచ్చింది నాన్నా. ముఖ్యమైన వ్యవహారం ఒకటుంది. టైం లేదు." అంటూ పడక్కుర్చీలో వాలాడు.

"ఏంట్రా మళ్ళీ డబ్బేమైనా కావాలా" లోలోపల భయపడుతూనే అడిగాడు తండ్రి.

"అవున్నాన్నా. ఆ మధ్య ఒక బ్యాంకు టెస్టుకి వెళ్ళాను కదా! టెస్టులో పాసయ్యా. ఎల్లుండి ఇంటర్వ్యూ. కనీసం రేపు రాత్రి బస్సులో తిరిగివెళ్ళాలి. నాలుగువేలు పట్టుకెడితే పని తప్పకుండ అయేటట్లుంది. నేను చదువుకున్నదానికీ, ఈ ఉద్యోగానికీ సంబంధం లేకపోయినా, ఇదైనా దొరికితేచాలు. విశేషం లాంటి ఉద్యోగం. మా వాళ్ళల్లో చాలామంది ఇలాగే ఉద్యోగాల్లో దూరిపోతున్నారు. ఇన్ని బాధలు పడడం కంటే ఇదే నయమనిపిస్తోంది" విసుగ్గా అన్నాడు కృష్ణమూర్తి.

"అది సరేరా నాయనా. ఎల్లాగోలాగ నాలుగువేలు పుట్టించామే అనుకో. పనవుతుందని నమ్మకం మాత్రమేమిటి? జేబులో పడేసుకుని అవతలకి పొమ్మంటే ఏం చేయగలం?" సందేహంగా అడిగింది తల్లి.

"ఆపాటి నమ్మకం లేకపోతే ఎలాగమ్మా. నమ్మకం లేకపోతే ఏం పని మాత్రం జరుగుతుంది. ఇది తప్పకుండ అవుతుందనిపించబట్టేగా పరుగుపెట్టుకొచ్చాను. మీ కిష్టం అయితే ఇవ్వండి. లేకపోతే నా దారిన నేను పోతాను. నేను చదువులో చేరినాటి నుండి ఒకే గోలయిపోయింది. ఇప్పుడు చూసి చూసి పౌరోహిత్యం కూడా చేయలేను. ఎందుకూ పనికిరాకుండా అయిపోయాను" బాధగా అన్నాడు కొడుకు.

"సరేలేవే. మన అదృష్టం ఇలా తగలడింది. మనం చేయగలిగిందింకేం ఉంది? ఆ చేయగలిగినది కాస్తా పూర్తిచేసి రేపు రాత్రి బస్సుకి పంపిస్తానులే. లేచి స్నానం చెయ్యరా" అంటూ లేచాడు శాస్త్రి.


* * *

ఎలాగైతేనేం మిగతా పొలాన్ని కూడా తాకట్టుపెట్టి డబ్బు తీసుకురాగలిగాడు తండ్రి. కొడుకు చేతికి డబ్బిచ్చి బస్సెక్కించాడు. ఇంటి కొస్తూంటే అనిపించిందతనికి మనుషులు కొట్టుకుపోయేందుకు, పొలాలు మునిగిపోవడానికి ఒక్క గోదావరి వరదే కారణం కానక్కర్లేదనీ, మనుషుల్ని నిండా ముంచే ప్రవాహాల చాలా రకాలున్నాయని. ★

"హెర్క్యులిస్ దృఢత్వానికి కారణం ఏమిటి?

అందులోవున్న 778 భాగాలన్నింటి గురించి మేము ఎంతో శ్రద్ధ తీసుకోవడమే"

శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం, సీనియర్ ఇంజనీర్
(ప్రోడక్ట్ డిజైన్ & టెస్టింగ్),
టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా, మద్రాసు-600 053



సైకిళ్ళ గురించి పూర్తిగా తెలిసినవారిని అడగండి — ఏ. సుబ్రహ్మణ్యం వంటి వారిని. సైకిళ్ళ గురించి ఎప్పుడూ ఆలోచనలలో నిమగ్నమయివుండేవారిని. సైకిళ్ళే వారి ప్రపంచం.

హెర్క్యులిస్ గురించి ఉత్తమమయిన విషయాలెన్నో వారు మీకు చెప్తారు. భారతదేశంలో అది ఉత్తమమైన సైకిల్ కావడానికి కారణాలు చెప్తారు : తయారు చేసే విధానాలు, అందులో వున్న 778 భాగాలు, (ఔను, 778 భాగాలు వున్నాయి !) పరీక్షలు, నాణ్యత గురించి తీసుకునే శ్రద్ధ.

హెర్క్యులిస్: పరీక్షించడంలోనూ, నాణ్యతా విధానాలు అమలు పెట్టడంలోనూ పూర్తి శ్రద్ధ తీసుకుంటారు.


ప్రతి హెర్క్యులిస్‌కి ముడిపదార్థాలని పరీక్షించడంతో సహా 67 పరీక్షలు విడిగా చేస్తారు.

ప్రతి బ్యాచ్ నుంచి ఒక హెర్క్యులిస్‌ని తీసుకుని చిత్రహింస' పరీక్ష చేస్తారు— అంటే ఒక వారం రోజులు విరామం లేకుండా తిరిగేటట్లు చూడడం !

రిమ్ములు, ట్యూబ్‌లు మరియు టైర్లు డన్‌లప్ నుంచే కొంటారు. (టిఐ సైకిల్స్ శ్రేష్ఠమయినవాటినుంచే కొంటుంది.)

మీ హెర్క్యులిస్: సులభంగా ప్రయాణం చేయడానికి వీలుగా ప్రత్యేకమైన బాల్ బేరింగ్‌లు

రెండు పూర్తి వరసల హై-క్రోమ్ స్టీల్ బాల్స్ సులభంగా ప్రయాణం చేయడానికి వీలుగా వుంటుంది. మరియు ఎక్కువ బరువులు తీసుకువెళ్ళేటప్పుడు సులభమయిన ఫ్రీ-వీలింగ్‌కి తోడ్పడతాయి. హెర్క్యులిస్ బాడీ హై-బేకెడ్ ఎనామల్ మరియు హెవీ క్రోమియమ్ ప్లేటింగ్‌లతో తుది మెరుగులు యివ్వబడింది. ఫలితం : మీ హెర్క్యులిస్ సైకిల్ తన అందమయిన అకారాన్ని సంవత్సరాల తరబడి కాపాడుకుంటుంది.



హెర్క్యులిస్

IC-2236 A

స్పందన

మంథా వెంకట రమణారావు

(గత సంచిక తరువాయి)

7

వంశధారా నది అరమైలు దూరాన్నే ఉన్నా, ఆ నదిలో స్నానానికి వీలుపడేది కాదు చంపకి. నాన్న, అమ్మా వద్దనేవారు.

పెళ్లయిన కొత్తల్లో ఎప్పుడో ఓసారి నాన్న ఈతకొట్టడానికి నదికి వెళ్లేవారుట. వర్షాకాలం వడాన నీరు నిండుగా ఉండేదిట — పంచ కొస కొటన వ్రేలుకి చిక్కుకుందిట, ఈతకొడుతూ ఉండగా. మూడు మునకలు వేసేరు. మునిగి పోవల్సిందే కాని అదృష్టవశాత్తూ ఒక ఎడవ వాడు చూసి రక్షించేడు. అప్పట్నించీ ఈత అంటే భయం నాన్నకి. అందువల్ల రామాన్నీ, శ్రీనునీ, తననీ నదిలోకి స్నానానికి వెళ్లనిచ్చేవారు కారు.

కాని ఎండాకాలంలో నది ఎండకట్టిపోయేది. తాగేనీరు, ఇసుకలో చలమలు తవ్వి, పట్టుకొచ్చేవారు.

వేసంగి శెలవలవడం వల్ల అన్నలు వాళ్ల స్నేహితులతో తిరిగి తిరిగి మధ్యాహ్నం వేళకి నది చేరుకొనేవారు.

వారితో తిరగనిచ్చిన నాడు చంప కూడా అమ్మతో చెప్పి, వెళ్లేది. ఓ తువ్వాలు కట్టుకొని నీటిలోకి దిగేది. నీరు నడుము వరకూ వచ్చేది. ఆ నీటిలో అలా ఎప్పటికీ ఉండిపోతే ఎంత బాగుణ్ణు! అనుకునేది.

ఊళ్లోని పిల్లకాయలందరూ తరలివచ్చి ఏటి నీటిలో ఉన్నట్టు ఉండేది. వారి కేకలతోనూ, కేరింతాలతోనూ, నవ్వులతోనూ, ఆటలతోనూ, ఉదయం పదినించి, ఒంటిగంట వరకూ ఏటిఒడ్డు నీటి గాలిలో నిండిపోయేది.

ఎక్కడెక్కడివో గేదెలు వచ్చి నీటిలో పడుక్కొనేవి. వాటి బారెడేసి వీపులమీద వ్రేలెడం తిని కుర్రాళ్లు. గేదెలు మగతగా ఉన్నట్టు కళ్లు పెట్టేవి. వాటి కొమ్ములమీద కాకులు వాలేవి.

దూరంగా, మనుష్య సంచారం లేనిచోట నీటిలో ఒంటికాలుమీద చేపల కోసం జపం చేస్తూ కొంగలు.

ఎండ వేడి ... నీటి చల్లదనం —

నోటినిండా నీరు తీసుకొని 'బూ' మని తుంపర్లు వచ్చేలా వదుల్తే ఇంద్రధనస్సు ఏడు రంగులతోనూ పుట్టగా, ఏదో గర్వం!

ఇలా ఈ నీటిలో, తిండీ నిద్రా మాని ఎప్పటికీ ఉండిపోతే ఎంత బాగుణ్ణు! అనుకుంటూ ఉండగా ఒడ్డునించి పనిమనిషి కేక ... "చంపా! శ్రీనూ! రామం! అమ్మ రమ్మంటూంది!" లేదా, "అయ్య రమ్మంటున్నాడు!" అంటూ — వెళ్లక తప్పేది కాదు.

ఒక్కో కాలంలో ఒక్కో అందంతో అగపడేది వంశధార. వర్షాకాలంలో బుస్సుమని బుసలు కొడుతూ మీదకి ఎగసి వచ్చే నాగుపాములా ఉండేది!

వర్షాకాలం అయిపోగానే నది హుందాగా పారుతుంది. మరి ఇసుక తిన్నెలు అగపడవు. ఈ ఒడ్డునించి ఆ ఒడ్డువరకూ అద్దంలా నీరు. అందువల్ల వర్షాకాలం అంటే పిల్లలికి ఇష్టం లేదు. ఎక్కడ చూసినా నీరు, నీరు, నీరు! ఎప్పుడు చూసినా చిటపట చిటపట చినుకులు! ఎప్పుడూ

ఇంట్లో కూర్చోవాలి స్కూలయిపోయేక. ఇంట్లో కూచుంటే పనులు పురమాయింపులు తప్పవు. నాన్నమ్మ దగ్గర్నించి శ్రీనుగాడివరకూ అందరూ పురమాయించేవారే, చంపని!

"చంపా! ఏం చేస్తున్నావ్ తల్లీ? కాస్త పప్పు రుబ్బిపెడుదూ!"

"చంపా! పెరట్లోకి వెళ్లి కాస్త కరివేపాకు రెమ్మ తెంపిపెడుదూ!"

"కొండమ్మగారింటికి వెళ్లి మన చిన్న గళాసుతో తలకొట్టే గళాసుడు పంచదార పట్టా అమ్మా!"

ఇలా అమ్మ పనులు పురమాయింపు. పొరుగు వాళ్ల ఇంటికి వెళ్లి ఈ వస్తువులు అప్పులు తేవాలంటే మహా చెడ్డ చిరాకు వేస్తుంది చంపకి.

"పిన్నిగారూ! అమ్మేమో ఈ గళాసునిండా పంచదార ఉంటే ఇమ్మంది..."

"అయ్యో! లేదే చంపా... నిన్ననే అయిపోయిందమ్మా!" అని వాళ్లంటే, తల తీసేసినట్టుగా ఉండేది పాపం!

"పిన్నిగారూ! అమ్మేమో... కాఫీ గుండ ఈ పెద్ద చెమ్చాతో ఇమ్మంది."

"మీ ఇంటికే మా పిల్లని పంపిద్దాం అనుకుంటున్నానే చంపా!"

తను వచ్చేసరికి దినుసులు అప్పు అడగడానికే వచ్చిందని ఇరుగు పొరుగువారనుకోవడం చంపకి సుతారామూ ఇష్టంలేదు. కాని తప్పదు. నాన్న డబ్బు అప్పులు చేయడం, అమ్మ దినుసులు అప్పులు చేయడం... ఫస్టు తరవాత తీర్చడం. మళ్లా పదిహేనో తారీకునించి అప్పులకని పరుగుతియ్యడం.

జరిగినకథ : 2 చంప నాన్న కాశీపతి చాలీ చాలని జీతంతో ఆ ఇంటిని అలానే నెట్టుకొస్తున్నాడు. మధ్య తరగతి కుటుంబంలో ఉండే చికాకులు, సమస్యలు ఆ ఇంట్లోనూ వున్నాయి. చంప నాన్నమ్మకి ఓపిక ఉన్నంత కాలమూ చాకిరీ చేయించుకొన్న కొడుకులూ, కూతుళ్ళూ ఆమెకు ఓపిక తగ్గడంతో ఆమెను పోషించటానికి వంతులు పడ్డారు. చంప మామ అవధానివల్ల నాన్నకి ఏర్పడ్డ చిలుము గొట్టం అలవాటుతో అమ్మా, నాన్నల మధ్య వాదోపవాదాలు చెలరేగేవి. చంప అన్న రామంని కాలేజీలో చేర్పడానికి అమ్మ గాజులు అమ్మక తప్పలేదు. ఖర్చులు పెరగడంతో నాన్న సిగిరెట్లు మానివేయగా చంప బాధపడుతుంది.

ఇంక రామం, శ్రీనూ తనకి పనులు పురమాయించడం సరేసరి. నా కంపాస్ బాక్స్ పట్టా! ఈ పెన్సిల్ చెక్కు. నా లెక్కల పుస్తకం అగపట్టం లేదు, ఎక్కడుందో వెతికిపెట్టు... అంటూ — "ఒరే అన్నా! నాకు టయిము లేదు! నువ్వే వెతుక్కో!" అనగానే... "ఓహో! అలాగా! అయితే ఇంక నువ్వు మాతో తిరగక్కర్లేదు — ఇవాళ సాయంత్రం మామిడి తోటకు వెళ్తున్నాం! నిన్ను తీసుకెళ్లం!" అంటూ బెదిరింపు! వాళ్లు చెప్పే పనులన్నీ చెయ్యవల్సిందే.

రామం కాలేజీలో చేరిపోయేక వాడి అథారిటీ ఒకటి ఎక్కువయిపోయింది. కసరడం, కోపగించుకోటం ప్రారంభించేడు! శ్రీనుగాడికి కూడా పనులు పురమాయిస్తున్నాడు!

అయితే, చంప దీనికో మందు కనిపెట్టింది. వీళ్లు పురమాయించే పనులు ఎగవెయ్యాలంటే, క్లాసు పుస్తకాలు ముందు పడేసుకొని, "నేను చదువుకుంటున్నా!... లెక్కలు హోమ్ వర్క్ చేసుకుంటున్నా!" అంటూ సాకు చెప్పేది.

అప్పుడు నాన్నమ్మ... "అమ్మ నీ చదువు బంగారంగానూ! ఎప్పట్నించే తల్లీ చదువుమీద నీకింత శ్రద్ధ?" అంటూ సంబరపడేది. మనవరాలు బుద్ధిగా చదివేసుకుంటోందంటే ఆనందం నాన్నమ్మకి!

వర్షాలు జోరుగా పడ్డప్పుడు ఇల్లు కారేది. ఈ ఇల్లు స్వంతమే కాబట్టి ఎవరినీ తప్పు పట్టడానికి వీలులేకపోయేది. "ఆ పెంకులేవో తిరగేయించ రాదుటండీ?" అని అమ్మ అనేది నానుస్తూ, భయం భయంగా.

డబ్బుకి సంబంధించిన ఏ విషయం నాన్నతో మాటాడాలన్నా అమ్మకి భయమే!

"పెంకులు తిరగవేయించటం అంటే మాటలనుకున్నావేమిటే? రెండొందలన్నా పట్టుకొండే అవుతుందా? ఈ వర్షాకాలం అయిపోనీ చూద్దాం!" అంటారు. వర్షాకాలం అయిపోగానే మరి పెంకులు తిరగేయించటం ప్రశ్నే రాదు! ఆ సంగతి మూల పడుతుంది. మరెన్నో అవసరాలు, మా గురించి డబ్బు చూసిపెట్టండి అంటూ పోటీ పడి ముందుకొస్తాయి.

జూలై, ఆగస్టు నెలలవేసరికి అందరికీ బెంగే! పిల్లలందరికీ స్కూలు ఫీజులు, క్లాసు పుస్తకాలు కొనడం. తెల్లకాగితాలు, ఎక్సర్‌సైజు పుస్తకాలు కొనడం... వీటన్నింటికీ డబ్బు కావాలి.

"నాకు ఆరో నంబరు బైండు ఎక్సర్‌సైజు పుస్తకాలు నాలుగు... నాలుగో నంబరువి పది..." అంటూ ఓ పెద్ద లిస్టు ఇచ్చేవాడు రామం. అవి కాక వాడి టెక్స్టు పుస్తకాలు. ఇంక, కాలేజీలో చేరేక సరేసరి.

ఇంక శ్రీను! నేనేం తక్కువ తిన్నాన అంటూ... అన్నకేం కొంటే, తనకీ అవే కొనమంటూ —

టెక్స్టు పుస్తకాల సంగతొచ్చేసరికి ఇంట్లో గొడవ! నాన్నేమో, పై క్లాసులకి వెళ్లిన కుర్రాళ్ల సెకెండ్‌హేండ్ పుస్తకాలు కొనమనేవారు. కాని ఎవ్వరికీ పాత టెక్స్టు పుస్తకాలు తెచ్చుకొనే ఇష్టం ఉండేది కాదు.

''నాన్నా! ఆ పుస్తకాలన్నీ చిరిగిపోయి... చింకిరి బింకిరి అయిపోయి ఉంటాయి!'' ''మాకు ఇంగ్లీషూ, తెలుగూ మారిపోయేయి!'' అంటూ అన్నలు అనగానే తనూ వంత పాడేది. అన్నల మాటలు చెల్లేవి కాని, తన మాటలు చెల్లేవి కావు. తనకి ఉడుకుమోత్తనం వచ్చేది.

కొత్త పుస్తకాలయితే ఎంచక్కని కొత్త వాసన వేస్తాయి! కొత్త పుస్తకం కొనగానే, పుస్తకం విప్పి కాగితం వాసన చూడ్డం చంప కెంతో ఆనందం! తరవాత, తన స్వంత దస్తూరీతో 'చంపాకుమారి' అంటూ కుద్దురంగా పై అట్టమీద రాసుకొనేది చంప కోసం కొత్త పుస్తకాలు కొనడం టెక్స్టు పుస్తకాలు మారితేనే జరిగేది. హిస్టరీ, జాగ్రఫీ, లెక్కలు, సైన్సు. ఇవన్నీ తనకి పాత పుస్తకాలే! రామం... శ్రీనూల పుస్తకాలని అమ్మ జాగర్తగా దాచిపెట్టేది తనకోసం ఆ పుస్తకాలు కావిడి పెట్టెలోంచి తీసి అమ్మ తనకి ఇవ్వగానే తనకి ఏడుపొచ్చేది

''నాకీ పాత పుస్తకాలొద్దు!'' అంటూ బుంగమూతి పెట్టి ఏడవగానే నాన్న వచ్చి, భుజం తట్టి, ''అలాగే నమ్మా! కొత్త పుస్తకాలు కొంటాను కాని, ముందు క్లాసులు మొదలవనీ!'' అనేవారు దానికి మరి అపీల్ లేదు! క్లాసులు మొదలవగానే, కొత్త పుస్తకాలు కొనాలన్న సంగతి మరెవరికీ గుర్తురాదు. క్లాసు నోట్సు రాసుకునే సరికే సరి, టయిమయిపోయేది!

అప్పుడప్పుడు కొత్త పుస్తకాలూ, కొత్త కంపాస్ బాక్సూ, పెన్సిల్సూ దొంగతనం అయి పోయేవి క్లాసుల్లో. క్లాసు డెస్కులో ఈ పుస్తకాలు పెట్టుకొని, క్లాసులేని గంటలో ఆడుకొనివస్తే, పుస్తకం మాయం! అలానే వర్షాకాలంలో గొడుగులు పోయేవి.

ఓ సారి చంపా కంపాస్ బాక్స్ పోయింది. కొత్త కంపాస్ బాక్సు! నాన్నమీద ఒత్తిడి తెచ్చి మరీ కొనిపించింది కొని నెలరోజులైనా కాలేదు. చిన్న క్లాసులు కాబట్టి ఆడా, మగా పక్క పక్కనే కూర్చొనేవారు హిస్టరీ మాష్టరు రాలేదారోజు. అందుకా పీరియడు సెలవు, మరో మాష్టారికి తీరిక లేకపోవడం వల్ల. చంపా, తక్కిన పిల్లలతో ఆడు కుందుకి ఆటల మైదానంలోకి పోయింది. డెస్కులో పుస్తకాలూ, కంపాస్ బాక్సూ పెట్టుకుంది తరవాత లెక్కల క్లాసు. తీరా తిరిగివచ్చి చూసు కొనేసరికి కంపాస్ బాక్సు లేదు.

''మాష్టారూ! నా కంపాస్ బాక్స్పోయింది! ఈ పెట్టెలో దాచుకుని ఆడుకుందుకి వెళ్లి వచ్చేసరికి, కనిపించడంలేదు!'' అని చెప్పింది, లేచి నిల్చొని ఏడుపు ముఖంతో —

మాష్టారు, ''సైలెన్స్!'' అంటూ పేక బెత్తంతో టేబుల్మీద రెండుసార్లు కొట్టి, ''ఒరే! చంపా కంపాస్ పెట్టె పోయింది ఎవరు తీసేరో సరదాకి తీసి ఉంటారు! వెంటనే ఇచ్చే యండి!'' అన్నారు

పిల్లలందరూ, ''మేం తియ్యలేదు మాష్టారూ!'' అన్నారు

''ఒరే! అబద్ధం ఆడకండి! ఎవరూ తియ్య పోతే ఎలా పోయింది? మానిటర్! అంద డెస్కులూ చెక్ చెయ్యి!''


అప్పుడో కుర్రాడు లేచినిల్చొని, ''మాష్టారూ చంపా కంపాస్ బాక్సు అప్పారావ్ తీసేడు!'' అన్నాడు

వెంటనే అప్పారావు లేచి, ''నేను తియ్యలేదు సార్!'' అన్నాడు

మాష్టారు అప్పారావ్ డెస్కు దగ్గరికి వెళ్లి తనిఖీ చేసేరు కంపాస్ దొరకలేదు. అప్పారా లాగు మీదికెత్తి చూసేరు నిక్కరు బొజ్జ లందు కడుపు దగ్గర దాచేడు

అంతే! ఈ చెంపా, ఆ చెంపా వాయకొట్టేరు ఆ కంపాస్ తెచ్చి తనకిచ్చేరు శిక్షగా పేకబెత్తంత అప్పారావు చేతిమీద ఆరు కట్స్ కొట్టేరు ''గెట

[38 వ పేజీ చూడండి]





'అల్లరి బావ'లో కృష్ణ, జయమాలిని



'పార్వతీ ...

స్వర్గంలో నలభీమ కవిత్వం

చిదానందం (పొట్టి ప్రసాద్) కవి కావలసిన వాడు కాస్తలో తప్పిపోయి, పొట్టకూటి కోసం చక్రపాణి (నాగభూషణం) ఇంట్లో వంటవాడుగా చేరాడు. షడ్రసోపేతమైన వంటకాలతోపాటు తరచు నవరసభరితమైన కవిత్వాన్నీ ఒలకబోస్తూంటాడు...

"చిదంబరం, ఏమిటి ఈ పూట టిఫిన్ ?" అని చక్రపాణి అడిగితే —

"నేతిలో వేయించాను బ్రెడ్డు,
ఉడికించి తెచ్చాను గుడ్డు," అన్నాడు.

వెంటనే సుమ (జయమధ) విసుగ్గా "పిడాక బిడ్డు," అంటూ అంత్యప్రాస కలిపింది.

"అమ్మా, వేడి వేడిగా తింటేనే అందం —
వేడి చల్లారితే పోతుంది చందం," అన్నాడు చిదానందం.

"ఎవడి పిచ్చి వాడికానందం," అంటూ చక్రపాణి తనుకూడా అందుకున్నాడు.

ఇంతలో హైద్రాబాద్ నుంచి ఊడిపడ్డ హనుమంతు (ధూళిపాళ) "ఏమోయ్, చిదానందం! నా కేం పెడతావు తిండి ?" అంటే —

"ఇక్కడున్నవి చూస్తున్నారు కదండీ ?
ఇంకా కావాలంటే చెప్పండి
అర్జంటుగా తెస్తాను వండి," అన్నాడు చిదానందం.

దాంతో హనుమంతుకు కూడా కవిత్వం సోకింది. "నువ్వు తెచ్చేలోగా వండి... నా పేగులయి పోతాయి పిండి," అని విట్టూర్చాడు.

సుమ దిగాలుగా కూర్చొని ఉండడం చూసి, "ఏమ్మా, వంట్లో బాగోలేదా ?" అని చక్రపాణి అడిగితే, చిదానందం తన ధోరణిలో "అక్కగారు వెళ్లారు ఊరు...చెల్లిగారికి తగ్గిందిజోరు," అన్నాడు.

"అబ్బా! అవుతావా నీ దోరు ?" [illegible] అంది సుమ.


అక్క కోసం బెంగెట్టుకున్న సుమను హైద్రాబాద్‌కు పంపించాడు చక్రపాణి. దాంతో ఇల్లు చిన్నబోతే, ఆయన ఖిన్నుడయ్యాడు. అది గుర్తించి చిదానందం —

"ఎందుకయ్యగారూ చింత ?
చిన్నమ్మగారి గురించేనా అంతా ?" అన్నాడు. అవునన్నట్లు చక్రపాణి తల ఊపేసరికి —

"తమ కెందుకయ్యా బెంగ ?
నర్దుకుపోతారు ఏదో రకంగా ?" అంటూ చిదానందం నచ్చజెప్పేలోగా పోస్ట్‌మాన్ వచ్చి, ఒక కవర్ ఇచ్చేసి వెళ్లిపోయాడు.

"మాటలోనే వచ్చింది జాబు.
అదే చెప్తుంది మీకు జవాబు," అన్నాడు చిదానందం పరమానందంతో.

-జి.వి





''బంగారు బావ'లో శ్రీదేవి

''కులాసాగా అందర్నీ నవ్వించే సన్నివేశాలిలాంటి ఎన్నో ఉన్నాయి ఈ చిత్రంలో,'' అన్నారు డైరెక్టర్ దుర్గా నాగేశ్వరరావు. సుప్రసిద్ధ తమిళ పత్రికా కర్తలు మణియన్, విద్వాన్ లక్ష్మణన్ నిర్మించిన ఉదయం ప్రొడక్షన్స్ ''స్వర్గం'' చిత్రంలో చంద్రమోహన్, జయసుధ, సత్యనారాయణ, ఎస్. వరలక్ష్మి, నాగభూషణం, ధూళిపాళ, హేమసుందర్, అరుణ్ కుమార్, పి. ఆర్. వరలక్ష్మి, జి. వి. జి., శ్రీలక్ష్మి, పొట్టిప్రసాద్, బేబీ వరలక్ష్మి వగైరా నటవర్గం... రాజశ్రీ, చక్రవర్తి, కె. ఎస్. హరి, భాస్కరరాజు, బాలు, దశరథరామిరెడ్డి ప్రభృతి సాంకేతికవర్గం. నవంబర్ విడుదల.

రాణీకాసుల రంగమ్మ

''అక్టోబర్ 14 నుంచి 23 వరకు, నవంబర్ 12 నుంచి 22 వరకు, డిసెంబర్ 17 నుంచి 31 వరకు జరిగే మూడు షెడ్యూల్స్‌తో చిత్రం పూర్తవుతుంది,'' అన్నారు టి. ఎల్. వి. ప్రసాద్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారయ్యే ''రాణీకాసుల రంగమ్మ''లో శ్రీదేవి, చిరంజీవి, నూతన్‌ప్రసాద్, జగ్గయ్య, అల్లు రామలింగయ్య, సారథి, రాళ్ళపల్లి ప్రభృతి నటవర్గం. దాసం గోపాలకృష్ణ, చక్రవర్తి, వేటూరి, దేవరాజ్, తోట, కణ్ణన్ వగైరా సాంకేతికవర్గం కృషి చేస్తున్నారు.

దాసరి కథ, స్క్రీన్‌ప్లేకు దుర్గా దర్శకత్వం

''సీతాలు'' చిత్రానికి బదులుగా జయసుధ, మురళీమోహన్, మోహన్‌బాబు ప్రభృతి నటవర్గంతో మరో విమాత్నమైన, విశిష్టమైన ఇతివృత్తాన్ని నిర్మించడానికి నిశ్చయించినట్లు మణియన్ ఫిలిమ్స్ అధినేతలు మణియన్, విద్వాన్ లక్ష్మణన్ తెలియజేశారు. ఈ నిర్మాతలే ఉదయం ప్రొడక్షన్స్ పతాకంలో నిర్మించిన ''స్వర్గం'' (నవంబర్ విడుదల) చిత్రానికి పని చేసిన సాంకేతిక బృందమే ఈ కొత్త చిత్రానికి కూడా పనిచేస్తుంది. ''ఈ చిత్రం షూటింగ్ నవంబర్‌లో ప్రారంభమై, జనవరికి పూర్తవుతుంది,'' అన్నారు డైరెక్టర్ దుర్గా నాగేశ్వరరావు.

దాసరి రచన, దర్శకత్వ పర్యవేక్షణలో మరో చిత్రం

కోనై చెషియన్ నిర్మించే ''చందమామ'' చిత్రం కాక దాసరి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు పర్యవేక్షణలో రేలంగి నరసింహారావు దర్శకత్వం వహించే మరో చిత్రం రాజలక్ష్మి కంబైన్స్ వారిది. ''మా పెళ్ళిగోల చిత్రం త్వరలో విడుదలవుతుంది. దీనికి పనిచేసిన టెక్నీషియన్‌లే మా కొత్త చిత్రానికి కూడా పనిచేస్తారు,'' అన్నారు నిర్మాత యు. ఎస్. ఆర్. మోహనరావు.

సినిమా

పెళ్ళిగోలలో పిచ్చిమేళం

చంటిబాబు (నూతన్‌ప్రసాద్)కి దారిలో చలికి వణికిపోతూన్న ఓ బిచ్చగాడు కనిపించాడు. "ఒరే, బిచ్చగాడా! పాపం, నువ్వు చలికి వణికిపోతున్నావు. నీకు ఏమి ఇవ్వనురా నేను ? ఆఁ... నా గుడ్డలిస్తాను. వేసుకుంటావా ?" అంటూ కోటు విప్పాడు.

బిచ్చగాడు విస్తుపోయాడు. "బాబూ, అదేంటి ? తమ ఒంటిమీద గుడ్డలిచ్చెయ్యడానికి తమరేమైనా పిచ్చోరా, బాబ్గా ?"

"దానం చెయ్యకపోతేనేమో—పిసినారీ అంటారు. కాస్త పెద్ద దానం చేస్తే, పిచ్చోడంటారు. ఏం లోకంరా ఇది — ఎరక్కపోయి పుట్టాను! అంటే, అన్నావులే... నా మాటంటే మాటే! నీ బట్టలు నా కివ్వు. నా బట్టలు నువ్వు తీసుకో," అంటూ బలవంతం చేశాడు చంటిబాబు. ఇద్దరూ బట్టలు మార్చుకున్నాక "ఒరేయ్, నువ్విప్పుడు బిచ్చగాడిలా లేవురా. బిచ్చగాళ్ళ సంఘానికి అధ్యక్షుడిలా ఉన్నావు. ఎంచక్కా ముద్దొస్తున్నావు! వస్తా!" అంటూ చంటిబాబు తిన్నగా వెళ్ళి కోనేరు మెట్లవద్ద కూర్చొని, అమాంతంగా ఏడుపు లంకించుకున్నాడు.

ఆ దారంట వచ్చిన సరోజ (రాజ్యలక్ష్మి) "ఏయ్, ఎందుకలా ఉత్తపుణ్యానికి ఏడుస్తున్నావ్ — ఎవరో చచ్చిపోయినట్టు ?" అంది.

"నిన్ను చూసి నేనెందుకు ఏడుస్తాను ? నా ఏడుపు నేనేడ్చుకుంటున్నాను... ఇంకాస్సేపట్లో ఈ కోనేరు బుస్‌మని పొంగి, వరదలొచ్చి ఈ ఊరినే ముంచేస్తది. అప్పుడీ ఊళ్ళో జనమంతా చచ్చిపోతారు. అర్థమైందా ? నేను పిచ్చివాడిననా నీ అనుమానం?"

"అనుమానమేమీ లేదు. నమ్మకంగానే ఉంది. లేకపోతే, దేవుడి కోనేరు పొంగడమేమిటి ?"

"దేవుడి గుళ్ళో దొంగతనాలే జరగ్గాలేంది — కోనేరు పొంగటంలో ఆశ్చర్యమేముంది ?... చూడు, పిల్లా..."

"ఏయ్ ! పిల్లా జెల్లా అన్నావంటే — జెల్ల తింటావ్, జాగ్రత్త ! పిచ్చిమేళం, ఏడ్పు మొహం," అని విసుక్కుంటూ సరోజ వెళ్ళిపోయింది.

మళ్ళీ చంటిబాబు ఆరున్నొక్క రాగం ఆలపించసాగాడు.

రాజ్యలక్ష్మి కంబైన్స్ "పెళ్ళిగోల" చిత్రంలో నూతన్‌ప్రసాద్ పాత్ర గురించి వివరిస్తూ, డైరెక్టర్ కట్టా సుబ్బారావు "శుభాన్ని అశుభంగానూ, లేనిది ఉన్నట్టుగానూ ఊహించుకుని బాధపడే మనస్తత్వం గల చంటిబాబు జమీందారు పురుషోత్తమరావు ఏకైక పుత్రుడు. విష్ణుమూర్తి ఇంట్లో పెళ్ళి చూపులకు సమయానికి వెళ్ళలేకపోతాడు.



'ఇంద్రుడు—చంద్రుడు'లో జయమాలిని

ఆ సమయానికి అనుకోకుండా అక్కడ చేరిన శేఖర్ అనే యువకుడ్ని చంటిబాబనుకొని లోపలికి తీసుకుపోతారు. బిచ్చగాడి దుస్తుల్లో ఆలస్యంగా వచ్చిన చంటిబాబును పిచ్చివాడనుకొని బయటకు గెంటేస్తారు గూర్ఖాలు. ఈ తప్పుల తమాషాలో కథ ఎన్నో మలుపులు తిరుగుతుంది. శేఖర్ చెల్లెలు సరోజే చివరికి చంటిబాబును మార్చగలుగుతుంది," అన్నారు. యు. ఎస్. ఆర్. మోహనరావు నిర్మించిన ఈ చిత్రం నవంబర్ విడుదల.

పులిబిడ్డ చిత్రీకరణ ముగింపు


"కృష్ణంరాజు బాక్సర్‌గా ఒక వెరైటీ పాత్రలో కనిపిస్తారు," అన్నారు డైరెక్టర్ వి. మధుసూదనరావు. "సావిత్రిగారి అస్వస్థతవల్ల ఆమె స్థానే అంజలీదేవిని బుక్ చేశాం. అంచేత కొన్ని సీన్‌లు రీషూట్ చేయడం వల్ల షూటింగ్ కార్యక్రమంలో కొంత జాప్యం జరిగింది. నవంబర్ 1 నుంచి 3 వరకు కాశీలో కృష్ణంరాజు, అంజలీదేవిపై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించడంతో షూటింగ్ ముగిసినట్లే. నవంబర్‌లోనే విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు నిర్మాత నాచు శేషగిరిరావు. హేరంబ చిత్రమందిర్ వారి ఈ చిత్రంలో శ్రీదేవి నాయిక. సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, భీమరాజు, సిలోన్ మనోహర్ ఇతర పాత్రధారులు. డి. వి. నరసరాజు, చక్రవర్తి, వేటూరి, వి. ఎస్. ఆర్. స్వామి, భాస్కరరాజు, డి. వెంకటరత్నం తెరవెనుక కృషి చేశారు.

అత్తాకోడళ్ళుగా భానుమతి, శ్రీదేవి

కృష్ణతో కట్టా సుబ్బారావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో వీరయ్యచౌదరి, సోమిశెట్టి సుబ్బారావు నిర్మించే రాధాకృష్ణా క్రియేషన్స్ "గడసరి అత్త సొగసరి కోడలు" చిత్రం షూటింగ్ అక్టోబర్ 20న వాహినీ స్టూడియోలో ప్రారంభమైంది. "చాలా కాలం తర్వాత ఇతర కంపెనీ చిత్రంలో నటిస్తున్నాను," అన్నారు భానుమతి. ఇతర ముఖ్య పాత్రలను నూతన్‌ప్రసాద్, నాగభూషణం, రమాప్రభ, మమత, రాజసులోచన నిర్వహిస్తున్నారు. పినిశెట్టి, సత్యం, పుష్పాల గోపీకృష్ణ, కొండవనేని రామలింగేశ్వరరావు, వీరప్ప, హరిప్రసాదరావు తెరవెనుక కృషి చేస్తున్నారు.

శారదబాబు

దొరై దర్శకత్వంలో పి. రావ్, ఎం. ఎస్. హనీఫ్ నిర్మించే శ్రీ వరలక్ష్మీనారాయణ పిక్చర్స్ వారి పై చిత్రంలో శరత్‌బాబు, విక్రమ్, రాజన్‌బాబు, సీమ, జయమాలిని, మీరా, వనిత, సుంకరలక్ష్మి, పండరీబాయి పాత్రధారులు. హీరో క్రికెట్ క్రీడాకారుడవడంవల్ల గవాస్కర్, కపిల్‌దేవ్, విశ్వనాథ్‌లు ఈ చిత్రంలో కనిపిస్తారు. వీటూరి మాటలు, పాటలు రాశారు. శంకర్ — గణేశ్, కృష్ణప్రసాద్ సంగీతం, వి. రంగ ఛాయ, వెల్లస్వామి కూర్పు, ప్రకాశంపంతులు సారథ్యం, పాతూరి మధు, యు. మల్లిబాబు నిర్మాణతలో జి. వి. రాయుడు సమర్పిస్తారీ చిత్రాన్ని.


విశ్వవిఖ్యాత నటసార్వభౌమ
డా॥ యన్.టి. రామారావు నటించిన
శ్రీ అన్నపూర్ణ ఇంటర్ నేషనల్
దాసరి నారాయణరావు
సర్దార్ పాపారాయుడు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: క్రాంతికుమార్
సంగీతం: చక్రవర్తి
కెమెరా: ఎస్. వెంకటరత్నం
THARAKAPRABHU ADS.

తారాజువ్వలు

స్లో మోషన్

"అయ్యబాబోయ్! ఏమిటి, డైరెక్టర్ గారూ! ఇంత ఎత్తున ఉన్న ఈ డాబామీది నుంచి నేను దూకితే, రివ్వున కిందికి వచ్చి పడతాను. నా కాళ్ళు విరగవూ?"

"ఈ షాట్‌ను స్లొమోషన్‌లో తీస్తున్నాను లెండి."

కుటుంబగాథా చిత్రం

"ఏమిటయ్యా! ఈ ఊళ్ళో ఒకటే బోర్ కొడుతోందన్నావు. ఇక్కడ మంచి సినిమా ఏది ఉందని అడిగి తెలుసుకొని మరీ బయలుదేరి వెళ్ళావు. అప్పుడే తిరిగొచ్చేశావేం?"

"తీరా థియేటర్ దగ్గరికి వెళ్ళేసరికి 'ఇది కుటుంబ సమేతంగా చూడవలసిన చిత్రం' అన్న పోస్టర్ కనిపించిందక్కడ. నిజమేనేమో — ఈ పిక్చర్ మా ఊరికొచ్చినప్పుడు మా ఫామిలీతో వెళ్ళి చూడొచ్చులే—అనుకొని, తిరిగొచ్చేశాను."

నవనాగరీకమైన పెళ్ళిచూపులు

"మా అమ్మాయి రతిలా ఉంటుంది."

"మా అబ్బాయి శోభన్‌లా ఉంటాడు ... ఇంతకీ, మీ అమ్మాయి ఏమైనా పాడగలదా — లేకపోతే, ఆమెతోపాటు ప్లేబాక్ పాడడానికి మరెవరైనా అమ్మాయిని కూడ తీసుకొస్తారా?"

"నాకూ ఓ సందేహం కలుగుతోంది. పెళ్ళిచూపులకు మీ అబ్బాయి రాగలడా — లేక, అతనికి డూప్‌గా ఇంకెవరైనా అబ్బాయిని తీసుకొస్తారా?"

ప్రకటనల ప్రభావం

"ఏమిటి, ఈ మధ్య ఈ థియేటర్‌లో వెండితెర తెల్లగా, శుభ్రంగా తళతళలాడుతూందే?"

"ఇటీవల డిటెర్జెంట్ సోప్ అడ్వర్టయిజ్‌మెంట్లు ఎక్కువగా చూపిస్తున్నారు కదూ? అందుకని."

మలుపు కోసం


"హీరో హీరోయిన్‌లు గుట్టుగా గుళ్ళో పెళ్ళి చేసుకొని, కారులో బయలుదేరి వస్తూంటారా? హఠాత్తుగా దారిలో ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ కనిపిస్తాడు."


"అతగాడెందుకండీ, కవిగారూ?"

"కథ మలుపు తిప్పడానికి."

వృత్తిపట్ల శ్రద్ధ

"అమ్మా, రేపు ఉదయం ఏడుగంటలకల్లా క్లయ్‌మాక్స్ సీన్ తీస్తానన్నారు డైరెక్టర్‌గారు. హీరో, నేను పాల్గొనే ఇంపార్టెంట్ సీన్ అది. అంచేత, త్వరగా పడుకుంటాను. మరచిపోకుండా — రేపు ఉదయం కరెక్ట్‌గా ఎనిమిది గంటలకల్లా నన్ను నిద్ర లేపాలి సుమా!"




PRABHU CHITRA
ప్రభు చిత్ర
ప్రేమ తరంగాలు
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: చక్రవర్తి
నిర్మాత M.V.H.రాయపరాజు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం S.P.చిట్టిబాబు
ఆంధ్ర:విజయా డిస్ట్రిబ్యూటర్స్. సీడెడ్:వీనస్ మూవీస్. నైజాం:S.N.A.P. మైసూర్:గీతాంజలి స్క్రీన్ ఎంటర్‌టైనర్స్· చిత్తూరు: భారతీ ఫిలింస్

సినిమా



'పులిబిడ్డ'లో కృష్ణంరాజు, శ్రీదేవి

ఎమ్మెల్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో లవ్‌బర్డ్స్

"మూడు పాటలతో ఇంతవరకు ఆరు రీళ్ళు తయారయ్యాయి. అక్టోబర్ 17 నుంచి మూడవ షెడ్యూల్ మద్రాసు దగ్గరుండే పోరూరులో ప్రారంభమైంది. నవంబర్ 3తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు బాపు శిష్యుడు ఎమ్మెల్. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎస్. వెంకట్రావు నిర్మించే శ్రీ రత్నా ఇంటర్నేషనల్ "లవ్ బర్డ్స్" చిత్రంలో కుమార్‌బాబు–సువర్ణ, హరిప్రసాద్ – గీత ప్రేమపక్షుల జంటలు. పి.ఎల్. నారాయణ, విజయ్‌బాబు, రాళ్ళపల్లి, కె. వి. చలం, ముక్కామల, హరిప్రసాదరావు, ఎస్. వరలక్ష్మి, పి. ఆర్. వరలక్ష్మి, నిర్మల, విజయవాణి, సుమంగళి తక్కిన పాత్రధారులు. తోటకూర ఆశాలత నవలకు శ్రీరమణ మాటలు రాశారు. పుహళేంది సంగీతం, ఉదయరాజ్ ఛాయ, ఆత్మా కూర్పు, భాస్కరరాజు శిల్పం, రణధీర్ నృత్యాలు, శ్రీనివాసరెడ్డి సహ దర్శకత్వం, హూస్సేన్ నిర్వహణ తెరవెనుక హంగులు.

రచయిత జి. కె. మూర్తి దర్శకత్వంలో

"అక్టోబర్ 19న భాగ్యనగర్ స్టూడియోలో షూటింగ్ మొదలైంది. 26 వరకు హైదరాబాద్ పరిసరాలలో కూడా తొలి షెడ్యూల్ జరిగింది. డిసెంబర్‌లో గూడూరువద్ద జరిగే లాంగ్ షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు జి. కె. మూర్తి. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో మెహబూబ్ జానీ నిర్మించే కల్పనా ఆర్ట్ పిక్చర్స్ తొలి చిత్రంలో మురళీమోహన్, నరసింహరాజు, రంజన్‌బాబు, దీప, వై. విజయ, కొత్త నటుడు గిరిధర్ (ఈయన హైదరాబాద్‌లో లాయర్) నటిస్తున్నారు. ఎస్. రాజేశ్వరరావు సంగీతం, సాయిప్రసాద్ ఛాయ, సి. హెచ్. సుబ్బారావు కూర్పు, పి. బి. రెడ్డి శిల్పం, చంద్ర సహకార దర్శకత్వం, మాంధాత నిర్మాణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఆత్రేయ విరమణ !

"నేను త్వరలో రిటైరవబోతున్నాను. తెలుసా ?" అన్నారు ఆత్రేయ. "ఇదివరకటికన్నా ఇప్పుడు చాలా బిజీగా ఉన్నారు కదా ? అప్పుడే తొందరేమొచ్చింది ?" అన్నా. "ఇలా బాగా బిజీగా ఉన్నప్పుడే వృత్తి విరమణ గురించి ప్రకటించడం మంచిది. పిక్చర్లు కాస్త తగ్గినప్పుడు ప్రకటిస్తే, స్టంట్ కింద భావించవచ్చు కొందరు. అదేకదా లోకరీతి... నాటక రంగానికి మళ్ళీ సేవ చేయాలని పించింది. అందుకే ఈ నిర్ణయానికి వచ్చాను," అన్నారాయన నవ్వుతూ. "మీరు సినిమా రంగాన్ని వదలాలనుకున్నా – సినిమా రంగం మిమ్మల్ని వదిలేస్తే కదా ?" అన్నాను నేనూ నవ్వుతూ. ★

'అమృత కలశం'లో ఒక సన్నివేశం






మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
దేశమంతటా నాగరిక యువతులు కోరి ధరించేది ఐటెక్స్ తిలకం నారీమణుల వృష్ప విధానాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో దొరుకుచున్నవి. శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు ఐటెక్స్ తిలకం చర్మానికి ఎటువంటి హానియూ కలుగజేయదు
ఐటెక్స్ 38 సంవత్సరములుగ మీ నమ్మకానికి పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
అరవింద్ లాబొరేటరీస్ మద్రాసు 600033
EYETEX
EYETEX

ఔట్ ఫ్రమ్ ది క్లాస్!" అన్నారు. అప్పారావు తల వంచుకు వెళ్లిపోయేడు.

"అప్పారావ్ కంపాస్ దొంగ! బజారుకెళ్తే మిఠాయి దొంగ!" అంటూ కుర్రాళ్లు ఉడికించేరు మర్నాడు. అప్పారావు వాళ్లని వెంటపెట్టగా అందకుండా పరుగున పారిపోయేరు

వారం రోజులయిపోయాక, ఒక సాయంత్రం అప్పారావు, తను కంపాస్ దొంగతనం చేసినట్టు మాష్టారికి అప్పజెప్పిన కుర్రాడ్ని పట్టుకున్నాడు. ఇద్దరూ కలియపడ్డారు స్కూలు ఆవరణలోనే.

ఒకరి జుత్తు ఒకరు పట్టుకుని, నేలమీద, గడ్డిలో కుమ్ములాడుకుంటూ సంకుల సమరం చేస్తున్నారు. వాళ్ల పుస్తకాలు పక్కన పడి వున్నాయి. వారి కళ్లలోంచి ఒకరిమీద ఒకరికి ద్వేషం, కసి, కోపం!

అప్పారావు, రెండో కుర్రాడి కన్నా ఒడ్డూ పొడూగూ ఉన్నవాడవడాన, ఆ కుర్రాడ్ని నేలకి నొక్కిపెట్టి కొడుతున్నాడు. ఇద్దరూ ఒకర్నొకరు తిట్టుకుంటున్నారు. నువ్వు దొంగవంటే, నువ్వు దొంగవనుకుంటున్నారు. తక్కిన కుర్రాళ్లంతా జరిగేది వినోదంగా గమనిస్తున్నారు.

ఆ క్షణం వారిద్దరిలో ప్రజ్వరిల్లే ద్వేషం, కోపం, ఒకర్నొకరు చంపుదాం అన్నంత ప్రచండంగా ఉంది.

చంపా కూడా ఆ గుంపులో నిల్చుంది. తన కంపాస్ పెట్టె ఉదంతంమ్మీద వీరిద్దరూ ఇలా ఒకరి నొకరు హింసించుకోడం ఆమెకెంతో బాధ వేసింది. కాని వారి మధ్యకు వెళ్లి విడిపించగలదా? తక్కిన అందరూ చూస్తూ నిల్చున్నారేం కలుగ జేసుకోకుండా?

అప్పుడు, స్కూల్ వరండామీద డ్రిల్ మాష్టారు కనిపించగా, పరుగున చంపా వెళ్లి, "మాష్టారూ! అప్పారావూ, జోగారావు ఒకర్నొకరు తన్నుకుంటున్నారు. విడిపించండి మాష్టారూ!" అంది, ఒగరుస్తూ.

డ్రిల్ మాష్టారు ఎప్పుడూ కాకీ నిక్కరూ, టక్ చేసిన కాకీ షర్టు, ముణుకుల వరకూ కాకీ సాక్స్‌తో బూట్లతో ఉంటారు అతని జేబులో ఒక విజిలుంటుంది ఆయన పిల్లలచేత డ్రిల్ చేయించడమే కాక, స్కూల్ వదిలేక ప్లే గ్రౌండ్‌లో పిల్లలచేత ఆటలాడించడం అతని డ్యూటీ. కోట రామ్మూర్తి గుండెలమీదకి ఏనుగుని ఎక్కించు కున్నట్టు తనూ ఎక్కించుకోగలనని చెప్తాడు. ఒక కన్ను పువ్వు వెయ్యడం-వల్ల సరిగా అగపడదు. ఎప్పుడూ సరదాగా నవ్వుతూ, నవ్విస్తూ, పిల్లలచేత ఆటలాడిస్తూ ఉంటాడు.

డ్రిల్ మాష్టారు పరుగున వెళ్లి విషిల్ కొట్టేరు. "ఒరే అప్పిగా! ఒరే జోగా! టేంద్రా! ఓవర్! ఇద్దరూ గెలిచేరు! గెటప్!" అంటూ మరో విషిలు.

డ్రిల్ మాష్టారు విషిల్ వేసేసరికి ఇద్దరూ ఒకర్నొకరు వదిలేసి లేచిపోయేరు.

"ఎందుకురా కుస్తీ?" ఇద్దరి భుజాలూ పట్టుకొని, ఇద్దరి మధ్యా నిలబడి అడిగేరు మాష్టారు.

స్పందన

[28 వ పేజీ తరువాయి]

అప్పారావు ఒగరుస్తూ చెప్పేడు... "నన్ను కే. డీ అన్నాడండి మాష్టారూ! వీడే పెద్ద కే. డీ సార్! మా అమ్మ చెప్పిందండీ వీడి నాన్నే పెద్ద కే. డీ గాడని! మందని చెప్పి నీళ్ల పోసి డోసుకి ఎనిమిదణాలు గుంజుతాడని!"

డ్రిల్ మాష్టారు ఇద్దర్నీ సమాధాన పరిచేరు. సరదా కబుర్లు చెప్పి వారి కోపాన్ని తగ్గించి "షేక్‌హేండ్స్ లైక్ గుడ్ బాయిస్! ఒరే అప్పా! ఎవడన్నా నిన్ను కే. డీ అంటే చెప్పరా! నాడి తాట ఒలిచేస్తాను! సరదాకి ఆడపిల్లని ఏడిపిద్దామని కంపాస్ తీసేవు... తప్పేముంది? ఆ లెక్కల మాష్టారికి బుద్ధిలేదు! పిల్లల్తో ఎలా ప్రవర్తించడమో తెలీదు...! చంపా! ఇలా రా! అప్పారావు నీ కంపాస్ దొంగలాడలేదని చెప్పు!" అన్నారు డ్రిల్ మాష్టారు—

చంపా సిగ్గుపడుతూ ముందుకు వెళ్లి... "అప్పారావు నా కంపాస్ దొంగలాడలేదు!" అంటూ చెప్పింది. ఆ మాటలంటున్నప్పుడు తనకన్న నాలుగేళ్లు పెద్దా, ఆరంగుళాలు ఎక్కువ ఎత్తూ ఉన్న అప్పారావుకేసి చూడలేకపోయింది. అప్పారావు ప్రతి క్లాసులోనూ ఒక ఏడాది ఉండిపోతూ ఉండడం వల్ల, చంపా అతడ్నీ క్లాసులో కలుసుకోగలిగింది.

చంపా ఆ మాటలన్నాక మగబ్బాయిలంతా కేకలేసుకుంటూ వెళ్లిపోయేరు.

8

ఈ సంఘటన గురించి సాయంత్రం నాన్నతో చెప్పింది చంపా.

నాన్న నవ్వకుండా, సీరియస్‌గా ముఖం పెట్టి విన్నారు. కంపాస్ బాక్స్ కథ రెండు రోజుల క్రితమే అతడికి తెలుసు. ఇదిలా జరుగుతుందని కూడా తెలిసినట్టు విచారంగా తల ఊచేరు. "వెరీ సేడ్! వెరీ సేడ్!" అన్నారు.

"ఏమిటి నాన్నా వెరీ సేడ్?" రామం అడిగేడు. రామం అప్పుడింకా ఆరో ఫారంలో ఉన్నాడు హైస్కూల్లో. స్కూలు గంట కొట్టగానే రామం, శ్రీనూ ఇంటికి పోతారు. చంపా కోసం ఆగరు.

"లేత వయసప్పుడు ఆ మనసుమీద దొంగ అన్న ముద్ర పడడం చాలా విచారకరమైన సంగతి! ఆ చిన్న వయసులో నీ వస్తువా, నా వస్తువా అన్న భేదం ఉండదు పిల్లల దృష్టిలో! నేను కొనలేనప్పుడు, నీ దగ్గర వస్తువు నా కవసరం పడ్డప్పుడు తీసుకోడంలో తప్పు కనిపించదు. నా చిన్నప్పుడు అమ్మ, అంటే మీ నాన్నమ్మ పోపుల పెట్టెలో దాచిన డబ్బుల్లోంచి కాణీ, పరకా మెల్లిగా తీసేసి కరకజ్జం ఉండలు కొనుక్కొనేవాడ్ని! మీరు నన్ను దొంగ అనగలరా?"

"అది వేరు నాన్నా!" శ్రీను.

"ఏదీ వేరు కాదురా! సరేకాని చంపా! అప్పారావ్‌ని రేపు సాయంత్రం ఓసారి మనింటికి పిలు...! నేను రమ్మన్నానను!"

"తంతానేమోనని భయపడి, రాడు నాన్నా!"

"ఓ పని చెయ్యి! 'అప్పారావ్! రేపు నా పుట్టిన రోజు... మా ఇంటికి టీ తాగడానికి రా!' అని పిలు..." అన్నారు నాన్న.

"ఎల్లుండి నా పుట్టినరోజు నాన్నా?" చంపా ఎగిరి గంతులు వేసింది.

"అలా పిలవకపోతే అప్పారావు రాడు కదా?"

"అంతేనా!" చంపా నిరుత్సాహం.

మర్నాడు స్కూలుకి వెళ్లేక, అప్పారావుకి ఎలా చెప్పటం అన్నది సమస్య.

స్కూలు వదిలేసేరు. పిల్లలందరూ ఎవరి మానాన వాళ్లు వెళ్లిపోతున్నప్పుడు అప్పారావు వెనకే వెళ్లి... "అప్పారావ్!" అంటూ మెల్లిగా పిలిచింది.

ఉలికిపడి వెనుదిరిగేడు అప్పారావు. మాసిపోయిన లాల్చీ, నిక్కరు. లాల్చీకి బొత్తాములు లేవు. ముఖం పీకుకపోయినట్టుంది. కళ్లలో ఏదో విచారానికి తోడుగా ఎవరిమీదో కోపం...

"ఏమన్నా పోయిందా?" విసురుగా అడిగేడు.

చంపా చాలా బాధపడింది. "రేపు సాయంత్రం మా ఇంటికి రా అప్పారావ్!"

ఆశ్చర్యం... అనుమానం... "ఎందుకు? తన్నిస్తావా?"

"రేపు నా పుట్టిన రోజు... అందుకు!" కళ్లలో అభ్యర్థన.

మరోసారి ఆశ్చర్యపోయేడు. చంపా వాళ్ల ఇంటిలో పుట్టిన రోజు పండగలు చేసుకోరని తెలుసునేమో.

"రేపు పుట్టేవా? పుడతావా?" చిరునవ్వుతో అడిగేడు—

"రేపు నాకు పదకొండు వెళ్లి, పన్నెండు వస్తాయి!"

"ఎక్కడికి వెళ్లేయి? ఎక్కడ్నించొస్తాయి?"

"కాకినాడ వెళ్లేయి... సామర్లకోటనించొస్తాయి!"

"ఎప్పుడు వెళ్లేయి? ఎప్పుడొస్తాయి?"

"ఇవాళ వెళ్లేయి... రేపొస్తాయి! నువ్వొస్తావా?"

"రాను!" అంటూ పరుగున పోయేడు—

చంపా నిరుత్సాహపడింది కాని... రానన్న అప్పారావు మర్నాడు సాయంత్రం వచ్చేడు.

ఉన్న బట్టల్లో మంచివి ఉతుక్కు తొడుక్కున్నాడు. ఇస్త్రీ కాలేదు బట్టలు. కాళ్లకి చెప్పులు లేవు. ముఖం కడుక్కొని, జుత్తు మెరిసేలా దువ్వుకున్నాడు. పేదరికాన్ని సాధ్యమయినంత వరకూ కప్పి పుచ్చుదామని ప్రయత్నించేడు.

చంపా పుట్టినరోజు పండక్కి తనొక్కడే ఆహుతుడవడం గమనించి ఆశ్చర్యపోయేడు.

"రా అప్పారావ్! రా!" అంటూ ఆదర పూర్వకంగా నాన్న ఆహ్వానించేరు.

అప్పారావ్ ఓ చిన్న కాగితం కవర్ వంటిది పట్టుకొచ్చేడు... "అమ్మ దీన్ని చంపాకి ఇమ్మన్న దండి!" అంటూ సిగ్గుపడుతూ ఆ కవర్ నాన్న కిచ్చేడు. బంకతో అంటించేసి ఉంది కవరు.

"ఏముంది చెప్మా ఇందులో?" అని చంపా ఆలోచించింది— ఆ కవర్‌ని నాన్న తనకివ్వగా చంపా అందుకుంది.

"థాంక్స్ చెప్పు!" అన్నారు నాన్న.

"థాంక్స్ అప్పారావ్!" అంది చంపా.

ఇసుక మైదానాలు. అలల నురగలు. మృదుమధుర సాగర స్వర సమ్మేళనం.



భారత దేశపు కోస్తా ప్రాంతం వెంబడే, తళతళ మెరిసే ముత్యాల హారంలా, సువిశాల సైకతములు_బీచిలు అనేకం శోభాయమానముగా వెలుగొందుతూ ఉంటాయి.

ఏ ముత్యపు అందం ఆ ముత్యానిదే అలాగే ఈ బీచిలకుకూడా దేని అంతం దానిదే. ఏ రెండూ సరిగ్గా ఒక్కలాగే ఉండవు.

మీరు వేడుక కోసం, ఉత్సాహ సమయాలకోసం అక్కడకు రావచ్చు. కొత్త మిత్రులను కలుసుకొనవచ్చు. లేదా హాయిగా ఏకాంతంగా విశ్రాంతి తీసుకోవచ్చు.

సముద్రతీరంలో సూర్యరశ్మిలో స్నానం చేయవచ్చు, నౌకా విహారాలు జరపవచ్చు. అలల పాల నురుగులతో ఆడుకోవచ్చు. సముద్రంలో ఈదవచ్చు...కాదంటారా, ఊరకనే పరిసరాలను పరికిస్తూ కాలం గడిపివేయవచ్చు.

సముద్ర తీరంలో విశ్రాంతిగా గడపటం విషయములో మీ భావాలు ఏవైనాసరే, వీటికి అనువైన విశ్రాంతి కేంద్రం దొరుకుతుంది. నిర్మలమైన నిశ్శబ్దమైన, అనూహ్యమైన ప్రకృతి రమణీయత.

పశ్చిమంలో సాగరతీర దివ్య భావన

గోవా. కేలన్‌గుటె. డోనా పౌలా. గేస్పర్ డియాస్.. వందకి పైగా కిలోమీటర్ల పొడవున వ్యాపించివున్న బీచిలు. లాటిన్ ఆధ్యాత్మిక చింతనా భావం ఎల్లెడలా గోచరిస్తుంది. ముద్దుగొలిపే ప్లాజాలలో, ధవళకాంతితో వెలిగే చర్చిలలో, చిన్న చిన్న నత్రవులలో నిత్యోల్లాసంగా కనబడే అక్కడి ప్రజల హృదయాలలో.

బొంబాయి. సూర్యకాంతిలో నిగనిగ మెరిసే సువిశాలమైన ఇసుక మైదానం. జుహు, వెర్సోవా, మార్వే...లయబద్ధమయిన నగర పరిసరాలలో సముద్రతీర విశ్రాంతి దినాలు.

దక్షిణంలో కొబ్బరి తోపుల భూతల స్వర్గాలు

కోవళం. సుడులు తిరిగే నురగ వెల్లువల నిరంతర లయవిన్యాసం. అనంతమైన నీలాకాశంపై కొబ్బరి ఆకులు అనూహ్యమైన అల్లికలు అల్లుతాయి.

జాలరుల జనపదాలు తెలుసుకోండి. జాలరితో బాటు అతని పడవలో ఒళ్లు గగుర్పొడిచే సాగర యాత్ర చేయండి. నురగల సముద్ర కెరటాలను ఈదండి. పడవల్లో తిరగండి. అదీ కాదంటారా, తెల్లటి ఇసుకపై హాయిగా వెల్లిగిలా పడుకుని, నిమలిత నేత్రాలతో సాగర సంగీతాన్ని ఆలకించండి.

మహాబలిపురం. సముద్ర తీరపు ఈ మహోత్కృష్టమయిన రాతి దేవాలయాలను, సాగరుడు తన కెరటాలతో నిరంతరం పునీతంచేస్తు ఉంటాడు. అచంచలమైన భక్తిభావానికి ప్రతీక.

కోవెలాంగ్. మద్రాసునుంచి మహాబలిపురం వెళ్ళే దారిలో ఉంది. ఒకప్పుడు బెస్త గ్రామం. ఈనాడు అందమైన విశ్రాంతి కేంద్రం.

మెరీనా. ప్రపంచంలో అతి పొడవైన బీచిలలో రెండవది మద్రాసులోనే ఉంది.

తూర్పున ఇసుక, సూర్యరశ్మి ఏకాంతం

పూరి. పవిత్ర పుణ్య క్షేత్రమైన బీచి విశ్రాంతి కేంద్రం. ప్రపంచంలో అత్యంత సుందరమైన సహజ బీచిలలో ఒకటి.

సముద్రతటి గోపాలపూర్. ప్రశాంతమైన, ఏకాంత ప్రదేశం. అరుణోదయ వేళ జాలరుల శ్రావ్య గీతాలను ఆలకించండి. నీలి నీలాల సాగరంలో ఈదండి. మరొకరి ప్రమేయము లేకుండా హాయిగా విశ్రాంతి తీసుకోండి.

దీఘా. పశ్చిమ బెంగాల్‌లోని అందమయిన బీచిగల పట్టణం. కలకత్తాకు దక్షిణంగా సుమారు 250 కిలోమీటర్ల దూరంలో ఉంది.

మీరు కోరుకునే విధంగా సముద్రతీరంలో విశ్రాంతిగా గడిపేందుకు విచ్చేయండి. అక్కడకు వచ్చాకా మీరు మీ విశ్రాంతి గడువును పొడిగించుకునేలా చేసే ఎన్నో ఆనందాలు.



మీరు ఎక్కడ ఉన్నా సరే, ఇండియన్ ఎయిర్‌లైన్స్ సర్వీసులు మీకు అతి సులభంగా లభిస్తాయి. 69 కేంద్రాలకు అతి త్వరితంగా, అన్ని సదుపాయాలతో మిమ్మల్ని తన విమానాలలో చేరవేస్తుంది. కొద్ది గంటలలోనే మిమ్మల్ని మీ గమ్యానికి చేరుస్తాం.

అతి దగ్గరలో ఉన్న మా కార్యాలయాన్ని లేదా మీ ట్రావెల్ ఏజెంట్‌ని కలుసుకోండి. మీ విశ్రాంతి కార్యక్రమాన్ని ఈరోజే నిర్ధారించుకోండి.



పలు ప్రదేశాలకు IA ద్వారా ప్రయాణం చేయండి

ఇండియన్ ఎయిర్‌లైన్స్

దక్షిణ ఆసియాలో అతి పెద్ద ప్రాంతీయ విమానయాన సంస్థ

సాగరతీర సంగీతలహరి

CAS-IA-595-1 TEL

స్పందన

నిజమైన పుట్టిన రోజునాడు తమ ఇంట ఏనాడూ పార్టీ జరగడం కాని ఎవరన్నా బహుమతులివ్వడం కాని జరగలేదు. కాని ఇవాళ, పుట్టినరోజు కాని పుట్టినరోజునాడు, తన కంపాస్ బాక్స్ లాగేసిన అప్పారావే చిన్న తాయిలం తెచ్చి ఇచ్చేడు. చంపకి ఒక పక్క ఆనందం, మరో పక్క విచారం — పాపం ఏం కొన్నాడో? అప్పారావ్ దగ్గర డబ్బు లెక్కడివి?

అప్పారావుతో నాన్న కబుర్లు ప్రారంభించేరు. స్కూలు సంగతులు, చదువు గురించి అడిగేరు.

రామం, తన చెల్లిలి క్లాస్‌మేట్‌ని తెలిగ్గా చూసేడు.

ఇంతలో అమ్మ, చంపని లోనికి పిలిచింది. చంపలోనికి వెళ్లి ప్లేట్లతో టిఫిన్ తెచ్చింది. చేగోడీలూ, మినపసున్ని. అమ్మమ్మ చేసింది వీటిని రెండురోజుల క్రితం. "పుట్టినరోజని చెప్పి ఇవి పెడితే ఎలా నాన్నా?" అని చంప ఉదయం నన్నని అడిగింది — ఇప్పుడు స్వీట్లూ, హాట్లూ స్పెషల్‌గా చేయించాలంటే, పదిరూపాయల ఖర్చని చంపకి తెలుసు. నాన్న దగ్గర డబ్బులేదనీ తెలుసు.

నాన్న వేదాంతిలా చిరునవ్వు నవ్వారు—సిగరెట్టు తీసి ముట్టించి, "మనసు ముఖ్యం చంపా!" అన్నారు! ఆ మాటకు ఏం జవాబు చెప్పగలదు చంప.

పాపం అప్పారావు చేగోడీలతో కుస్తీపట్టేడు. మినపసున్ని తినడానికి ప్రయత్నించేడు, నాన్న ఎదురుగా కూర్చొని ప్రశ్నలకి జవాబిస్తూ.

మెల్లిగా అప్పారావు ఇంటి సంగతులు అడిగేరు నాన్న.

అప్పారావు తండ్రి ఓ మోటార్ గేరేజ్‌లో మెకానిక్కు. అతగాడికి అప్పారావు తల్లే కాక మరో పెళ్లాముంది. ఆవిడ మరో ఇంట్లో ఉంటోంది. అతడికి తాగడం అలవాటు రోజూ. ఇప్పుడు తమని సరిగ్గా చూడ్డం మానీసేడు.

అప్పారావు తరవాత ఒక తమ్ముడు, ఒక చెల్లెలు.

"అయ్య యిచ్చే డబ్బు చాల్దంట. ఆ యిచ్చే డబ్బన్నా సరిగా యియ్యడు. తాగొచ్చి మాంసం కూరొండి పెట్టమంటాడు. అమ్మ యెక్కడ్నించండి ఒండిపెడద్ది? పైసలేవీ? లేదంటే కేకలేసి అమ్మని తంతాడు. మా యింటికి వారంకో రోజో రెండ్రోజులో ఒస్తాడు. తక్కిన రోజులు ఆ రెండో యింటి కెళ్తాడు. అమ్మ ఆడపిల్లల స్కూల్లో ఆయాగా పని చేస్తుందండి. నేనూ స్కూలు మానీసి పనిలో చేరుతానండి వచ్చే యేడు..."

తన మనసులో పేరుకపోయి బరువెక్కిన ఆలోచనలని నాన్న ముందు అప్పారావు బయట పెట్టేడు. ఆ సంగతులు చెప్తున్నప్పుడు అప్పారావుకి ఎవరిమీదా కోపం కాని, తనమీద జాలికాని గొంతులో ధ్వనించలేదు. ఇవన్నీ ప్రతిచోటా జరుగుతున్న సంగతుల్లాగే చెప్పేడు.

"చదువు మానీకు! మెట్రిక్ పాసయితే మంచిది!" నాన్న అన్నారు.

"అయ్య ఒప్పుకోడం లేదండి. మెట్రిక్ పాసయినా ఏం ఉద్యోగం దొరికిపోద్ది? అంటాడయ్య! తన దగ్గరే గేరేజ్‌లో హెల్పర్‌గా ఉంచుకొని మెకానిక్ పని నేర్పుతానన్నాడండి అయ్య!"

"అంటే, మీ అయ్య మిమ్మల్ని పూర్తిగా వదిలిపెట్టలేదన్న మాట."

"లేదండి బాబూ! నే అంటే అయ్య కిష్టమండి. నాకు పని దొరుకుతే అమ్మకి కష్టం తగ్గుద్దండి."

అప్పారావు ఇచ్చిన ప్రెజెంటు విప్పింది చంప. అది ఆంజనేయుడు రాముడు, సీత పాదాల దగ్గర ఉన్న అందమైన రంగుల పటం. అప్పారావు అమ్మ తనకోసం పంపిందా? ఎంతో సంతోషమయింది చంపాకి.

"అమ్మకి రాముడంటే యిష్టమండి... రోజూ పూజ చేస్తుందండి..." ఈ బహుమతి చంపాకి ఇష్టమౌతుందా లేదా అని ఆమెకేసి చూసేడు.

"దీనికి అద్దం కట్టించి దేవుడి గదిలో పెడదాం!" అన్నారు నాన్న. ఆ మాటలకి అప్పారావు ముఖం వెలిగిపోయింది ఆనందంతో.

ఇంత మంచి అప్పారావు తన కంపాస్ పెట్టె ఎందుకు తీసేడా అని అనుమానం వచ్చింది చంపాకి. అప్పారావ్ వెళ్లిపోయేక నాన్నని అడిగింది తన సందేహానికి జవాబు.

"నువ్వే అప్పారావనుకో — కంపాస్ పెట్టె కొనడానికి డబ్బులు ఉండవు. అది కొనకపోతే లెక్కల మాష్టారిచేత రోజూ మొట్టికాయలు తినాలి. ఏం చేస్తావ్? అప్పారావు చేసిన పనే చేస్తావ్! అప్పారావ్‌కి తను చేసిన పని దొంగతనం అనిపించ లేదు. ఒక ఆపదనించి తప్పించుకుందుకి చేసిన ఉపాయం అది అతడి దృష్టిలో ... పక్క ఇంటి వాళ్ల చెట్టు జాంకాయలు నువ్వూ అన్నా ఎన్నిసార్లు తెంపి తినీలేదు? అది మరి దొంగతనం కాదా?"

"అయితే అప్పారావు చేసిన పని తప్పు కాదంటావ్?" రామం అడిగేడు.

"తప్పుకాదని అనడంలేదు—అతడికా సమయాన ఆ ఒత్తిడిబట్టి, అవసరాన్నిబట్టి తప్పు అనిపించ లేదు!" నాన్న అన్నారు.

"అయితే నాన్నా ... ముష్టివాళ్లు ఇంత మందున్నారు — వాళ్లు దొంగతనం చెయ్యక ముష్టెందుకెత్తుకుంటున్నారు?" శ్రీను అడిగేడు.

"ముష్టెత్తుకోడం సులభం కాబట్టి ..." నాన్న నవ్వేరు ... "ముష్టివాడన్న ముద్రపడిపోయేక మరి వాడు కష్టపడి పని చెయ్యడం అంటూ ఉండదు — దొంగ మారి మంచిగా కష్టపడి బతికే వాడిగా అయ్యే అవకాశం ఉంది. కాని ముష్టివాడు మాత్రం మారడు ... ఎందుకంటే ముష్టివాడ్ని మనం స్వీకరిస్తున్నాం ... జాలిపడి ముష్టి వేస్తున్నాం ..."

(ఇంకా ఉంది)

బొమ్మల మహాభారతం — భారత యుద్ధం — మందపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



ధర్మపథం

నేటి మానవత

— బులుసు వెంకటరమణయ్య

మన పూర్వీకులు ఏ పని చేసినా జన సామాన్యాన్ని దృష్టిలో పెట్టుకోకుండా, స్వార్థం కోసమే ప్రయత్నించడం జరిగేదనీ, అది అనాగరిక పద్ధతి అనీ యిప్పటి వారిలో చాలామంది అనుకుంటారు. సర్వసమతను, మానవతను దృష్టిలో పెట్టుకొని అందరి క్షేమం కోసం పాటుపడడం ధర్మమని, అలా లేనపుడు మానవత్వం కాక మానవునిలో పశుత్వమే వ్యక్తమవుతుందని వారు భావిస్తున్నారు.

ఈ కాలంలో మానవుని ప్రతిభ అనేక విధాలుగా వ్యక్తమవుతున్నది. ఎన్నో కొత్త విషయాలను శాస్త్రజ్ఞులు కనిపెడుతున్నారు. మానవుని బుద్ధికి అతీతమైనది లేదని తోస్తున్నది. అయినా— నేటి మానవునికి వెనకటి మానవున కున్నంత రక్షణకాని, సుఖంకాని లేకుండాపోతున్నది. ధనిక, దరిద్రులకు మధ్య ఉన్న భేదం అధికమవుతున్నదేకాని తగ్గలేదు. ఇప్పటివారు అనుకొంటున్నసమత, మానవత ప్రబోధాలలో మాత్రం నిలిచిపోయాయి. వీటిని కోరుతున్న ఉదారులయినా వాటిని ఆచరణలో పెడుతున్నట్లు కనబడడం లేదు.

విశ్వశాంతికోసం బలహీనదేశాల సహాయం నిమిత్తం ఒకమూల గట్టి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నా, మరొకవైపు పరస్పర ద్వేషాలు ప్రబలుతూనే వున్నాయి. ఉదార హృదయుల ప్రబోధం వల్ల ఎక్కువ ప్రయోజనం కలగడం లేదు. ఏదో ఒకచోట నిరంతరం యుద్ధాలు సాగుతునే ఉన్నవి. పాలకుల పరస్పర ద్వేషం వల్ల అమాయకులైన ప్రజలే చాలా కష్టపడుతున్నారు. లెక్కలేని జనుల ప్రాణాలు వీటికి బలి అవుతున్నవి. ప్రజలను హింసించి, వారి నివాసాలనూ, జీవనమార్గాలనూ ధ్వంసంచేసి,వారిమూలంగా ప్రభుత్వానికి ఒత్తిడి కలిగించి, దానిని లొంగ తీసుకోవడమే అధునాతన రాజ్యతంత్రంగా కానవస్తున్నది. ఇది నాగరిక లక్షణం కాదు.

మానవత, నాగరికత లోపించినదనుకునే పూర్వకాలంలో యుద్ధాల మూలంగా ప్రజలకు బాధ ఉండేది కాదు. పరస్పర విజిగీషులైన పాలకులు గ్రామాలకూ, నగరాలకూ చాలా దూరంగా యుద్ధరంగాన్ని నిర్ణయించుకుని అక్కడే తమ బలా బలాలను నిర్ణయించుకునేవారు. శత్రు పట్టణాలనూ, గ్రామాలనూ కొల్లగొట్టడం— విదేశీయులు మన దేశంలో ప్రవేశించిన తర్వాతనే ప్రారంభమయింది. ఇప్పటి మానవతా వాదులు ఈ అంశాన్ని గ్రహించి ఉండవలసినది !

ప్రపంచంలో ప్రశాంతిని కోరుతూనే శక్తిమంతాలైన దేశాలు వివిధ మారణాయుధాలను తయారు చేస్తూనే ఉన్నవి. ఇతర దేశాలకు సప్లయి చేస్తూనే ఉన్నవి. ప్రపంచ శాంతిని మనసారా కోరినట్లయితే ఆయుధోత్పత్తికి బదులుగా ఆహారోత్పత్తి ఎక్కువగా జరగవలసి ఉన్నది. యుద్ధ దాహం ఉన్నవారు తమవల్ల యితర దేశాల ప్రజలకే కాకుండా తమ ప్రజలకు కూడా ఎంతో హాని కలుగుతుందనే సంగతిని గ్రహించాలి.

అమాయకులైన ప్రజల ప్రాణాలు తియ్యడం నాగరిక లక్షణంకాదు. మానవత్వం ప్రదర్శించడానికి అసురత్వాన్ని పూర్తిగా విసర్జించాలి.

"చిట్టితండ్రీ, మేము నీకంటే ముందే టిక్కెట్లు కొన్నాం. బెంగపడకు. మేము కూడా వస్తాం" అంటూ పరిగెత్తుకొని వెళ్ళారు అంతా !

చంద్రం దీప కోసం చూసాడు. దీప చంద్రం కోసం ఇటు, అటు చూస్తోంది. దూరంగా నుంచుని చూస్తుంటే దీప చెక్కిన శిల్పంలా అందంగా వుంది. ఆరోగ్యంగా, ఆనందంగా వున్న ఆమె మొఖంలో అమాయకత్వం నింపుకున్న ఆ కళ్ళు ఎంతో నేర్పుగా చెక్కిన శిల్పి నైపుణ్యం కన్పరిచేలా వున్నాయి. చిగురాకుల్లాంటి విరిసి పెదాలు, కొనదీరిన ముక్కు ఆమె అందానికి పై మెరుగులు దిద్దినట్లున్నాయి! దీప ఎప్పుడు జడ వేసుకోదు. పొట్టిగావున్న ఆమె వెంట్రుకలలా ఎప్పుడు గాలిలో నాట్యం చేయాల్సిందే! ఆమె కట్టుకున్న ఆరంజి పింక్ అమెరికన్ షిఫాన్ మెత్తగా ఆమె లావణ్యాన్ని కప్పలేకపోతోంది !

"హాయ్ చంద్రా ! కమాన్ మై బాయ్" అంటూ ఫ్రెండ్స్ అరుపులు విన్పించి చంద్రం

ప్రేమ తీర్థం

(18 వ పేజీ తరువాయి)

ఉలిక్కిపడి గబగబ ముందుకు పరిగెత్తుతూ "దీపా ! పద వ్యాన్ స్టార్టయింది" అంటూ ముందుకు లాగాడు దీపని. దీప అర్థంగానట్లు అయోమయంగా చంద్రం వెంట పరుగెత్తింది.

చంద్రం తన స్నేహితుల మధ్యలో కూర్చోక తప్పలేదు. దీప మాత్రం ఒక్కతే ముందర కూర్చుంది. ఆ వ్యాన్ అంతా తన మిత్ర బృందం తప్పించి ఇంకా ఎవ్వరు లేరు.

"మేరే సప్నోంకి రానీ... " వెనక నుంచి ఎవరో ఒకడు మొదలెట్టంతో మిగిలిన వాళ్ళందరు మొదలెట్టారు. చంద్రానికి ఆ వాతావరణంలో దీపతో రావటం చాలా పొరపాటు చేసానని అన్పించింది.

దీప ముందర కూర్చుని వున్న జాలపాల జుట్టుగాడు దీప వంక ఆకలిగా చూడటం చంద్రం గమనించాడు. దీప సన్నని పమిటె గాలికి ఎప్పుడో జారి వుంది. ఆమె అందమైన వక్షోజాలు ఆచ్ఛాదనం లేకుండా ఆకలి చూపులకు గురి అవుతూ వున్నాయి. దీప సీరియస్‌గా బైనాక్యులర్స్‌లో దూరంగా చూస్తూ పమిట జారిన సంగతి గమనించలేదు. చంద్రంకి ఏం చేయాలో తెలియలేదు. ఒక్కసారి ముందుకు నడిచి దీప ప్రక్కనే కూర్చున్నాడు. దీప హఠాత్తుగా చంద్రం తన దగ్గర ఎందుకొచ్చాడన్నట్టు! చూస్తూ పమిట సర్దుక్కూర్చుంది. "దీపా! అన్నట్లు వీళ్ళని నేనింత వరకు పరిచయం చేయలేదు కదూ ! ఈ వ్యాన్ లో వున్న వాళ్ళంతా నా గ్రేట్ ఫ్రండ్స్ !" అందులోని వ్యంగ్యం దీప మాత్రమే గ్రహించింది.

అంతవరకు ఎవరీ అందాల అపరంజి బొమ్మ! ఇంత ధైర్యంగా తమతో ఒంటరిగా వచ్చి కూర్చుంది అనుకుంటు వెకిలి చూపులు చూస్తున్న చంద్రం స్నేహ బృందం ఖంగారు పడ్డారు.

"ఈమె... " అంటూ చంద్రం దీపని పరిచయం చేయబోతుంటే...

"అఖ్ఖర్లేదు బ్రదర్. మాకు తెలుసు.

ప్రేమతీర్థం

మీ ప్రేమ కథ జగద్విదితమే...'' అన్నాం గుంపుగా.

''ఆస్తి పాస్తులు వదులు కొని ఆ అమ్మాయితో పాటు ఏ అడివిలోనో బతుకు తున్నాడని అనుకున్నాం. మనవాడేమంత వెర్రి వాడు కాదు. చూడరా వీనస్ బొమ్మలా వుంది. ఆస్తి యేంఖర్మ ప్రాణాలు వదలచ్చు'' అనుకుంటున్నారు ఇద్దరుముగ్గురు పెద్దగానే చంద్రం ఒకందుకు ఇదే మంచిదనుకున్నాడు. 'దీప నాకేమి కాదు అంటే' వీళ్ళు వేసే వెర్రి వేషాలకు అంతుండదు, అనుకున్నాడు. దీప ఈ గొడవ ఏం పట్టించుకోలేదు. బైనాక్యులర్స్‌లో దృష్టి నిలిపింది.

నాలుగైదు పులులు, సింహాలు కలిసి ఒక చోటే కొలువు తీర్చినట్లు కన్పించాయి. వాన్ ఏదో పరిచయమైనట్లే, చూసి చూడకుండా బద్ధకంగా పడుకున్నాయి. వాన్ చాలా దూరం లోపలికి వెళ్ళింది కాని, అక్కడ జంతువు లున్న జాడలేమి కన్పించ లేదు. దీప చేతితో వున్న బైనాక్యులర్స్ తీసి ప్రక్కనే పెట్టేసింది.

''విసుగ్గా వుందా !'' చంద్రం దీపవంక చూస్తు నవ్వుతూ అన్నాడు.

''ఇంట్రస్టింగా లేదు. చిన్నప్పుడైతే బాగా ఎంజాయ్ చేస్తాం. ఇప్పుడివన్నీ చూసే వయసు దాటింది.''

''అమ్మమ్మలా మాట్లాడకు.''

''నువ్వు తాతయ్యలా మాట్లడవూ ! ''

ఇద్దరు నవ్వేసుకున్నారు. వాన్ స్వస్థలం చేరింది. అందరూ పాలో మంటు దిగారు. తన స్నేహ బృందం దగ్గర శెలవు తీసుకున్నాడు చంద్రం. అయితే వాళ్ళంత తేలిగ్గా చంద్రాన్ని, దీపని వదల లేదు.

''మేమంతా మీకోపార్టీ ఇవ్వాలనుకుంటున్నాము. ఎప్పుడు మీకు వీలౌతుందో చెప్ప చంద్రా !'' అంటూ ఫ్రెండ్స్ అడుగుతుంటే ''తరువాత ఫోన్ చేసి చెబుతాను'' అంటూ అప్పటికి వీడ్కోలు తీసుకొని వచ్చేసారు.

''వాళ్లు మీకు చాలా క్లోజ్ ఫ్రెండ్సా!''

''ఒకవిధంగా చెప్పాలంటే పరిచయస్థులు. అంతే. స్నేహం అనే చక్కటి పదం ఉపయోగించ కూడదు. ఎందుచేతంటే వాళ్లు నా డబ్బుతోను, నా సుఖాలలోను పాలు పంచుకొనేవాళ్లే కాని ఆపదల్లో ఆదుకొనే వాళ్లు కాదు. తండ్రుల సంపదల చూసుకొని గర్వపడతూ, కాలం విలువ, డబ్బు విలువ తెలియని అమాయకులు.''

''అక్కడ కూడా అంటే స్టేట్స్‌లో కూడ ఇలాటివాళ్ళు చాలామంది కనిపిస్తారు. త్రాగుడికి, డ్రగ్స్‌కి అలవాటుపడి ఆరోగ్యాలు పాడుచేసుకోవటం. అది చూస్తుంటే నాకు, మా ఫ్రెండ్స్‌కి చాలా ఆశ్చర్యంగా వుండేది అందులో ఏం ఆనందం వుందా అని. చాలా వరకు వాళ్ళంతా డబ్బు పుష్కలంగా వున్న మిలియనియర్స్ కొడుకులే! అలా తయారైయ్యేరు. ఇండియాలో కూడ అలాంటి వాళ్ళున్నారంటే ఆశ్చర్యంగా వుంది.''

మనసు

నరలోకంలో పడ్డావని
ఇరుకులలోపడ్డావని
ఈ విశాల జగత్తులో
కాళ్ళీడ్చుకుంటూ నడవబోకు
మనసున్న నరుడు
సురునికంటె గొప్పవాడు
మనసుని పదిలపరచు
విజయాలు పూలగుత్తులుగా
నీకందుతై
ఒక్కట్లు పదులుగా మారుతై
చీకట్లు వెన్నెలౌతాయి
మనసుతో జీవించు మానవుడా
మనస్సే నీశక్తి
అది తెలుసుకొనటంలోనే ఉంది రక్తి

— జి. శ్రీశైలం

''ఎందుకు ఆశ్చర్యం. అలాంటి నాగరికత ఏ దేశం అయినా త్వరగా నేర్చుకుంటుంది. దీపా ! ఉండు టాక్సీని పిలుచుకొనివస్తాను.''

''వద్దులే, సిటీబస్‌లోనే పోదాం.''

''ఇక్కడ సిటీబస్‌లు నువ్వు ఎక్కలేవు.''

చంద్రం టాక్సీ తీసుకొచ్చేవరకు గేటు దగ్గరే నుంచుని వుంది దీప. ఇద్దరు ఇంటికొచ్చేసరికి పోర్టికోలో బ్లూ ఏంబాసిడర్‌కారు ఆగివుంది. చంద్రం టాక్సీ దిగుతుండగానే సెక్రటరీ వచ్చాడు.

''బాబు, పిల్లలను చూడటానికి వచ్చారు. వాళ్లకు నచ్చితే వీరిలో ఒకర్ని పెంచుకుంటారట.''

''ఔనుసార్. మీ బాలవిహార్ గురించి తెలిసింది. పెళ్ళిఅయి పదేళ్ళయినామాకుపిల్లలు లేరు. ఇక మాకాయోగ్యత లేదని ఈ మధ్య డాక్టర్స్ ద్వారా నిర్ధారణ అయింది. ఎవరైనా పెంచుకుందామన్న నిర్ణయానికి వచ్చాం. ఈ విషయం తెలిసిన మా బంధువులంతా మా పిల్లవాడినిస్తాం, మా పిల్లవాడినిస్తాం అంటూ మమ్మల్ని ఊదర పెడుతున్నారు.''

''మరింకేం. ఆపనే చేయచ్చు కదా.'' మధ్యలో అన్నాడు చంద్రం.

''లేదండి, మాకిద్దరికి ఇష్టం లేదు. వాళ్ళందరికి మా మీద ప్రేమ కంటే మా ఆస్తిమీద ఆరాటమే ! దానికి తోడు వాళ్ళంతా వాళ్ళ అమ్మ నాన్న మేము కాదని తెలుసుకున్నాక, వాళ్ళ వాళ్ళ మీదకే పోతుంది వారి మనసు. అందుకే అనాధ లైతే, ఎవరికీ బెంగ వుండదు. చెప్పండి మీకేమి అభ్యంతరం వుండదు కదూ!''

''ఉండదు. కాని మీరు మీ వివరాలన్నీ దాచకుండా మాకు చెప్పాలి. మా సెక్రటరీ అప్లికేషన్ ఫారమ్ ఒకటి ఇచ్చాడా!''

''ఆఁ ఆఁ రాగానే ఇచ్చారండి. అది నింపి ఇచ్చేసాను. మీకేమైనా సందేహాలుంటే అడగండి. అందుకు నాకే అభ్యంతరం లేదు.''

చంద్రం మనిషివంక పరిశీలనగాచూసాడు. నలభైఅయిదు ఏళ్ళ వయసుమధ్య వుండచ్చు. బట్టతల పడింపోయి అక్కడక్కడ జుట్టు నెరుపు కనిపిస్తోంది! మనిషి చూడటానికి సౌమ్యుడుగా వున్నాడు.

''మీరేం చేస్తున్నారు? '' చంద్రం పరధ్యానంగానే అడిగాడు.

''నాకు ఫ్యాన్సీషాపు వుంది ఆబిడ్స్‌లో ! అది గాక ఒక సైకిల్ షాపు, కొన్ని బట్టల షాపుల్లో షేర్లు వున్నాయి. అశోక్‌నగర్‌లో చిన్న మేడ వుంది. అదే నా ఆస్తి. ఆమె నా మిసెస్. మీనాక్షి. ఇటురా !''

కారుకు ఆనుకొని నిలబడ్డ ఆమె చవ్వున చంద్రం ముందుకొచ్చి చేతులు జోడించింది!

ముప్పైఏళ్ళ వయసు అటో ఇటో వుండాలి. చాలా సన్నగా వుంది. రెండు చేతులకి చెరో ఆరు బంగారుగాజులు, మెళ్లో సన్నటి చైన్‌తప్పించి మరో ఆభరణాలు ఏమీ లేవు. చంద్రం ఏమంటాడో అన్నట్లు ఆసక్తిగా చూసింది.

"మీకు ఏ వయసు పిల్లలు కావాలో? క్కడ వున్నవాళ్లు చాలవరకు పదినెలల ల్లలనుంచి, పన్నెండేళ్ల పిల్లలు."

"ఆ నిర్ణయం జరిగిపోయింది. మేము ఈ పాపని తీసుకువెళతాం. ఆడపిల్లలంటే మా మిసెస్‌కి చాలా ముద్దు" అంటూ ప్రక్కనే ఆయా చేతిలో వున్న సీతని ఎత్తుకొన్నాడు. సీతకా ఉదయం నుంచి ఒంట్లో బాగాలేదు. జలుబు, జ్వరం. మధ్యాహ్నమే బాలవిహార్‌కి ఎప్పుడూ వచ్చే డాక్టర్ సీతను చూసి మందిచ్చాడు.

(ఇంకా వుంది)

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

ప్రభాకర్ — జనగామ

స్త్రీ పాత్రలని చక్కగా చిత్రిస్తున్నారు. బాగానే ఉంది. ఒక కథలో అంటే ఏమన్నా అనుకోవచ్చు. (ఒక వ్యక్తిని తారస పడ్డం, ప్రేమ పెళ్లి...) కాని చాలా మటుకు ఏ కథలో చూసినా ఇంతే. మీరేమంటారు?

ఏ నాయిక పాత్ర చూచినా
ఏమున్నది కొత్తదనం?
నరనారీ సంరంభం
పర నారీ సంబంధం
ఒక పక్కన సెక్సులాటు
ఒక పక్కన కలల పాట
ఒక చక్కని కీచులాట
ఒక 'కిక్కున' విధుల ఆట
శ్రీకారం ప్రారంభం
చివరికి శుభాశుభ ప్రాకారం
పాఠక లేఖాలోకం హాహాకారం
'మగ రచిత' కళ్లలోన 'మిరపు' కారం
సంపాదకునికి శుభం చాలు!
పాపం! పటితలదే పరమ చావు!!

జె. ఆర్. కె. — ఆదోని

పూలైనా, ఆడపిల్ల అయినా అందంగా కని ఇస్తాయి ఎందుకోగాని.

ఎందుకేమిటి? ముప్పు కొని తెచ్చుకొందుకు!

ఎస్. కె. — పాతపూరు (అనంతపురం)

విభిన్న మనస్తత్వాలుగల మగవాళ్లకు భార్యలు అయ్యే అమాయకపు ఆడవాళ్లను చూస్తే మీకు ఏమనిపిస్తుంది?

మనస్తత్వాలు విభిన్నంగా ఉంటూనే ఏకత్వాన్ని సాధిస్తాయి, ఆత్మీయులు ఉంటే! అది ముందు తెలుసుకోవడం అవసరం. మూసలో పోసినట్టు మనస్సులు, మూసలో పోసి చేసినట్టు మనుషులు ఉంటే యీ లోకం బోరు కొట్టేస్తుంది.

ప్రియబాంధవి — రాజమండ్రి

పోలీసుల మీద కథలు వ్రాయకూడదా? ఎందుకు రాసావని అడగడం ఉంటుందా ?

రచయిత స్వేచ్ఛా జీవి. అతను నమ్మిన దాని మీద రాస్తాడు. తప్పు లేదు. రావిశాస్త్రి కథలు కొలపట్నం రామారావు కథలు, బీనారావు కథలు, పోలీసు కథలు కావా? రాయండి. ఎవరూ మిమ్మల్ని ఇలా రాసేవేం అని అడగరు.

(ఎటొచ్చీ ఫలానా వారిపై రాసేస్తే గొడవ. జాగ్రత్త పడండి చాలు)

పి. ఎస్. బి. — హైదరాబాదు

పరదాపడి నవల రాసేవారికి పబ్లిషర్ ప్రాధాన్యం యిస్తున్నాడు. ఏదో సమాజ శ్రేయస్సు కోసం రాద్దాం అనే వాళ్లని డిస్కరేజి చేస్తున్నారు, ఏది మంచి ఏది చెడు అని తెలియని వాళ్ళు.

చిత్రం! సమాజ శ్రేయస్సు దార్లు పోస్టు ల్లేసుకునేనా చెప్పొచ్చు. పరదాపడే వాడికి దారి చూస్తే మనకీ వాళ్లకీ లాభం అంటున్నారీ మధ్య పబ్లిషరయిన రొయ్యల వ్యాపారి ఒకరు. డబ్బు వాళ్లది కదా? ఏం చేస్తాం?

ఎస్. వి. ఎస్. — విజయవాడ

మరి మనం కావాలని పెంచిన మొక్కలు పెరగవా?

ఎందుకు పెరగవు? మన అవసరాలకి తగ్గట్టు పెరుగుతాయి, ఎరువేస్తే ఏపుగా, కత్తిరిస్తే షేపుగా.

డి.డి.పి., వి.వి.కె.దులియజన్ — అస్సాం

స్త్రీకితాళి అక్కర లేదన్నారని నా స్నేహితుడు చెప్పాడు. మీరు తాళి కట్టవద్దని బహిరంగంగా అన్నారన్నాడు. నిజమా! అబద్ధమా?

భార్యా భర్తల అనుబంధానికి తాళి చిహ్నం కాదు.శీలవతికి చిహ్నంమాంగల్యం ఒక్కటేనా! కాదే. ఇక తాళి కట్టవద్దు బాబోయ్ అని అరవడానికి ఛాన్సు రాలేదు నాకు. మాది మద్రాసులో స్పెషల్ మారేజెస్ ఆక్టు కింద జరిగిన తొలి వివాహం. కుల మత విచక్షణకే కాదు, ద్వితీయులకి కూడా ఛాన్సు లేని పెళ్లి! (స్పెషల్ మారేజెస్ చట్టం క్రింద పెళ్లి చేసుకో దల్చుకున్న ఇరువురికి అంతకి ముందు వివాహం అయి ఉండకూడదు. కులాంతర, మతాంతర, దేశాంతరాలతో దీనికి సంబంధం లేదు. గుళ్లో పెళ్లికేనా డోకా ఉంది కాని యీ చట్టం కింద పెళ్లి చేసుకుంటే గొడవ లేదు. అందుకే మాది ప్రేమ వివాహం! మేం రిజిష్ట్రరు మేరేజి చేసుకున్నాం అని కబుర్లు చేప్తే నవ్వొస్తుంది నాకు. అదంత సులభమని తెలుసు కనుక) ఇక తాళి అంటారా? డబ్బుంటే ఎన్ని తులాల నాంతాడు వేసుకుంటే వద్దంటుందా మెడ?!

మీ జీవితంలో అపురూపమైన సంఘటన జరిగితే తెలియ చేస్తారా?

ఏదైనా జరక్కపోతుందా అని చూస్తున్నానయ్యా. జరిగితే చెప్పకుండా ఉంటానా?!

కె. వి. జి. పి. — గజపతి నగరం

మా మేడమ్ గారికి పెళ్లయి సంవత్సరం అయినా యింకా తిలకం బొట్టు పెట్టుకుంటుంది. కామెంట్?

ఆవిడగారు ఏం బొట్టు పెట్టుకుంటే మీ కెందుకు? పాఠాలు బాగా చెప్పాలి గాని. అయితే మీకు చదువు సంగతి పట్టింపు లేదా?!

జి. వి. ఆర్. — విజయవాడ

స్వర్గం, నరకం ఎక్కడ ఉన్నాయి?
మన కొంపల్లోనే!

వై. ఆర్. ఆర్. — గడ్డంపూడి

'నా' అనువాళ్లకు దూరంఅవుతున్నాను. నమ్మిన వాళ్లకు భారం అవుతున్నాను. మరిక మీరు ఏం చేయమంటారు ?

మీకు మీరేం అవుతున్నారో కూడా కాస్త ఆలోచించడం మంచిది.

వై. ఎస్. ఎస్. ఆర్. — డోర్నకల్

సాధారణంగా కొన్ని సినిమాలలో జడ్జి పాత్ర ధారి అదే పనిగా ఎదుటి బల్ల మీద సుత్తితో కొడుతూ వుంటా డెందుకు ?

డైలాగెలాగా లేదు, కనీసం యాక్షనన్నా చేదామని!

జి. వి. ఆర్. ఎస్. సికింద్రాబాదు

ప్రతిదీ తెలిసీ— తప్పులు చేస్తాడెందుకు మనిషి?

మెదడు అర్థమైనంతగా మనిషికి గుండె అర్థం కాదండీ, ఆత్మ బోధిస్తున్నా— ఆలోచన తప్పు దారి పట్టిస్తుంది అందుకే.

ప్రశ్నావళి

డా. ఎమ్. పి. బి. అమలపాడు

రాజ్యాన్ని ఉద్ధరించాలని, ఎవరో ఏదో అన్నారని భార్యను అన్యాయం చేసిన రాముడు నేటి రాజకీయాలకు అతీతుడు కాడు కదా. అతన్ని ఎందుకు మీా ఆడవాళ్ళు పూజిస్తారు !

అలా అడవికి భార్యను పంపి యిలా మళ్ళీ యింకొకతిని పెళ్ళాడనందుకు !

భార్యలని పురిటికి పంపి మళ్ళి పెళ్ళికి సిద్ధం అయే వాళ్ళు కూడా ఉన్నారని నాకు తెలుసు.

కె. ఆర్. ఎన్. — విజయవాడ

వివాహం విద్య నాశాయు?

అంతేగా! కట్నం వచ్చేసింది కదా అని క్లాసుకి ప్రయత్నించరు!

కె. ఎస్. ఎన్. ఆర్. — పోరుమామిళ్ళ

నేను ఒక కథ రాశాను. సృష్టిలో తీయనిది. ఈ కథలో స్నేహానికి, ప్రేమకు ప్రాధాన్యం యిచ్చాను. కాని దీనిలో — రెండింటిలో దేనికి ఎక్కువ ప్రాముఖ్యత నివ్వాలి?

మీాకెందుకా కష్టం? నవల రాసేయండి. వో చక్కని ఆడ పేరు (ఏ "వరలక్ష్మి" దేవిలాగో) పెట్టుకోండి. దిన వార మాస— 'అడపాతడపా' పత్రికలలో దేనికో పంపించెయ్యండి. సీరియల్‌గా వస్తుంటే— కథనీ, తప్పులనీ పాటకులే దిద్దుతూ రాస్తారు! పాటకులుభరిస్తారు. మీారూ రచయితగా నిలబడతారు. . . (లేక పోతే ఏమిటి చొప్పదంటు ప్రశ్న. ఒక రచయిత నంటున్నవ్యక్తి రాయవలసినదేనా? ఆలోచించుకోండి)

బి. ఆర్. — విశాఖపట్నం

నా స్నేహితురాలు వాడికెందుకు బలిఅయిపోవాలి. వాడే బలి అయిపోవాలి. నా మనవి అర్థం చేసు కుంటారనుకుంటున్నాను...

సోదరీ, నీ సుదీర్ఘమైన ఉత్తరం చదివాక, ఏమనిపించిందో తెలుసా ? నీ స్నేహితురాలికి బదులు నువ్వు అనవసరంగా బాధపడిపోతున్నావని ! ఏ జీవి అయినా భరించకల్గే బాధకి, ప్రదర్శించ కల్గిన వోర్పుకి, ఒక హద్దు ఉంటుంది. అది దాటితే పిల్లి కూడా పులి అవుతుంది. దయచేసి ఆమె యుద్ధాలు ఆమెని జరపనియ్యి. నీ అవసరం వస్తే తప్పకుండా నీ దగ్గిరకి వస్తుంది. చేతనైతే — సహాయం చెయ్యి. ఈ ఉట్టిట్టి సానుభూతి ఆమెకి అనవసరం అనిపిస్తుంది.

పి. ఎస్. ఎమ్. డి. ఏ. ఆర్. కాశీబుగ్గ

ప్రతి మనిషి హృదయంలోనూ కాస్తో కూస్తో దయా ధర్మం ఉండాలి అంటాను — మరి మీారేమంటారు?

ఆ దయా ధర్మం అంటే— గుళ్ళ దగ్గిరా, గోపురాల దగ్గరా పైసా పైసాగా ముష్టి పంచడం కాదు, అంటాను. పదిమందికి ఏమీ అందని పైసా ధర్మం కంటే ఒకడికేనా కడుపు నిండా అన్నం వచ్చేలా చూడ్డం మెరుగు. ●



తలలో ముడుచుకున్నట్టే
మీ శరీరాన్ని అలంకరించుకోడానికి
రంగు రంగుల పువ్వుల గుత్తులు...

మీ శరీరాన్ని పువ్వులతో అలంకరించుకొనేందుకు ఆకర్షణీయంగా అందాలువిందే ఇంపైన పువ్వుల విన్యాసంతో క్రొత్తరకం మెట్టూర్ ప్రింటులను ప్రవేశ పెడుతున్నారు.

కని విని ఎరుగని అప్పుడే వికసించిన మనోహరమైన పువ్వులవర్ణ విలాసము పసుపుపచ్చని చామంతులు, పరవశపరచే చంపకాలు, సొగసుగా వికసించిన ఎఱ్ఱ గులాబీలు కంటికి ఇంపైన వంగపుఛాయ పువ్వులు.

కనకాంబరాలు, కాశీరత్నాలు ఇంకా ఎన్నెన్నో....

ప్రత్యేకంగా తయారైన మెట్టూర్ ప్రింటులు అలాగే ఉపయోగించవచ్చు లేకపోతే సూపర్ ఫైన్ మెట్టూర్ పాప్లిన్‌లతో జోడించి వాడుకోవచ్చు.

అంతేగాకుండా అలరించే మెట్టూర్ ప్రింటులు మరియు మెట్టూర్ పాప్లినులు ఎంతో మన్నికైనవి.... రంగు వెడనివి మా క్రొత్త క్రొత్త రకాలు ఒక్కసారి వచ్చి చూడండి.

మెట్టూర్ ప్రింటులు, పాప్లిన్‌లు

మీరు అభిమానించే
మెట్టూర్ మల్లులు, లాంగ్‌క్లాత్
తయారుచేసేవారే వీటిని తయారుచేస్తున్నారు.

OBM 6471 TG

హైదరాబాద్ నోట్‌బుక్

శ్రీ సూరం శ్రీనివాసులు అష్టావధానం :

శ్రీ విద్యా సేవాసమితి జరిపిన శరన్నవరాత్రోత్సవ సందర్భంగా అక్టోబరు 18న అశోక్‌నగర్ సత్యనారాయణస్వామి మందిరాన డాక్టర్ దివాకర్ల వెంకటావధాని అధ్యక్షతన శ్రీ తిరుపతి వేంకట కవుల స్మారక అష్టావధానసంస్థ ఏర్పడింది. ఈ సంస్థ అష్టావధాన శతావధానాలను ప్రోత్సహిస్తుంది. అష్టావధాన, శతావధాన విద్య తెలుగు వారి విశిష్ట సంపదగనుక దానిని రక్షించి పెంపొందించడం ఈ సంస్థ లక్ష్యం. కనుక నెలకొక అష్టావధానం ఏర్పాటు చేస్తుంది. శ్రీ సూరం శ్రీనివాసులుది ఈ వరుసలో తొలి అష్టావధానం. శ్రీ శ్రీనివాసులు పొన్నూరులోని శ్రీ భావనారాయణస్వామి సాంస్కృత కళాశాలలో సంస్కృతాచార్యులు. సంస్కృతాంధ్రాలలో ఎం.ఎ. పట్టభద్రులు.సరసతకలవారు. కనుక అప్రస్తుత ప్రశంస చేసినవారికి, పద్య సంభాషణ వారికి సరసతతో, సద్యస్స్ఫూర్తితో సమాధానాలిస్తూ అవధానం రక్తిగట్టించారు. అధ్యక్షత వహించిన శ్రీ ఎం. వి. సుబ్బారావు సంస్థకు యథాశక్తి సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

టాక్పా నూతన కార్యవర్గం :

తెలంగాణా అనుబంధ కళాశాల ఉపాధ్యాయుల సంఘం నూతన కార్యవర్గం గౌరవార్థం ప్రకాశం ఇన్‌స్టిట్యూట్ అవ్ డెవలప్‌మెంట్ స్టడీస్ అక్టోబర్ 16న ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ అధ్యక్షులు, జవహర్ సాంకేతిక విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, రాష్ట్ర విద్యాశాఖ మాజీ కార్యదర్శి డాక్టర్ ఎం. వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ, నేటి అనుబంధ కళాశాల స్థానే స్వాధికార కళాశాలలు ఏర్పడాలని, అప్పుడే ఉన్నత విద్యబాధ్యతాయుతంగాను, సమాజం సమ్మతంగాను రూపొందగలదని అన్నారు. సంస్థ గౌరవ డైరెక్టర్ డాక్టర్ టి. ఎస్. నారాయణరావు ప్రసంగిస్తూ, పరిశోధన అధ్యయన గోష్ఠి,చర్చా కార్యక్రమం విద్యా ప్రమాణాలను పెంచడమేగాక వాటిని సమాజ పురోగతితో సమన్వయం చేయగలవని అన్నారు. ప్రగతి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. టి. వేదాచలం ప్రసంగిస్తూ, ఉపాధ్యాయ సంఘాలకు సేవా కార్యక్రమం, విద్యా కార్యక్రమం రెండూ అతి ముఖ్యమైనవన్నారు.

టాక్పా అధ్యక్షురాలు శ్రీమతి వసంతా కణ్ణభిరాన్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వి. ఎస్. రెడ్డి మున్నగు వారు ప్రసంగించారు. శ్రీ పి. పూర్ణ చంద్రరావు వందన సమర్పణ చేశారు.

నూతన మంత్రివర్గం :

శ్రీ టి. అంజయ్య మంత్రివర్గంలోని తొలి జట్టు కాబినెట్ మంత్రులు 22మంది అక్టోబర్ 16న రాజభవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. అప్పటికి మంత్రుల సంఖ్య ముఖ్యమంత్రితోపాటు 23. వీరిలో అసమ్మతి వర్గీయులు15మంది, నలుగురు చెన్నారెడ్డి పక్షంవారు, స్పీకరు శ్రీ దివి కొండయ్యచౌదరి, డిప్యూటీ స్పీకరు శ్రీ ప్రభాకర రెడ్డి, రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి అల్లుడు శ్రీ రామ్‌భూపాల్‌రెడ్డి ఉన్నారు.

దేవీ విగ్రహాల కొలువు :

రాష్ట్ర పురాతత్త్వశాఖ వారు దసరా పండుగ సందర్భంగా బాగయాంలోని మ్యూజియంలోకొత్తగా లభించిన దేవీ విగ్రహాల కొలువు ఏర్పాటు చేశారు. వందకుపైగా కొలువుదీరిన ఈ కాంస్య, శిలా విగ్రహాలలో అన్ని సంప్రదాయాల దేవతామూర్తులూ ఉన్నాయి. ఈ కొలువు దసరా ప్రారంభం నుండి అక్టోబరు 30 వరకు ఉంది. ఈ ప్రదర్శనం తెలుగు సంస్కృతిని ప్రజలకు తెలియజేసి, జాతీయ సమైక్యాన్ని పెంపొందింపజేయగలదని పురాతత్త్వ శాఖ విశ్వాసం. కొలువులోని దేవి విగ్రహాలన్నీ రూటి వల్ల త్రవ్వకాలలో వెలువడినట్టివి. అపూర్వ శిల్ప కళా శోభతో వెలుగొందుతున్నట్టివి. వాటిలో ఆలంపూర్ ఉదారంగు శిలపై చెక్కిన మహిషాసుర మర్దనీ విగ్రహం సౌందర్యం చెప్పనలవి కాదు. పురాతత్త్వశాఖ, దాని కమీషనర్ శ్రీ పి. సీతాపతి అభినందనీయులు.


శ్రీ వాజపేయి హెచ్చరిక :


భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజపేయి అక్టోబరు 27 న నిజాం కాలేజీ మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి గాంధి తన ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పి పుచ్చుకొనడానికి ప్రజల దృష్టిని మళ్లించడానికి పార్లమెంటరీ పరిపాలన వ్యవస్థ కాదని, అధ్యక్ష పద్ధతి పరిపాలన కావాలంటూ గమ్మత్తయిన ఎత్తుగడవేశారని విమర్శించారు. దేశంలో రెండు పార్టీలవిధానం అవసరమని ఆయన అన్నారు. ప్రజలు శ్రీమతి గాంధి ఎత్తులను ప్రతిఘటిస్తారని, అన్యాయం జరిగినప్పుడు అహింసాయుతంగాను, ప్రశాంతంగాను తమ నిరసన తెలుపడానికి ప్రజలకు హక్కువుందని , దానిని హరించడం శ్రీమతి గాంధితరం కాదని ఆయన హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ రామ్‌జేత్‌మలానీ ప్రసంగిస్తూ జనతా టికెట్ పై ఎన్నికయిన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రజావ్యతిరేకమైన ఆర్డినెన్సులపై సంతకాలు చేయడం తగదని చేసినందుకు రాజీనామా ఇవ్వాలని అన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమురళీ మనోహర్‌జోషి ప్రసంగిస్తూ, శ్రీమతి గాంధి పరిపాలనలో ధరలు తగ్గవన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త ముఖ్యమంత్రి పదవీ స్వీకారం చేసినా, ప్రభుత్వం స్తంభించేవుందని విమర్శించారు.

ఉ ప శ్రు తి :

మంత్రుల శాఖల కేటాయింపులో తరచు మార్పులు వస్తుంటాయి ఎందుకండీ? అనడిగారు ఒకరు నన్ను. ఏమి సమాధానం చెబుదామా అని ఆలోచిస్తుండగా, మిత్రులు శ్రీ మామిడిపూడి ఆనందంగారు చెప్పిన ఉదంతం జ్ఞాపకం వచ్చింది. ఒక మారు కేంద్ర ప్రభుత్వం అనిమల్ హస్బెండరీ (పశుగణాభివృద్ధి శాఖ) కేటాయింపులో పేచీ వచ్చింది. ఎటూ తెగక పోతే ఒక రాజనీతి పండితుడు సూచించాడట. "అనిమల్ ఒకరికి, హస్‌బెండరీ పేచీకోరుకు ఇవ్వండి" అన్నాడట. అన్నాను. అవునవును. ఈ విభజన విధానాన్ని బ్రిటిష్‌వారు పరిపాలనలో ప్రారంభించగా కాంగ్రెస్ వారు దేశంతోనే ప్రారంభించారుగా ! అన్నాడు మా సంభాషణ వింటున్న ఒక పెద్ద మనిషి.

—తిరుమల రామచంద్ర





కొడిగట్టిన దీపాలు

మొరవపల్లి రెడ్డి

అలలు !

ఎగసి పడుతున్న అలలు !

అలవోకగా ఒడ్డును తాకి వెనక్కు వెళ్తున్న అలలు ! ... చెలియలి కట్టను దాటకుండా అలా అలా పరచుకొనివున్న ఆ విశాల వినీల సముద్రం మానవుడికి ఏదో సందేశం మౌనంగా ఇస్తూన్నట్టుంది !

ఆ సైకత స్థలిలో నేల ఈనినట్టున్న జనం. జంటలు, ఒంటరివాళ్ళు రంగు రంగుల దుస్తులు. నేత్రపర్వంగా వుంది ఆ దృశ్యం !

కొస్త ఎడంగా విడిగా వున్నచోట ఇరువురు చిన్నారి పాపలతో తనూ ఓ పాపగా ఆడుకొంటున్న యువతిని చాలా సేపటనుండీ గమనిస్తూంది కుసుమ !

చేతిలోని బంతిని దూరంగా విసిరేసి కేరింతలుకొట్టుతూ వచ్చి ఆప్యాయంగా చాచిన యువతి చేతుల్లో ఇమిడిపోయింది మూడేళ్ళ పాప. ఆ పాపను అమాంతం గాలిలోకి ఎత్తిపట్టి ఒడలంతా ముద్దులతో నింపేసింది యువతి.

కుసుమముఖం విప్పారింది. కూర్చున్న చోటునుండీ లేచి ఆ యువతికేసి నడిచింది. చిరునవ్వుతో చేరువగా నుంచుంది.

యువతికళ్ళు కుసుమమీద నిలిచాయి. రెప రెపలాడిన కళ్ళల్లో గురుతించిన భావం స్పష్టమైంది.

"సరసవు కదూ? ఎన్నాళ్ళకెన్నాళ్ళకు?" అంటూ మరింత దగ్గరగా నడిచింది కుసుమ.

కుసుమ, పాపకోసం చేతులు చాస్తే పాప ముఖం చాటేసేసరికి—

"అన్నయ్యతో ఆడుకో చిన్నీ! అంటీతో మాట్లాడివస్తాను !" అంది సరస.

పాప చేతుల్లోనుండీ జారిపోయి ఐదేళ్ళ బాబు ప్రక్కన చేరింది.

సరస, కుసుమ చేతులను తన చేతుల్లో ఇముడ్చుకొని "పది సంవత్సరాలైందను కొంటాను మనం విడిపోయి" అంటూ ఆప్యాయంగా నొక్కింది.

ఇరువురూ, ఓ కంట పిల్లలను గమనిస్తూ ఇసుకలో చతికిలపడ్డారు. "సుండల్" అంటూ చింకిగుడ్డల కుర్రాడు ప్రక్కలో వచ్చి నుంచున్నాడు. వద్దన్నట్టు సైగ చేసింది సరస.

రెప రెప లాడే సిల్కుపమిటను పదిలంగా చేత్తో అదిమి పట్టింది కుసుమ శుభ్రమైన వాయిల్ చీరను భుజాలచుట్టూ బిగించింది సరస.

ఇరువురి మనసూ గతంలోకి వెళ్ళింది.

పరికిణీలు కట్టే వయసులో, గుడివాడ దగ్గర ఓ పల్లెటూళ్ళో వుండే వారిద్దరూ. ఒకేబళ్ళో ఒకేక్లాసు చదివేవారు. కుసుమ తండ్రి మధ్యతరగతి వ్యవసాయదారు. నలుగురు మగపిల్లలమధ్య ఒక్కతే ఆడపిల్ల. పైగా తెల్లగా నాజూగ్గా వుండడంతో కుసుమంటే ఇంట్లో అందరికీ ప్రేమే! చవుకబారు పుస్తకాలు అద్దెకుతెచ్చి గడ్డివాములచాటునా, మామిడితోటలోనూకూర్చొని చదివేది. రంగు రంగుల ప్రపంచాన్ని ఊహించుకొని అందులో

తేలిపోయేది. రోజుకోరకంగా జుట్టు దువ్వుకొనేది

"దీనికన్నీ జాణబుద్ధులే! సినిమాస్టారు ననుకొంటుందీవయసుకే! మట్టి పిసుక్కునే వాడి కడుపునపుట్టి!" అంటూ ఓర్వలేని అమ్మలక్కలు సూటిపోటి మాటలు విసిరితే "అట్లాగే చూస్తూండండి!" అంటూ కళ్ళెగరేసి గజ్జెల గుర్రంలా వెళ్ళిపోయేది కుసుమ.

సరసకు సవతితల్లిపోరు! తండ్రి సబ్ పోస్టుమాస్టరు. ఇంట్లో చాకిరీతో, సవతి తల్లి సాధింపులతో పగలస్తమానం గడిచి పోయేది అయినా రాత్రుల్లో పాఠాలు అవీ గట్టిగా చదివి మంచి మార్కులే తెచ్చు కునేది. చామనఛాయలో రివటలా, ముఖంలో గూడుకట్టుకున్న దైన్యంతో ఎప్పుడూ దిగులుగా వుండేది సరస.

ఇద్దరూ కలిసికట్టుగా తిరిగేవారు. వారి సఖ్యత చాలా మందికి నచ్చేది కాదు.

చెరువుగట్టునో, పిల్లకాలువ ప్రక్కనో కలల్లో రాజకుమారుణ్ణి గురించి కలలు కంటూ తేలిపోయేది సరస.

ఏనాటికైనా పెద్ద సినీస్టారై గొప్పగా వెలిగిపోవాలని ఉవ్విళ్ళూరేది కుసుమ. మనసులువిప్పి మాట్లాడుకొనేవారు, ఒకరి భావాలొకరు మన్నించేవారు.

సరస తండ్రికి బదిలీ కావడంతో పదో తరగతి చదువుతున్న సరస కన్నీళ్ళతో, కుసుమతో వీడ్కోలు పుచ్చుకుంది.

ఆ తరువాత పదేళ్ళకిలా—

శాంథోమ్ బీచ్‌లో తారసపడ్డారిద్దరూ.

ఆలోచనల నుండీ తేరుకొని—

"పెళ్ళి చేసుకున్నావా లేక?!" అర్థోక్తిలో ఆపేసింది సరస.

అందంగా నవ్వి, తల అడ్డంగా తిప్పి, "చిన్నప్పుడు ఏమనుకున్నామో గుర్తులేదా?" మోచేత్తో పొడిచింది కుసుమ.

"అయితే ప్రతిజ్ఞ నిలబెట్టుకున్నావన్న మాట! ఏ ఏ సినిమాల్లో నటించావు?... ఎవరి సరసన నటించావు? చెప్పవోయ్!" చేతులు పట్టుకు ఊపేసింది ఆనందాతి శయంతో సరస.

వీళ్ళిరువురి సంభాషణ కాస్త ఉచ్ఛ స్థాయిలో జరుగుతూండడంతో దగ్గరగా కూర్చున్న వారు, భాష నర్థం చేసుకోగలిగిన వారు తలలుతిప్పిచూడ్డం జరిగింది.

"అబ్బ! ఉండవోయ్! వీళ్ళు నన్ను పసి గట్టారంటే కష్టం!... కాస్త ఊపిరి పీల్చుకుందుకిలా దొంగలా వచ్చాను! ఈ దఫా ఎప్పుడైనాతాపీగావచ్చి నిన్ను కలుసుకుంటాలే! చిన్ననాటి చెలివి కదూ! ఆ మాత్రం కన్‌సెషన్ ఇస్తాలే! అన్నట్టు నీవెక్కడ వుంటున్నావు? శ్రీవారేం చేస్తుంటారు? పాపల ఫేర్లేమిటి?'

అప్పటిదాకా కళ్ళెదుటే ఆడుకున్న పిల్లలు కాస్త కనుపించకపోయేసరికి కంగారుగా లేచి వడివడిగా మనుష్యులమధ్య వెతక సాగిందిసరస.

* * *

దూరంగా పార్కు చేసిన నల్లటి అంబాసిడర్ కారునుండీ దిగివస్తున్న ఆజాను బాహుడూ, అతి సుందరుడూ అయిన వ్యక్తిని కళ్ళప్పగించి చూడసాగింది కుసుమ.

సరస చేతుల్లోనుండీ జారి "డాడీ!" అంటూ అతడికేసి పరుగెట్టారు పిల్లలు.

పాపని చేతుల్లో కెత్తుకొని నెమ్మదిగా వస్తున్న సరసకోసం నిరీక్షించసాగాడు సుధీర్.

పిల్లలవంక చూస్తూ నవ్వుతున్న ఆ దంపతులను దూరంనుండీ గమనిస్తూన్న కుసుమ కించిత్ ఈర్ష్యననుభవించింది.

"సరసా! పసితనంలో కలలుకన్నట్టే మంచి భర్త! కారూ, పిల్లలూ పొంద గలిగావు. నిజంగా అదృష్టమంటే నీదే! నేనూ వున్నానెందుకూ?" అనుకోగానే కుసుమ కళ్ళు చెమర్చాయి.


సరసవాళ్ళ కారు తుర్రుమంది. బీచ్‌లో జనం పలుచబడసాగారు.

ఇసుకలో కాళ్ళు కూరుకుపోతూంటే తడి ఇసుక మరింత కాలిమీదకుతోసి ... ఇలా పిచ్చుకగూళ్ళు కట్టినరోజులే నయం! చీకూ చింతా లేకుండా గడిచిపోయాయి. ఇసుకతో కట్టిన ఇల్లు నిలువదనీ తెలిసీ, వర్షపురోజుల్లో బట్టలనిండా ఒంటినిండా మట్టి అంటినా లెక్కచేయకుండా అదేపనిగా గూళ్ళు కట్టే వారు. అలా చేయడంలో తెలియని ఆనంద మేదో లభించేది.

సినీస్టారౌదామనుకున్న కుసుమ కోరికను పురస్కరించుకొని కరణంగారబ్బాయి మద్రాసు లేవదీసుకెళ్ళి స్టూడియోలచుట్టూ తిప్పాడు. ఆ మైకంలో అతణ్ణి కాదనలేక అతడికి లొంగిపోయింది. సినిమాల్లో ఛాన్సు లైతే రాలేదుకానీ ...సినిమాలతో సంబంధం వున్న వ్యక్తులకు శీలాన్ని అర్పించుకోవాల్సిన ఛాన్సు మాత్రం తగిలింది. నిండా మునిగిన వాడికి చలేమిటన్నట్టు అయిపోయింది బతుకు.

"నాన్న అనుమానపడుతారు. తిరిగి వచ్చేస్తా!... ఈ లోగా నీ ప్రయత్నంలో నీవుండు" అని ఓ మురికి కూపంలాంటి గల్లీలో అద్దెగదిలో దిగవిడిచి తరలి వెళ్ళి పోయిన కరణంగారబ్బాయి తరువాత తిరిగి చూళ్ళేదు. చేతనున్నడబ్బు, ఒంటినున్న నగా నట్రా కరిగిపోగా లేనిపోని జబ్బులు పట్టు కున్నాయి.

ఆఖరికి సినీనటి కాకపోయినా నాటకాల్లో చిల్లరనటిగా అనుభవం దక్కింది. ఢక్కా మొక్కలు తిన్న బ్రతుకులో బెరుకు వదలి



లోచనం

తరాల అంతరాల
దురాగతాల దుమ్ము రేపుతుంటాయి!
పాతకాలపు పాతకాలు
మనిషి ఆలోచనలకు
మసిపూస్తూనే ఉంటాయి !
సామాన్యుడి వంటోపడ్డ అవకాశాలు
తాళ్లు కొరికేసి తప్పించుకు పోతుంటాయి'
అయినా మించిపోయింది లేదు—
కష్టాలతో వంగిన ప్రతి వెన్నెముకా
గాండీవమై నిలుస్తుంది !
దిక్కులేని దీనుల ఆర్తనాదాలు
దేవదత్త నిర్గత సమరనాదాలవుతాయి !
శాపగ్రస్త జీవితాలలో
దీపాలు వెలిగించడానికి
పదునెక్కిన ఆలోచనా లోచనం
పాశుపతమై ప్రజ్వలిస్తుంది !!

— అదృష్టదీపక్

కొడిగట్టిన దీపాలు

పోయింది. అందినవరకూ దోచుకోవడమే ధ్యేయమైంది.

అందుకే సరస అదృష్టాన్ని తలచుకొని "కోరినవన్నీ పొందగల్గేవు! అదృష్టవంతురాలివి! నాదేముంది? ... నీవన్నట్టు నటినే! జీవితంలో" నిట్టూర్పు విడిచింది కుసుమ.

ఎవరో ఏదో సంకేతాన్ని అందజేయడంతో లేచి నెమ్మదిగా రోడ్డువేపు సాగిపోయింది కుసుమ.

* * *

పిల్లలనిద్దరినీ నిద్రపుచ్చి కర్టెను సరిచేసి జీరోవాల్టు బల్బు వెలిగించి హాల్లోకి వచ్చింది సరస. సోఫాలో కూర్చొని భార్యతో మంతనాలాడుతున్నాడు సుధీర్! ఆమె కళ్ళల్లో సంతృప్తితో కూడిన మెరుపు. తలవంచుకొని వంటగదికేసి నడిచింది సరస. వంటావిడ చిన్న పాత్రలో అన్నం, కూరలూ పెట్టి ఇచ్చింది.

అలవాటు అయిన ఫిల్టర్ కాఫీ రుచిని అనుభవించండి రికరి రీతిలో



రికరి® ఇన్‌స్టెంట్



ఇది ఫిల్టర్ కాఫీ వలెనే
యెంతో రుచికరమైనది.
తేడాచెప్పడం చాలాకష్టం.

SAA/FSL/R/1693

కొడిగట్టిన దీపాలు

గడప దాటబోతున్న సరసను "ఆయా ! బేబీ ఒకటేతుమ్ముతూంది. రాత్రికి ఇక్కడికే వచ్చి కనిపెట్టుకొనివుండు !" హుకుం జారీ చేసింది ఇల్లాలు.

పెద్ద ఆవరణలో ఓ మూలగా వున్న రేకులషెడ్డులో రోజులా అన్నం తినబోతే సయించలేదు సరసకు. అందాల తారలా వెలుగొందుతూన్న కుసుమ పదే పదే గుర్తొచ్చింది. ఎంతయినా అదృష్టమంటే నీదే కుసుమా ! అనుకుంది.

తన కలలన్నీ తండ్రి మరణంతో కల్లలయ్యాయి. అర్థాంతరంగా చదువాగిపోయింది. పీడా వదల్చుకుందుకు అన్నట్టు సవతి తల్లి ఓ ముసలిసంబంధాన్ని ఖాయపర్చితే తప్పించుకుందుకు ఇల్లు విడిచి పారిపోయింది. అష్ట కష్టాలు పడి ప్రస్తుత యజమాని నీడలో తల దాచుకుంది. భార్యాభర్త లిద్దరూ డాక్టర్లు కావడంతో పిల్లలకు ఆయాగా స్థిరపడింది. కోరికలన్నీ చంపుకొని తనలోని ప్రేమనంతా పరాయిబిడ్డలమీద కుమ్మరిస్తూ బ్రతుకు బరువునీడుస్తున్న తనను ! గృహిణిగా ఊహించుకొని పొంగిపోయిన కుసుమ ముఖం గుర్తొచ్చేసరికి గుండెల్లో సన్నని మంట ప్రారంభమైంది ! పోనీ అలాగే ఊహించుకోనీలెమ్మని సరిపుచ్చుకుంది. కనీసం కుసుమ అయినా తను కలలుకన్నట్టే బ్రతుకుతోంది ! అదృష్టవంతురాలు !

నిట్టూర్చి ఎదురుగావున్నమేడవైపు కళ్ళు తిప్పింది సరస. బాల్కనీలో రెండు నీడలు ఒకటయ్యాయి.

మసకేసిన కళ్ళను పమిటచెంగుతో అద్దుకొని చింకి దుప్పటి చేతపుచ్చుకొని మేడకేసి నడిచింది సరస.

అదేసమయంలో—

మసిబారిన గదిలో ఓ మొరటువాడి నోట్లు సరసం భరిస్తూ !... సరసా!...ఇదే నా నట జీవితం !... నీ అదృష్టంతో పోల్చుకుంటే నే నెంత ? నిట్టూర్చింది కుసుమ.

కొడిగట్టిన దీపం, రెప రెప లాడింది — గదిలో. వత్తి నలిపి కాస్త చమురుపోసి చక్క దిద్దితేనే వెలుగు ! ఆడదాని బ్రతుకూ అంతే మరి ! గొణుక్కుంది కుసుమ !


దేవర్ ఫిలిమ్స్
బంగారులక్ష్మి
ఈస్ట్‌మన్ కలర్
కథ-దర్శకత్వం: R. త్యాగరాజన్ B.Sc.,
నిర్మాత: C. దండాయుధపాణి B.Com
మాటలు జంధ్యాల సంగీతం చక్రవర్తి పాటలు ఆత్రేయ, ఆరుద్ర
వరల్డ్ నెగటివ్ రైట్స్ కంట్రోలర్లు వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (చిత్తూరు)
GEMS

★ వారఫలం ★

21–11–1980 శుక్రవారం మొదలు 27–11–1980 గురువారం వరకు

మేషం: అన్ని రంగాలలో అనుకూలత చెప్ప దగిన వారం. వృత్తిలో పెంపు, యంత్ర సంబంధంగా సాగే వ్యాపారంగాని, నల్ల ధాన్యాల వ్యాపారం గాని, భారీవ్యాపారంగాని బాగాసాగిపోతుంది. రాదగిన ధన లబ్ధిలో లోపం రాదు. స్త్రీలకు : వ్యాపార, వృత్తి, విద్యా, వైజ్ఞానికరంగానుకూలత గల వారం.

వృషభం: గతవారానికన్నా అన్నివిధాలా యోగ్యత గలదు. అంటే అప్రయత్నంగా ధనం చేతికందే మార్గమున్నది. చాలామందికి క్రీడావనిలో ప్రవేశం దొరికే మార్గమున్నది. అవకాశాలు చాలానే ఉంటాయి. సద్వినియోగం చేసికోవటమే మీ లక్ష్యం. స్త్రీలకు : సర్వానుకూలమైన వారం అనటంలో ఆక్షేపణలేదు.

మిధునం: వ్యాపారం సాగుతుంది. అందే ధనాదాయం, ఆనందం, హాయి చిక్కే వారం. కుటుంబ ఆనందానికిగాని, అప్రయత్నంగా, ధనం చేకూరే మార్గమున్నది. మీవస్తువులు పోయినాయిగదా! అవి చిక్కగలవనే మంచి మాట వినగలరు. స్త్రీలకు : నగలు కొనే అవకాశం, ఆరోగ్య భాగ్యం, క్రీడారంగంలో అనుకూలత గల వారం.

కర్కాటకం: మీరు రచయితలైతే, రచనా వ్యాసంగం ఫలితమివ్వనున్నది. చిన్న వ్యాపారం చేసుకొనేవారైతే, స్వల్పాదాయమున్నది. లలితకళలందు ప్రావీణ్యముంటే కళారంగంలో అవకాశాలు చిక్కనున్నవి. మీ విషయంగానో, సంతానం మూలంగానో ఆశించిన ప్రమోషన్ రాగలదనే ఆశ ఉంటుంది. స్త్రీలకు : సర్వానుకూలత గల వారం.

సింహం: రాశి స్థితి గ్రహం, మీ ఆరోగ్యాన్ని పట్టి చూడనున్నది. ఎలాగైనా ఔషధ సేవ తప్పదంటాను. వస్తువులో, వాహనమో పోగొట్టుకొనే అవకాశమున్నది. జాగ్రత్త! చాలమందికి వ్యాపారంలో కూడ దెబ్బతగులనున్నది. మేలుకోవాలి. స్త్రీలకు : సాహిత్య కళారంగాలలో అవకాశాలు ఉండగలవు.

కన్య: గృహానందమున్నా, ఖర్చులు విపరీతంగా తగలటం, సమర్థించుకొనే శక్తి లేకపోవటం, అందుమూలాన కుటుంబ సభ్యులు మిమ్ము విమర్శించ నున్నారు. స్వల్పంగా వ్యాపారం చేసేలాగైతే, ఆదాయమూ స్వల్పమే. స్త్రీలకు : ఆనందం, ఆరోగ్యం అవకాశాలు, అనుకోకుండా డబ్బు చిక్కే అవకాశానికి గ్రహచారం అనుకూలం.

తుల: ఎవరో ఏదో చెప్పారని లేనిపోని భారం నెత్తిన పెట్టుకోకండి. సంఘంలో మర్యాదగా మసలుకుని సభా గౌరవం, పత్రికా గౌరవం సాధించుకోండి. మీ తాలూకు వస్తువులు పోతాయేమో! జాగ్రత్త! స్త్రీలకు: కీచులాటలు, ధనమూలమైన వత్తిడి, రావలసిన ధనం రాకపోవటం చెప్పదగిన వారం.

వృశ్చికం: డబ్బు సమయానికి అందుతుంది. అప్పులిచ్చే పద్ధతి ఉంటే మానుకోవటం ఎంతైనా మేలు. దాయాది వర్గం వారినిసంతోషపెట్టాలనే లాపత్రయం ఉంటుంది. వ్యాపారంలో, పొరపాట్లు దొరలగలవు. జాగ్రత్త! స్త్రీలకు: ముందు వెనుక లాలోచించి చేసే పనులకు, యిబ్బంది రాదు. క్రీడావనిలో అవకాశాలుండగలవు. ఆరోగ్య లోపం లేని వారంగా గ్రహించి, సద్వినియోగం చేసుకోండి.

ధనుస్సు : తెలివితేటలు రాణించటంలో, మీరు కృషి గావించే రంగంలో ఆదాయమున్నది. లేనిపోని ఆశలకు పోదగిన వారమే గాదు. క్రయవిక్రయాలలో యిబ్బంది కల్గవచ్చు. మీ తాలూకు వస్తువులు పోతాయేమో! మతిమరపునకు చోటివ్వకండి. స్త్రీలకు, వస్తువులో, నగలో కొనే ప్రయత్నమో చేయగలరు. కొందరకు క్రీడావనిలో అనుకూలాలుండగలవు.


మకరం: ఆరోగ్య లోపం లేదు. వ్యాపారం, వ్యవహారం, భూసంబంధమైన గొడవలుంటే, చక్కగా పరిష్కారం కాగల అవకాశాలున్నాయి. కోర్టు వ్యవహారాలు ఒక విధంగా మీకు అనుకూలప్రదమే. స్త్రీలకు : కళారంగాల్లో, సభా కార్యక్రమంలో చొరవ ఏర్పడే అవకాశమున్నది. కాని నారి బెడద అధికంగా అనుభవించాల్సిన వారం.


కుంభం: ముఖ్య బంధువుల రాక, వారి సంతోషానికిగా, ధనం వ్యయంచవలసిన అవశ్యకత సంభవించడం, మీ వస్తువులు, ఏదో లభించిన ధరకు విక్రయించటం, కుటుంబ కలతలుండటం, ఈ వార లక్ష్యం. అంటే గ్రహానుకూలత అలా ఉందని అర్థం. స్త్రీలకు : సాహిత్య కళారంగానుకూలత గలదు.

మీనం: ఆశలు ఫలించే వారం. సర్వానుకూలప్రదం. వ్యాపారానుకూలత గల దినాలని గ్రహించాలి. సభా కార్యక్రమంలో జోక్యం, రాజకీయ రంగంలో మీరు ప్రగతి సాధించగల వారం. ధనలబ్ధికి లోటు లేదు. స్త్రీలకు నూతనంగా ఉద్యోగాలు లభించే మార్గమున్నది. రాబడి స్వల్పంగా ఉండే వారమే.

— విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna


ఇప్పుడు! హాయిగా సేవించండి సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ!
లిప్టన్ టాప్ స్టార్ టీ
చిక్కని కమ్మని టీ కోసం నిజంగా మీరు ఎదురు చూస్తున్నారు. అదే క్రొత్త లిప్టన్ టాప్ స్టార్. అత్యుత్తమమైన మంచి ఎగుమతి రకం డస్ట్ టీ రకాలను మేళవించి చిక్కటి కమ్మని టీ కోసం చూచే మీలాంటి వారి కోసమే యీ టీ. నేడే లిప్టన్ టాప్ స్టార్ కావాలని అడగండి. పూర్తిగా ఫాయిల్‌లోనే ప్యాక్ చేసారు గనుక తాజాగా, చిక్కగా, కమ్మగా మీరు కోరినట్లు వుంటుంది.
LIPTON TOP STAR
LIPTON
TOP STAR
FINEST EXPORT QUALITY DUST TEA
LT/CAS-1/77R TEL
సంతృప్తి నిచ్చే
స్ట్రాంగ్ టీ


మదిలో 'ప్రియ' మెదిలేదెప్పుడు?
ఎల్ల వేళలా...
ఉదాహరణకు ప్రయాణాల్లో...
చవులూరించే 'ప్రియ' అల్లం, టొమాటో పచ్చళ్ళు ప్రయాణ సమయాల్లో ఆదుకొనే నేస్తాలు. ఇడ్లీ, వడ, పూరీ, సాండ్‌విచ్... ఏదయినా సరే-'ప్రియ'తో జోడించండి. ఆ రుచి అద్భుతం !
మామిడికాయ, నిమ్మకాయ, గోంగూర, అల్లం, టొమాటో... అన్నీ మీకు నచ్చే పచ్చళ్ళే. తెలుగు నేల నాలుగు చెరగులా గాలించి తెచ్చిన పళ్ళూ, కాయలకు తగుపాళ్ళలో నాణ్యమయిన మసాలాలు మేళవించి, అధునాతన కర్మాగారంలో, అత్యంత పరిశుభ్రమయిన వాతావరణంలో తయారుచేసిన పచ్చళ్ళివి.
మీకిష్టమయిన 'ప్రియ' పచ్చడిని ఈరోజే కొనండి. మీరు మెచ్చించే ప్రతిరూపాయికి మించిన కమ్మదనాన్ని రుచి చూడండి.
ప్రియ పచ్చళ్లు 300 మరియు 650 గ్రాముల సీసాలలో లభిస్తాయి
తయారుచేయువారు:
ప్రియ ఫుడ్స్
ప్రైవేట్ లిమిటెడ్
పోరంకి, కృష్ణాజిల్లా.
Marketed by
Margadarsi Marketing
PRIVATE LIMITED
Eenadu Compound, Somajiguda
Hyderabad-500 004
priya
ఎంతో రుచి... ఎంతో రుచి... ప్రియ